ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

**బుధ వారము, ఆగస్టు 5, 2009**

**13 వ శా. స. II స. వాల్యూం -- II సంబరు -- 3**

**శక సంవత్సరము - 1931, శ్రావణం - 14**

## WEDNESDAY, THE 5th AUGUST, 2009

## 13 L.A. II S. VOL-- II No. - 3

14 - Sravan, 1931 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - **500 004.**


**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

-------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పదమూడవ శాసనసభ : )
(రెండవ సమావేశము : తొమ్మిదవరోజు)
**బుధవారము, ఆగష్టు 5, 2009**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము

(వాయిదా తీర్మానముల గురించి)

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. సంతాప తీర్మానములు

1. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ కట్టా రామ్ రెడ్డి గారి మృతి పట్ల

2. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ అంకం ప్రభాకర్ రావు గారి మృతి పట్ల

4. 2009-2010 సంవత్సరానికి ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు)

5. 2009-2010 సంవత్సరానికి ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) పై ఎనిమిదవరోజు సాధారణ చర్చ

6. 2009-2010 సంవత్సరానికి ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) చర్చ పై ఆర్థిక శాఖా మంత్రిగారి జవాబు

7. 2009-2010 **సంవత్సరానికి గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై – (ఒకటవరోజు ఓటింగు)**

**అభ్యర్థన నెం. XVIII (18) – గృహనిర్మాణం**

**అభ్యర్థన నెం. XXI (21) – సాంఘిక సంక్షేమం**

**అభ్యర్థన నెం. XXII (22) – గిరిజన సంక్షేమం**

**అభ్యర్థన నెం. XXIII (23) – వెనుకబడిన తరగతుల సంక్షేమం**

**అభ్యర్థన నెం. XXIV (24) – అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం**

**అభ్యర్థన నెం. XXV (25) – మహిళ, శిశు మరియు వికలాంగుల సంక్షేమం**

8. **2009-2010 సంవత్సరానికి ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) చర్చ పై ఆర్థిక శాఖా మంత్రిగారి జవాబు (కొనసాగింపు)**

---------

# సభా కార్యక్రమము
## (వాయిదా తీర్మానముల గురించి)

MR. SPEAKER: Adjournment motion given notice by Sri Pocharam Srinivas Reddy Garu and others regarding the need to supply power for nine hours a day to save the agricultural crops in dry areas is disallowed.

Adjournment motion given notice by Smt. Vanga Geetha Viswanadh Garu and others regarding the need to discuss drought situation prevailing in the State is disallowed.

Adjournment motion given notice by Sri E.Rajender Garu and others regarding illegal construction of projects on Godavari, Krishna and Bheema rivers by the neighbouring States of Maharashtra and Karnataka adversely affecting the Telangana area is disallowed.

Adjournment motion given notice by Sri G.Mallesh Garu and others regarding payment of compensation for the lands acquired from the farmers for SEZs is disallowed.

Adjournment motion given notice by Sri G.Kishan Reddy Garu and others regarding the need to close belt shops and to introduce prohibition in a phased manner for the welfare of the people is disallowed.

We are in Budget session and, ~~ఈ~~ అంశాలన్నీ కూడా, most of them list అయి వున్నాయి. మనం బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో నిర్ణయం తీసుకోవడం జరిగినది. ప్రధాన అంశాలు .................

(సభలో ప్రతిపక్షపార్టీ సభ్యుల నుండి సభకు అంతరాయం)

శ్రీ టి. హరీష్‌రావు(సిద్ధిపేట): అధ్యక్షా, నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయ్.

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట): నీళ్లు లేకుంటే ఏమి అన్న, మద్యం వుంది కదా!

MR.SPEAKER: We should be very careful while talking in the Assembly. New Members should realise that. When we are talking in the Assembly, we have to be very careful. Even, if mike is not given, have restraint and talk properly. It is a long experience. We expect that new Members become M.L.As. and come here for the welfare of the people.

(INTERRUPTIONS)

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి(బన్స్‌వాడ): అధ్యక్షా, రాష్ట్రంలో రైతులకు కరెంటు తొమ్మిది గంటలు సప్లై చేయని కారణాన పంటలు ఎండిపోతున్నాయ్.

( తెలుగుదేశం, తెలంగాణ రాష్ట్రసమితి, ప్రజారాజ్యం, కమ్యూనిష్టు మరియు భారతీయ జనతాపార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

MR. SPEAKER: Please take your seats.

(అంతరాయం)

(తెలుగుదేశం, టి.ఆర్.యస్. తదితర ప్రతిపక్షపార్టీ సభ్యులచే, నిరంతరం తొమ్మిది గంటల ఉచిత విద్యుత్ రైతులకు ఇవ్వాలని, పంటలను కాపాడాలని, బాబ్లీపై చర్చ, కరెంటుపై చర్చ జరగాలనేటటువంటి నినాదాలు)

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ వన్ మినిట్, ఇప్పుడు మీరు చెబుతున్న అంశాలన్నీ కూడా చాలా ముఖ్యమైన అంశాలు. ప్రజల్లో సమస్యలు ఏమైతే వున్నాయో, ఆ అంశాలన్నీ కూడా వున్నాయి. కానీ, వీటినన్నింటినీ కూడా మనం బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశంలో నిర్ణయించి, ఒక పద్ధతి ప్రకారం ఎజెండాలో చేర్చడం జరిగింది. మొట్టమొదట మీరు అడిగిన ప్రకారం ఈరోజు రిప్లై అయిపోగానే, ఆల్‌రెడీ లిస్ట్ అయి వుంది. నిత్యావసరవస్తువుల ధరల పెరుగుదలపై మనం ఆ అంశాన్ని చర్చకు తీసుకుందాం. వీలైతే ఈరోజు, లేకుంటే రేపటి రోజున మనం చర్చకు చేపడదాం. దాని తరువాత తదుపరి సబ్జెక్టు మీరు అడిగినదేమిటంటే, '' ఇంటర్ స్టేట్ వాటర్ డిస్‌ప్యూట్స్'' అనే అంశం మొదటిది. ఆ అంశంపై కూడా మనం బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశంలో చర్చకు తీసుకునే విషయమై నిర్ణయం తీసుకున్నాం. అసెంబ్లీ ప్రొసీజర్స్ అనే అంశం రెండవది. తరువాత మూడవ అంశమేమిటంటే, షార్ట్ డిస్కషన్ క్రింద మనం అనుకున్నదేమిటంటే, drought, drought లో పవర్ కూడా వస్తుంది కాబట్టి రెండింటిని కలిపి చర్చకు తీసుకుందాం.

ఉ.8.40

మిస్టర్ స్పీకర్: నా రిక్వెస్టు ఏమంటే ఆల్‌రెడీ మనం వన్ డె డిలేగా వున్నాము. బడ్జెటు పైన మీరు కన్‌క్లూడ్ చేస్తే మినిష్టర్‌గారి రిప్లయి వస్తుంది. వీలువుంటే ప్రయిస్ రైజ్ ఈ రోజు తీసుకుందాము. ఇవి అన్ని కూడా మనం పద్ధతి ప్రకారం మనం తీసుకోవడం జరుగుతోంది. మీరు లేవనెత్తిన అంశాలు అన్ని ఇంపార్టెంటు ఆల్‌రెడీ లిస్టు అయివున్నాయి. కాబట్టి మనం ఈ రోజో రేపో ఖచ్చితంగా తీసుకోవడం జరుగుతుంది. థాంక్యు

(అంతరాయం)

చాలా సమస్యలు ఉన్నాయి, దాంట్లో డౌట్ లేదు, చర్చకు తీసుకుందాము.

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు(నగరి): అధ్యక్షా, పవర్ మీద స్టేట్‌మెంటు ఇవ్వవచ్చు, మంత్రిగారిని స్టేట్‌మెంటు ఇవ్వమని చెప్పండి.

మిస్టర్ స్పీకర్: డిస్కషన్‌కి స్టేట్‌మెంటు మీద స్కోపు చాలా తక్కువ వుంటుంది. షార్టు డిస్కషన్‌లోనే తీసుకుందాము. Let me finish. ఖచ్చితంగా తీసుకుందాము.

(అంతరాయం)

I have received five notices of Adjournment Motions. Please sit down. All are important. Somewhere or the other, as soon as possible, we will take it up in a different form. ఏ రోజు చర్చ జరిగేది మినిష్టర్ కాదు అండి పెట్టేది. నేను పెట్టాలి, మీ సలహా తీసుకుందాము. Please take your seats. All issues raised by you are important. How we have to get them before the House, we will discuss in the tea break and decide.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు(తుంగతుర్తి): అధ్యక్షా, విపరీతమైన కరువు వుంది. పంటలు లేవు, కనీసం డేట్ అయినా చెప్పండి, ఏరోజుకు చర్చకు వస్తుందో చెప్పండి. రైతులు విపరీతంగా బాధపడుతున్నారు. మంత్రిగారిని స్టేట్‌మెంటు ఇవ్వమనండి, లేకపోతే డేట్ చెప్పండి.

మిస్టర్ స్పీకర్: ఒక్క నిముషం చర్చ ఏవిధంగా తీసుకురావాలి, సబ్జెక్టుకి ఏవిధంగా మనం న్యాయం చేయాలి ప్రజలుకు ఏవిధంగా మేలు చేయాలనేది మనం ఆలోచన చేయాలి. ఈ రోజు బడ్జెటు కన్‌క్లూజన్ వుంది. రావుల చంద్రశేఖరరెడ్డిగారు కన్‌క్లూడ్ చేశారని అనుకుంటాను. కన్‌క్లూడ్ చేయలేదా, 5 నిముషాల్లో కన్‌క్లూడ్ చేయండి.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, through you I would like to request all the Opposition Parties. Sir, the business of the House will be decided well in advance by the Business Advisory Committee. Still, if the Opposition Parties feel that certain important issues are to be discussed, I request you to please convene the Business Advisory Committee Meeting. After the tea break, we will sit together and sort out the issues. Now, let the question hour be taken up because the agenda has already been decided in the BAC meeting.

మిస్టర్ స్పీకర్: స్టేట్‌మెంటుకు స్కోపు లేదు, మీరు ఆలోచన చేసుకోండి, స్టేటుమెంటు ఇవ్వమని చెబుతాను. I will request the Government to give a Statement. పవర్ పైన ఆల్‌రెడీ లిస్టు అయివున్నది. డ్రౌట్ అండ్ పవర్ సిట్యువేషన్ పైన స్టేటుమెంటు ఇస్తే చాలా అంటున్నారు. But the scope of the discussion is less.

శ్రీ కె .రోశయ్య: అధ్యక్షా, మామూలుగా పంటలకు నీటి కొరత ఏర్పడిందని కాని కరువు పరిస్థితి కాని ఒక్క పార్టీకి కాదు. రాష్ట్రం అంతా అటువంటి పరిస్థితి ఉన్నందున అందరికి సిమిలర్ యాజిటేషన్ వుంది. తమరు టైమ్ ఫిక్స్ చేస్తే మీరు షార్టు డిస్కషన్ అంటారా, మీరు టైమ్ ఫిక్స్ చేయండి. It is upto the Chair.

MR.SPEAKER: I have been very clear. The scope of discussion in the Statement is less.

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు: అధ్యక్షా, స్టేట్‌మెంటు ఇవ్వమనండి, డ్రౌట్‌లో మళ్లా మాట్లాడుతాము.

శ్రీ జూలకంటి రంగారెడ్డి(మిర్యాలగూడ): అధ్యక్షా, అసెంబ్లీలో సాంప్రదాయం ప్రకారం పార్టీలకు సీట్లను కేటాయిస్తారు. కాని మీకు తెలియకుండా మా సీట్లను మార్చారు.

MR.SPEAKER: We will talk in the tea break. We will discuss that in the tea break. Now please take your seat. We will take it up in the tea break and decide.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

## కాకినాడ పరిసర ప్రాంతాలలోని గ్రామాలను కార్పొరేషన్‌లో విలీనం చేయుట

ప్రశ్న నెం.71(455)

శ్రీ డి.చంద్రశేఖరరెడ్డి (కాకినాడ)- గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) కాకినాడ చుట్టుప్రక్కల ఉన్న గ్రామాలను కార్పొరేషనులో కలిపే ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయా;

ఆ) ఇందుకు సంబంధించి, గుర్తించిన గ్రామాల వివరాలు ఏమిటి?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డి):**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి.చంద్రశేఖరరెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు కాకినాడ నగరం చుట్టుప్రక్కల ఉన్న పంచాయితీలను విలీనం చేయడం లేదని చెప్పి చెప్పడం జరిగింది. 1987 లోనే సుమారు 14 గ్రామాలను కాకినాడ మున్సిపాలిటీగా వున్నప్పుడు విలీనం చేద్దామని ప్రపోజల్ పెట్టడం జరిగింది. 1987లోనే చుట్టుప్రక్కల పంచాయితీలలో కొందరు కోర్టుకు వెళ్లడం వలన అది విలీనం జరగలేదు. కాకినాడ చుట్టుప్రక్కల ఉన్న చాలా గ్రామాలు అవి పంచాయితీలలో ఉండడంవల్ల సరైన రోడ్లు, సదుపాయలు, ప్రాపర్ ప్లానింగ్ ఉండడం లేదని కనుక రేపున్నరోజు ఎట్టి పరిస్థితిలో కాకినాడ మున్సిపల్ పరిధిలో ఈ గ్రామాలు కలిస్తే చాలా బాగుంటుందని చెప్పి మా అభిప్రాయం . ఇది ఎంత త్వరగా ప్రభుత్వం వారు డిసిషన్ తీసుకొని గ్రామాలను విలీనం చేస్తారు? డ్రైన్సు, రోడ్లు , మౌలిక సదుపాయలు ఇవ్వడానికి జెఎన్ఎన్ఎఆర్ఎంఎం ఫండ్సు కూడా మనం తెచ్చుకోడానికి బాగుంటుంది . ఇప్పుడు జనాభా ప్రాతిపదికన చూసుకుంటే నిధులు చాలా తక్కువ వస్తున్నాయి. కాకినాడ పరిసర ప్రాంతాలు అన్ని కూడా కాకినాడ పరిధిలో విలీనం చేస్తే ఇంకా అభివృద్ధి చెందుతుందని మీ ద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను.

ఉ.8.50

శ్రీ కె. కన్నబాబు(కాకినాడ-రూరల్): అధ్యక్షా, కాకినాడ కార్పొరేషనులో దాదాపు 31 గ్రామాలను విలీనం చేయడం కోసం అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ ప్రతిపాదనలు ఏ మాత్రం శాస్త్రీయంగా లేవు. కాకినాడ కార్పొరేషన్‌కు నిధుల కోసమని కాకినాడ చుట్టుప్రక్కల వున్న కొన్ని గ్రామాలను పణంగా పెట్టే పరిస్థితి వుంది. చాలా చిన్న చిన్న గ్రామాలు కాకినాడకు దూరంగా వున్న కుగ్రామాలను కూడా తీసుకొని వచ్చి, తీర ప్రాంతాలను కూడా దీనిలో కలుపడానికి ప్రతిపాదనలు చేశారు. మొత్తం 31 గ్రామాలకు ప్రతిపాదనలు చేస్తే, దానిలో దాదాపు 29 గ్రామాలు కాకినాడ రూరల్ నియోజకవర్గంలో వున్నాయి. దీనిలో చాలా దూరంగా వున్న గ్రామాలకు కూడా ప్రతిపాదనలు చేశారు. ఇదేమని అధికారులను ప్రశ్నిస్తే వారు చెప్పారు, భవిష్యత్తులో ఇండస్ట్రియల్ డెవెలప్‌మెంట్ వస్తుంది. కాబట్టి ఇప్పుడే ప్రతిపాదిస్తున్నామని చెప్పారు. కాని గతంలో

మునిసిపాల్టీ నుంచి కార్పొరేషన్‌కు విలీనం చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా ఆ గ్రామాలకు సౌకర్యాలు లేవు. ఇంకా విచిత్రం ఏమిటంటే కాకినాడ నగరములో హౌసింగ్ స్కీమ్స్‌ను టేకప్ చేయడం కోసం స్థలాలను ఎంపిక చేయడంలో ప్రభుత్వం విఫలం కావడంతో దాన్ని తాళ్లరేవు మండలములో చెల్లంగి అనే గ్రామములో ప్రతిపాదించారు. అక్కడ రాజీవ్ స్వగృహ ప్రతిపాదించినందుకు చెల్లంగి గ్రామమును కలుపుతున్నారు. మేడలేన్ అనే ప్రాంతంలో ఒక హౌసింగ్ ప్రాజెక్టు కడుతున్నారు. దాని కోసమని చీడిఓ అనే గ్రామాన్ని ప్రతిపాదించారు. ప్రపంచ బ్యాంకు నిధుల కోసం గాని, జెఎన్‌ఆర్ నిధులు కాకినాడ నగరమునకు నిధుల కోసం వేరే గ్రామాలను పణంగా పెట్టడం అనేది మాత్రం అభ్యంతరకరము. గ్రామాలను విలీనం చేయాలనుకుంటే ఖచ్చితంగా ప్రజాభిప్రాయ సేకరణ చేయాలన్నది మా ప్రజా రాజ్యం పార్టీ ప్రతిపాదన. ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా మ్యాప్‌లు పెట్టుకొని ప్రభుత్వానికి అనుకూలంగా, ప్రపంచ బ్యాంకు నిధుల కోసం ఇటువంటి ప్రతిపాదనలు చేస్తే మాత్రం ప్రజలకు అన్యాయం జరుగుతుంది. దయచేసి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అధికారంలో వున్నాము కాబట్టి ఉన్న అవకాశాన్ని వినియోగించుకొని అశాస్త్రీయంగా చేయవద్దని ప్రజా రాజ్యం పార్టీ తరపున విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ నల్లమిల్లి శేషారెడ్డి(అనపర్తి)ః అధ్యక్షా, కాకినాడ కార్పొరేషన్ చాలా ముఖ్యమైనది. ఇంత కాలం రాజకీయాల మూలంగా చుట్టు ప్రక్కల వున్నటువంటి గ్రామాలను కార్పొరేషన్‌లో కలుపలేదు. తద్వారా చిన్న చిన్న గ్రామాలలో అస్తవ్యస్తంగా ఇళ్లు కట్టుకోవడం మూలంగా రేపు ప్రొద్దున కార్పొరేషన్ డెవెలమెంట్ చేసేటప్పుడు అటువంటి ఇళ్ల వల్ల చాలా ఇబ్బంది ఏర్పడుతుంది. చాలా ముఖ్యంగా జనాభా విపరీతంగా పెరిగిపోతున్నది కాబట్టి వ్యాపారపరంగా ఆ కార్పొరేషన్‌ను డెవెలప్ చేయాలి. కాబట్టి చిన్న చిన్న గ్రామాలన్నింటిని కూడా కలుపవల్సిన బాధ్యత వుంది. ఇది రాజకీయంగా కాకుండా అభివృద్ధిపథంలో ఆలోచించాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి వంగా గీత(పిఠాపురం)ః అధ్యక్షా, నా నియోజక వర్గంలో చాలా దూరంగా వున్న ఉప్పాడ తదితర గ్రామాలను కూడా కాకినాడ కార్పొరేషన్‌లో కలుపడానికి ప్రయత్నిస్తున్నారు. ఇందాక మా సోదరుడు చెప్పినట్లుగా అక్కడ ప్రజలు ఈ ప్రతిపాదనల పట్ల సుముఖంగా లేరు. ప్రజాభిప్రాయ సేకరణ తప్పనిసరిగా జరగాలి. చాలా గ్రామాలను పట్టణాలలో కలిపి వేసి, పట్టణాల ప్రజల కోసం పల్లె ప్రాంతాల ప్రజలను ఇబ్బంది పెట్టడం మాత్రం భావ్యం కాదని గౌరవనీయులైన మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను. ఇటువంటి ప్రతిపాదనలను ప్రజల అభీష్టం మేరకు ప్రతిపాదించాలి, లేదంటే వెంటనే ప్రతిపాదనలను ఆపాలని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చంద్ర శేఖర్ రెడ్డి గారు అడిగిన మొట్టమొదట ప్రశ్నకు లేదండీ అని చెప్పడం జరిగింది. ప్రస్తుతం ప్రభుత్వానికి ఎలాంటి ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్ గారి దగ్గర నుంచి రాలేదు. రానటువంటి పరిస్థితులలో చుట్టు ప్రక్కల గ్రామాలను కలుపుతున్నారా అని అంటే లేదని సమాధానం చెప్పడం జరిగింది. అయితే వారు గతంలో 1987వ సంవత్సరంలో జరిగిన విషయాన్ని ఒకటి ప్రస్తావన చేయడం జరిగింది. 1987వ సంవత్సరంలో ప్రభుత్వం జీఓ ఎంఎస్‌నెం. 568 ను విడుదల చేయడం జరిగింది. అందులో 14 గ్రామాలను కాకినాడ మునిసిపాల్టీలో కలపాలని అప్పుడు వారు ప్రతిపాదించారు. తర్వాత కొన్ని గ్రామ పంచాయితీలలోని కొంత మంది హైకోర్టును ఆశ్రయించడంతో హైకోర్టు ఆ ఆర్డర్‌ను నిలిపి వేసింది. తర్వాత ప్రభుత్వం దానిని పునర్‌పరిశీలన చేసి రమణయ్య పేట, ఈుర పాలెం ఈ

రెండు గ్రామాలు తప్ప మిగిలిన 12 గ్రామాలను కూడా కాకినాడ మునిసిపాల్టీలో ఆనాడు కలుపడం జరిగింది. తర్వాత ఈ 12 గ్రామాలను కలుపుతూ మళ్లీ ఒక కొత్త ఆర్డర్‌ను ఇవ్వడం జరిగింది. దాని ప్రకారం మునిసిపల్ లిమిట్‌ను ఎక్స్టెండ్ చేయాలని మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం కూడా వచ్చింది. దాని ప్రకారం దానిని ఆ విధంగా చేయడం జరిగింది. అయితే ఈవేళ కాకినాడ కార్పొరేషన్ అయింది. తేదిః 06.01.2005 ఒక జీఓ విడుదల చేశాం. కాకినాడ మునిసిపాల్టీని మరింత పెద్ద నగరంగా తయారు చేస్తూ, కాకినాడ కార్పొరేషన్‌గా దీనిని అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. కాకినాడను కార్పొరేషన్ చేసిన తర్వాత ఇటీవల మాకు ఎంఎల్ఏ ల దగ్గర నుంచి కాని ఇతర పబ్లిక్ దగ్గర నుంచి ప్రభుత్వానికి రెకమెండేషన్‌లు వచ్చాయి. ఇవి అన్ని కూడా జిల్లా కలెక్టర్ గారికి పంపడం జరిగింది. 31 గ్రామాల విలీనం ప్రతిపాదనలు ఏమైనా వున్నాయా, దానికి సంబంధించినటువంటి వివరాలను ఇవ్వమని జిల్లా కలెక్టర్ గారిని కోరడం జరిగింది. జిల్లా కలెక్టర్ గారి దగ్గర నుంచి ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి రిప్లై గాని, రిపోర్ట్ గాని రాలేదు. కాని, ఇక్కడ ఎన్ని గ్రామాలను కలుపుతున్నారు? చాలా దూరంగా వున్నటువంటి గ్రామాలను కలుపుతున్నారు. ఈ గ్రామాలకు నష్టం కలుగుతుందనే విధంగా మిత్రులు కన్న బాబు గాని, వంగా గీత గారు చెప్పడం జరిగింది. నేను చాలా స్పష్టంగా జిల్లా కలెక్టర్‌కు మా శాఖ సెక్రటరీ, కమీషనర్ అర్బన్ డెవెలప్‌మెంట్ నుంచి ఒక లెటర్ వ్రాయడం జరిగింది. వారికి వ్రాసినటువంటి దాంట్లో ముఖ్యమంత్రి గారు తేదిః 07.05.2009 న రాష్ట్రములో వున్నటువంటి మునిసిపల్ అర్బన్ ఏరియాలలో వున్నటువంటి మంచి నీటిసరఫరా విషయాన్ని వారు రెవ్యూ చేస్తున్న సందర్భంలో మాకు ఒక సమస్య వచ్చింది. మునిసిపల్ పరిధిలోనే కాకుండా, మునిసిపాల్టీకి దగ్గరలో వుండే పంచాయితీలు గాని, వారికి సరైనటువంటి మంచి నీళ్లు త్రాగడానికి లేవు అని చెప్పి మునిసిపల్ యూనిట్స్‌లో వున్నటువంటి ప్రాజెక్టు నుంచి మాకు మంచి నీళ్లు ఇవ్వాలని చెప్పి మాకు ఒక రికమెండెషన్ వచ్చింది. ఈ సమస్యను ఏ విధంగా పరిష్కరించాలని అంటే వారు మునిసిపాల్టీలో కలిస్తే తప్ప, మునిసిపల్ పరిధిలో వున్న స్కీమ్స్ నుంచి మంచినీళ్లు సరఫరా చేయడానికి వీలు లేదు. ఇలాంటి పరిస్థితులన్నింటిని పరిగణనలోకి తీసుకొని, ఇప్పుడు వున్నటువంటి మునిసిపల్ లిమిట్స్‌కు అనుసంధానంగా మూడు కిలో మీటర్ల రేడియస్ లోపు వున్న గ్రామ పంచాయితీలను ఆ మునిసిపల్ కార్పొరేషన్‌లలో గాని, మునిసిపాల్టీలలో గాని కలుపడానికి అవకాశం వున్నటువంటి వాటికి ప్రతిపాదనలు పంపండని జిల్లా కలెక్టర్లకు స్పెసిఫిక్‌గా వ్రాయడం జరిగింది. ఇంతవరకు అలాంటి ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్ల నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి రాలేదు. వచ్చిన తర్వాత ఏ గ్రామాలు వుంటాయి? ఎక్కడ తీసుకోవాలి? ఎప్పుడు కలుపాలి? ఇవన్ని కూడా తప్పకుండా పరిశీలన చేసి గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనలను కూడా దృష్టిలో వుంచుకొని నిర్ణయించడం జరుగుతుంది.

## కాటన్ టెక్నాలజీ మిషన్

ప్రశ్న నెం.72 (516)

Sri Errabelli Dayakar Rao(Palakurthi), Sri Devineni Uma Maheswara Rao(Mailavaram), Sri L. Ramana(JagityAL), Sri G.Venkata Seeta Ramanjaneyulu(Vinikonda) and Sri K.Narayana Reddy(Markapuram) - Will the Minister for Marketing be pleased to state:

a) whether it is a fact that the Cotton Technology Mission has been discontinued in the State; if so, the reasons therefore;
b) the number of Market Committees modernized under the said Mission till now; and
c) the details of steps taken by the Government for the continuance of the said Mission?

MINISTER FOR MARKETING&WAREHOUSING (SRI C.DAMODAR RAJANARSIMHA):

a) Yes Sir. However this was extended by Government of India upto March,2010 in order to complete the ongoing works.
b) 48 Market Committees.
c) Pertains to National Policy of Government of India.

శ్రీ ఎర్రబెల్లి దయాకర రావుః అధ్యక్షా, మంత్రి గారు పూర్తిగా చేతులు ఎత్తివేసినట్లే నాకు కనపడింది. మీరు కాటన్ విషయంలో గత నాలుగు, అయిదు సంవత్సరాలు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఉపన్యాసాలు చెప్పారు.

ఉ.9.00

విత్తనాలు కూడా మేము తక్కువ ధరకు ఇస్తున్నామని చెప్పడం జరిగింది. పత్తి రైతులు ఈ 4 సంవత్సరాల నుంచి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఎంత దెబ్బ తిన్నారో గుర్తు పెట్టుకోవాలి. కేంద్ర ప్రభుత్వం ఒక మంచి స్కీమును ఎనౌన్సు చేయడం జరిగింది 2001 లో. గతంలో బీజేపీ ప్రభుత్వం ఉన్నపుడు. కాటన్ టెక్నాలజీ మిషన్‌ను ఈ రాష్ట్రానికి టేకప్ చేయాలని వారు చెప్పడం జరిగింది. బయటి రాష్ట్రాలు దీనిని సద్వినియోగం చేసుకుని పత్తి రైతుల ఉత్పత్తి పెంచడంలో గాని, నాణ్యత తీసుకురావడంలో గాని అదే తీరుగా మార్కెట్ యార్డులను పెంచడం గాని చేసి సద్వినియోగం చేసుకున్నాయి. మనం 2000 లోపల చాలా మార్కెట్ కమిటీలు తీసుకోవడం జరిగింది. వరంగల్, ఆదిలాబాద్, కరీంనగరు, పరకాల వంటి చోట్ల సుమారు 47 మార్కెట్ కమిటీలను తీసుకోవడం జరిగింది. గత 2 సంవత్సరాల నుంచి ఒక్క మార్కెట్ కమిటీని కూడా డెవలప్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపించలేదు. కేంద్రం 60 శాతం సబ్సిడీ ఇస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం ఇవ్వాలి. ఇది 100 శాతం సబ్సిడీ. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోకపోవడం, 2 సంవత్సరాల నుంచి ఒక్క ప్రాజెక్టు కూడా కాటన్ విషయంలో చేపట్టలేకపోయింది. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం దీనిని ఎత్తివేసింది. నేనొక్కటే మిమ్మల్ని కోరేది. బయటి రాష్ట్రాలలో చొరవ చూపించి ఈ మిషన్ ద్వారా లాభం పొందుతున్నారు. మనకు జరిగేది ఆలోచించండి, పత్తి ఉత్పత్తి పెంచడానికి, ఉత్పాదకత, నాణ్యత పెంచడానికి, ఆదాయం పెంచడానికి, మిల్లులకు నాణ్యమైన పత్తిని సరఫరా చేయడానికి ఈ సంస్థ ఉపయోగపడుతుంది. ఈ మార్కెట్ కమిటీల సమీకరణ చేశారు తప్ప, పత్తి మిల్లులను మీరు సమీకరణ చేయలేదు. అటు ఫెయిల్ అయ్యాము. మినిస్టరు గారి దృష్టికి తెస్తున్నాము. బయటి రాష్ట్రాలలో వారు సద్వినియోగం చేసుకుని, దీని ద్వారా కాటన్ ఉత్పత్తిని పెంచుకోవడం జరిగింది.

ఒకటే మిమ్మల్ని కోరేది, నాణ్యత లేక సిసిఐ ద్వారా చాలా పత్తి గత 2 సంవత్సరాల నుంచి రిజెక్టు అయింది. సిసిఐ వాళ్లని కొనమంటే నాణ్యత లేదని, కొనలేమని చేతులెత్తేశారు. నాణ్యత కొరకు దీనిని ఉపయోగించుకునే అవకాశం ఉంది. కాని ఉపయోగించుకోలేకపోయాము. నేను రిక్వెస్టు చేసేది, ఇప్పుడు మీరు చెయ్యబట్టి, రాష్ట్రం లోపల, కేంద్ర ప్రభుత్వాన్ని మనం ఉపయోగించుకోవాల్సినంత ఉపయోగించుకోవడంలో చాలా ఫెయిల్ అయ్యాము. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ఎత్తేసింది. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ఆ డబ్బుతో డెవలప్‌మెంట్ చేసే అవకాశం మీరు తీసుకుని చేస్తారా? కేంద్ర ప్రభుత్వం వద్ద వత్తిడి తీసుకువచ్చి మీరేమైనా చేయగలుగుతారా? దీని వల్ల పత్తి రైతులకు ట్రైనింగ్ ఇవ్వడమే కాకుండా ఒకే గ్రామంలో ఒకే నాణ్యత

కలిగిన విత్తనాన్ని సరఫరా చేస్తే నాణ్యత పెరిగే అవకాశం ఉంటుంది. గతంలో నాణ్యత విషయంలో గాని, ఈ విధంగా సద్వినియోగం చేసుకోవడం విషయంలో గాని రాష్ట్రప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయింది.

మిస్టర్ స్పీకర్ : మీరు ఏం ప్రశ్న అడగదలచుకున్నారో అది అడగండి. ప్లీజ్.

శ్రీ ఎర్రబెల్లి దయాకరరావు : వారేమన్నారంటే, 48 మార్కెట్ కమిటీలను డెవలప్ చేశామన్నారు. దీనిలో గతంలో 4 సంవత్సరాల నుంచి ఫెయిల్ అయ్యారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నుంచి వత్తిడి చేసి, కాటన్ టెక్నాలజీ మిషన్‌ను మీరు తెచ్చే అవకాశం ఉందా? కేంద్ర ప్రభుత్వం తీసివేస్తే రాష్ట్ర ప్రభుత్వమైనా కాటన్ టెక్నాలజీ మిషన్‌ను ఈ రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి మీరు ప్రయత్నం చేస్తారా?

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, ఇది చాలా దురదృష్టం. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు 48 మార్కెట్ యార్డుల్ని, కాటన్ టెక్నాలజీ మిషన్ గురించి మేము డెవలప్ చేశాము. రైతు బజార్లను ఏ విధంగా నిర్లక్ష్యం చేశారో ఆ విధంగా చేశారు. ఎంత బాధాకరం అంటే, టెక్నాలజీ మిషన్‌ను నిలిపివేశారంటే అవును అని సమాధానం చెప్పారు. కాటన్ టెక్నాలజీ మిషన్‌ను ఆపివేయడం వల్ల బయ్యర్సు దయాదాక్షిణ్యాల మీద పత్తి కొంటున్నారు. పత్తి నాణ్యతా ప్రమాణాలు పెంచడంలో గాని, దిగుబడి పెంచడంలో గాని మార్కెట్ యార్డుల్లోని ఉద్యోగులకు ట్రైనింగ్ ఇచ్చి ఆ మిషన్‌ని అందుబాటులోకి తేవాలి అధ్యక్షా.

20 లక్షల ఎకరాలలో దగ్గర దగ్గర 50 లక్షల బేళ్లు ఈవేళ ఉత్పత్తి అవుతున్నాయి. ఈ రోజు మా మెట్ట ప్రాంత వ్యవసాయం అంతా దీని మీదే ఉంది. మేము దీనిని తీసుకువచ్చి, డెవలప్ చేశాము కాబట్టి మీరు దీనిని మూసివేస్తారా? ఇది డెవలప్ చేస్తారా అంటే ఇది కేంద్ర విధానానికి సంబంధించింది అంటున్నారు. అదేంటి సార్? మేము 48 మార్కెట్ యార్డుల్ని డెవలప్ చేసి మీకిస్తే, అక్కడి ఉద్యోగులకు ట్రైనింగిచ్చి, దానికి కావలసిన యంత్రాంగాన్ని ఇచ్చి డెవలప్ చేస్తారా లేదా? దాని మీద మీ స్పందన ఏమిటి?

శ్రీ టి. హరీష్‌రావు(సిద్ధిపేట) : అధ్యక్షా, ఈ కాటన్ టెక్నాలజీ మిషన్ తరపున మా నియోజకవర్గం మెదక్‌లోని సిద్ధిపేటలో కూడా కాటన్ మార్కెట్ యార్డ్ ఒకటి ఏర్పాటు చేయడం జరిగింది. ఆధునికీకరించడం కూడా జరిగింది. కాటన్ మార్కెట్ యార్డు అయితే ఏర్పాటు చేశారు గానీ సిసిఐ నుంచి పర్చేజింగ్ సెంటర్‌ని తీసివేశారు అధ్యక్షా. గత సంవత్సరం రూ.5 కోట్లతో బ్రహ్మాండమైన కాటన్ మార్కెట్ యార్డు ఏర్పాటు చేశారు. మా వద్ద పత్తి బాగానే పండుతుంది. ఏ కారణాల వల్లనో కాని, రాజకీయ కారణాలో ఏమైనా గానీ, తీసి పక్కన పెట్టడం జరిగింది. ఇంత పెద్ద మార్కెట్ యార్డు పెట్టుకుని, ఇక్కడ పత్తి పండుతూ వుంటే, ప్రొక్యూర్‌మెంట్ సెంటర్ పెట్టకపోవడం వల్ల మా రైతాంగం చాలా నష్టపోయారు. చాలా ఇబ్బంది పడుతున్నారు. కనీసం ఈ సంవత్సరం అయినా కాటన్ మార్కెట్ యార్డులో ప్రొక్యూర్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని, మరి అంత పెద్ద మార్కెట్ యార్డు కట్టుకుని, పర్చేజింగ్ సెంటర్ లేకపోతే అది ఉపయోగం లేకుండా ఉంది. ఇకముందు ఇటువంటివి జరగకుండా, ప్రొక్యూర్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సి. దామోదర రాజ నరసింహ : అధ్యక్షా, గౌరవ పెద్దలు దయాకర రావు గారు మాట్లాడుతూ గత 4 సంవత్సరాలలో పత్తి రైతులకు చాలా తీవ్రమైన నష్టం వాటిల్లింది, నాణ్యత కోల్పోయింది, ఈ కాటన్ మిషన్‌ను ముందుకు తీసుకువెడతారా లేదా, కొత్త మార్కెట్స్‌ను అభివృద్ధి చేస్తారా అనే అంశాన్ని లేవనెత్తారు. దానికి తోడు సుమారు 50 లక్షల ఎకరాలలో పత్తి పంట ఉంది. కాని అర్ధాంతరంగా ఈ మిషన్‌ను డిస్‌కంటిన్యూ చేశారని గౌరవ సభ్యులు ఉమామహేశ్వరరావు గారు, అలాగే సెంటర్‌ని తీసివేశారని మిత్రులు హరీశ్వర రావు గారు చెప్పారధ్యక్షా.

యదార్థంగా వాస్తవాలు చెప్పాలి. మొదటి విడత 20 మార్కెట్ కమిటీలు డెవలప్ చేసి, తర్వాత 28, అంటే టోటల్ 48. ఒక్క ఎన్‌డిఎ ప్రభుత్వమే కాదు అధ్యక్షా, it is a continuous process. యావత్ రాష్ట్రంలో 40 శాతం కొనుగోలు జరిగిందంటే అది రైతులు ఎంత సంతోషంగా ఉన్నారన్నదానికి సంకేతం. ఇకపోతే కొత్త కాటన్ కమిటీ మార్కెట్‌ల అభివృద్ధికి సంబంధించి ఇది కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన నిర్ణయం అధ్యక్షా. రాష్ట్ర ప్రభుత్వం దీని మీద యోచించి, ఒక నిర్ణయం భవిష్యత్తులో తీసుకుంటుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఇకపోతే సిద్ధిపేట ప్రొక్యూర్‌మెంట్ సెంటర్ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని మనవి చేస్తున్నాను.

ఉ.9.10

శ్రీ ఎ. ప్రవీణ్‌రెడ్డి (హుస్నాబాద్): అధ్యక్షా, ఈ కాటన్ టెక్నాలజి మిషన్ సెంట్రల్ గవర్నమెంట్‌కు సంబంధించినది. దీనికి సెంట్రల్ గవర్నమెంట్ సబ్సిడి వస్తుంది. జిన్నింగ్, ప్రెస్సింగ్ మొదలగువాటికి కలిపి ఈ సబ్సిడి వస్తుంది. స్టేట్ గవర్నమెంట్‌కు సంబంధం ఉండదు. సబ్సిడి క్రింద 15%, 30% వస్తుంది. దీనిని తీసివేసినప్పటికీ ఎక్స్‌టెన్షన్ కోసం సెంట్రల్ గవర్నమెంట్‌ను రిక్వెస్ట్ చేయవచ్చు. ఇది పూర్తిగా స్టేట్ గవర్నమెంట్ పర్వ్యూలో లేదు. దీనిని ఎక్కువ సంఖ్యలో పెంచాలనేదే స్టేట్ గవర్నమెంట్ కోరుతోంది.

Smt. D. PADMA JYOTHI(Tiruvuru): Sir, thank you very much for giving me this opportunity to speak for the first time in this August House. మాది కృష్ణా జిల్లా తిరువూరు నియోజకవర్గం. మా నియోజకవర్గంలో ప్రత్తి ప్రధానంగా పండుతోంది. కాటన్ టెక్నాలజి మిషన్‌ను ఆపివేయకుండా పునరుద్దరిస్తే ప్రత్తి నాణ్యత పెంచుకోవటానికి అవకాశం ఉంటుంది. ఈ విషయాన్ని పరిశీలించి మా రెండు మండలాలను కాటన్ టెక్నాలజి మిషన్ క్రిందకు తీసుకురావాలని కోరుతున్నాను.

శ్రీ ఇ. దయాకరరావు: అధ్యక్షా, నేను చాలా క్లారిటీతో ప్రశ్న అడిగాను. రాష్ట్రంలోని మార్కెట్ యార్డ్‌లలో 48 యార్డ్‌లను డెవలప్‌చేయటం జరిగిందని చెప్పారు. అదే తీరుగా మహారాష్ట్ర , గుజరాత్‌లలో బాగా చేశారు. 48 మార్కెట్ యార్డ్‌లలో మనవద్ద ఉన్న మిల్లుల నాణ్యత పెంచటం కోసం కేవలం 27 మిల్లులకే సబ్సిడి ఇచ్చారు. అదే వేరే రాష్ట్రాలను పరిశీలిస్తే మహారాష్ట్రలో 3009

మిల్లులకు, గుజరాత్‌లో 5,201 మిల్లులకు ఇచ్చారు. ఈ మిల్లులలో నాణ్యత పెరుగుతుంది. తద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. కూలివారికి ఉపాధి దొరుకుతుంది. ఇది మన రాష్ట్రంలో ఎందుకు ఫెయిల్ అయినదనే విషయంపై మంత్రిగారు వివరణ ఇవ్వాలి. దీనివల్ల చాలా లాభాలు ఉన్నాయి. దీనిని మనం సక్రమంగా ఉపయోగించుకోలేకపోయాము, బయట రాష్ట్రాలవారు ఉపయోగించుకున్నారు. కేంద్రప్రభుత్వంనుండి వచ్చిన సబ్సిడీని సరైన రీతిలో ఉపయోగించుకోలేదు. దీనిని సరైన పద్ధతిలో ఉపయోగించుకున్నట్లయితే ప్రతి గ్రామంలో ట్రేడింగ్ సెంటర్ పెట్టవచ్చు, విత్తనాలు సప్లై చేయవచ్చు. సబ్సిడి ద్వారా చాలా రకాలైన కార్యక్రమాలు చేయవచ్చు. దీనిని మీరు ఎందుకు సద్వినియోగం చేసుకోలేకపోయారు? గత రెండు సంవత్సరాలుగా లాప్సెస్ బాగా జరుగుతున్నాయి. ఒక్క సెంటర్ కూడా డెవలప్ చేయలేదు. ఒక్క మిల్లు కూడా ఆధునీకరించలేదు. రైతుల కోసం గత రెండు సంవత్సరాలనుండి ఒక్క పని కూడా చేయలేదు. ఈ సంవత్సరం ఎత్తివేశారు. దీనివల్ల రైతులు ఎంత నష్టపోతున్నారో ఒక్కసారి ఆలోచించాలి. రైతులు కోట్ల రూపాయల్లో నష్టపోతే ఈజీగా తీసుకోవద్దు. మంత్రిగారు వాస్తవాలు చెప్పాలి. ఇప్పటికే నష్టం జరిగింది కాబట్టి రాబోయే రోజుల్లో కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి తెప్పించే ప్రయత్నం చేస్తారా? కేంద్రప్రభుత్వం ముందుకు రాకపోతే రాష్ట్రప్రభుత్వమే చొరవ తీసుకుని ఏదైనా చేయటానికి ప్రయత్నిస్తుందేమో దయచేసి చెప్పండి.

శ్రీ ఇ. రాజేందర్(హుజూరాబాద్): అధ్యక్షా, గౌరవ మంత్రిగారు అన్నీ సవ్యంగా ఉన్నాయనే మాట చెబుతున్నారు. ఈ మధ్య కాలంలో ప్రభుత్వం అగ్రికల్చర్ మీద ఎంత దృష్టి పెట్టిందో మనందరకు తెలుసు. ఒక్కటే స్ట్రైట్‌గా కోరుతున్నాను. గతంలో పండిన ప్రత్తిని కొనే సత్తా సి.సి.ఐ.కు లేదు. ఈరోజు వచ్చిన ట్రాక్టర్లు, లారీలు 20 రోజులవరకు అదే లైన్‌లో ఉంటున్నాయనేది గౌరవ మంత్రివర్యులకు తెలుసు. కాటన్ టెక్నాలజి మిషన్‌ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రైతాంగాన్ని ఎడ్యుకేట్‌చేసే పని జరగటంలేదు. పండిన ప్రత్తిని వెంటనే కొనుగోలుచేసే సత్తా లేదు. అందుకోసం సెంటర్స్‌ను ఎక్కువ చేయాలి. హరీష్‌రావుగారు చెప్పినట్లుగా ఇచ్చిన సెంటర్స్ పనిచేయకపోతే ఆ ప్రత్తిని వరంగల్‌కు తీసుకుపోతున్నారు. రైతాంగానికి ఒక వైపు న్యాయం చేస్తామని చెబుతూ ఉన్నటువంటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఉపయోగించుకోకుంటే రైతాంగం ఎంత ప్రెజర్‌కు గురవుతుందో ఒక్కసారి ఆలోచించాలి. జమ్మికుంట సెంటర్ ఉంది. కొన్ని వేల టన్నుల ప్రత్తి వచ్చినప్పటికీ వందల టన్నుల ప్రత్తి కూడా క్రషింగ్ చేయబడటంలేదు. అటువంటి అన్నిచోట్ల సెంటర్స్ ప్రారంభిస్తే కొంత భారం తగ్గుతుంది. సి.సి.ఐ. స్టాఫ్ లేరు. ప్రత్తి వచ్చిన సందర్భంలో మన స్టేట్ గవర్నమెంట్ స్టాఫ్‌ను డెప్యూట్‌చేసి అయినప్పటికీ ఈ కార్యక్రమాన్ని నిర్దిష్టంగా కొనసాగించాలని కోరుతున్నాను.

శ్రీ సి. దామోదర రాజనరసింహ: అధ్యక్షా, ఇంతకుముందు చెప్పినట్లుగా ఈ 48 మార్కెట్ యార్డ్‌లను కాటన్ టెక్నాలజి మిషన్‌క్రింద అభివృద్ధిచేయటం జరిగింది. ఇది కంటిన్యుయస్

ప్రాసెస్. It is a policy of the Government of India. With regard to the decision taken by the Government of Andhra Pradesh, we will consider it in future. జిన్నింగ్ మిల్స్ ప్రస్తావన తీసుకువచ్చారు. ప్రొడక్షన్, మార్కెట్‌యార్డ్స్, విత్తనాలు మొదలైన వాటిగురించి ప్రస్తావించారు. దయాకరరావుగారు మాట్లాడుతూ మేమేమీ పట్టించుకోలేదనటం చాలా అవాస్తవం. ఈ 48 మార్కెట్ యార్డ్‌లను డెవలప్ చేయటంవలననే ఈరోజు 40 లక్షల ఎకరాల్లో ప్రత్తిని పండిస్తున్నారు. సి.సి.ఐ.తోపాటు నాఫెడ్‌కూడా ప్రత్తిని హయ్యస్ట్‌గా కొనుగోలుచేసింది. నాఫెడ్ మొట్టమొదటిసారిగా 6 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసింది. భవిష్యత్తులో అవసరాలను దృష్టిలో ఉంచుకుని సెంటర్స్, వాటికి అనుగుణంగా అవసరాలను ప్రభుత్వం పరిశీలన చేస్తుందని మీద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ ఇ. దయాకరరావు: అధ్యక్షా, ఒక్క 47, 48 డెవలప్ చేశామని మంత్రిగారు చెబుతున్నారు. ఆ 47 లేక 48 ఏ సంవత్సరంలో డెవలప్ చేశారో చెప్పాలి. నేను చెబుతున్నాను. వీటిల్లో 30 వరకు తెలుగుదేశం హయాంలో డెవలప్‌చేశారు. కావాలంటే డేట్స్‌తో సహా పంపిస్తాను. మన ప్రభుత్వం చొరవలేకపోవటంవలన మనం నష్టపోయాము. పోయినసారి ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర , గుజరాత్‌లలో రూ.3,000 వరకు కాటన్ ధర పలుకగా మనవద్ద రూ.2,400, రూ.2,500 మాత్రమే పలికింది. ఒక్కొక్క క్వింటాకు రైతు రూ.400 నుండి రూ.500 నష్టపోయాడు. అందుకోసం ఈ టెక్నాలజి మిషన్‌ను ఉపయోగించుకోవాలి. ఆవిధంగా ఉపయోగించుకున్నట్లయితే రైతుకు ఒక్కొక్క క్వింటాకు రూ.400 నుండి రూ.500 లాభం చేకూరుతుంది. గుజరాత్, మహారాష్ట్రవంటి చాలా రాష్ట్రాలు ఈ మిషన్‌ను చక్కగా ఉపయోగించుకున్నాయి. మనం మాత్రం ఉపయోగించుకోలేకపోయాము. ముఖ్యమంత్రిగారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. మరల కాటన్ వస్తోంది. కాటన్‌పంట కరువువల్ల ఆల్‌రెడీ దెబ్బతినింది. అక్కడ కొంత, ఇక్కడ కొంత కాటన్ వచ్చే అవకాశం ఉన్నది. ఆ రైతులను కాపాడటానికి కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి టెక్నాలజి మిషన్‌ను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తారా? రాష్ట్రప్రభుత్వం జోక్యం చేసుకోకపోతే ఈ రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఏమైనా చేయగలరా?

శ్రీ ఎస్. వేణుగోపాలాచారి(ముథోల్): ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. గతంలో కాటన్ టెక్నాలజి మిషన్‌క్రింద 48 మిల్లులను ఆధునీకరించారు. వాటిని దాదాపుగా మూసివేసే పరిస్థితి వచ్చింది. బి.టి. కాటన్ సీడ్స్ తక్కువ ధరకు వస్తున్నాయి. వీటికి వర్షం కూడా తక్కువగా అవసరం పడుతుంది. ఒక్కరోజు రెయిన్‌ఫాల్ దీనికి సరిపోతుంది. వరికి అవసరమైనంత వర్షం దీనికి అవసరం లేదు. నల్లరేగడి నేలలు మన రాష్ట్రంలో ఉన్నాయి. గుంటూరు, ఆదిలాబాద్ జిల్లాల్లో ప్రత్తి విస్తీర్ణం ఎక్కువగా ఉన్నది. గుంటూరు తరువాత ఆదిలాబాద్ జిల్లాలో ఎక్కువ ప్రత్తి పంట పండుతుంది. కాటన్ టెక్నాలజి మిషన్‌ను ఉపయోగించుకుని మూసివేసిన మిల్లులను

ఇమ్మీడియెట్‌గా ఓపెన్ చేయటానికి ప్రయత్నించాలి. దీనిక్రింద 60% సబ్సిడి ఉంటుంది. సెంట్రల్ గవర్నమెంట్‌తో మాట్లాడి సబ్సిడి ఎక్కువగా తెచ్చుకుంటే ఉపయోగకరంగా ఉంటుంది.
ఉ.9.20

శ్రీ దామోదర రాజనరసింహ : అధ్యక్షా, గౌరవ సభ్యులు వేణు గోపాల్ గారు మాట్లాడుతూ ఈ 47 మార్కెట్ యార్డులు మూసి వేశారని చెప్పారు. అది తప్పు. సెంటర్సు మూసివేయలేదు. రెండవది ప్రధానంగాకాటన్ టెక్నాలజీ మిషన్ కంటిన్యూ చేస్తారా లేదా, ఒక వేళ డిస్కంటిన్యూ చేస్తే ఈ రాష్ట్ర ప్రభుత్వం కంటిన్యూచేస్తుందా లేదాన్న ప్రధానమైన అంశాన్ని దయాకర్ రావు గారు అడిగారు. This is a Central Government Policy and it is a continuous one. The Central Government has taken a decision to discontinue this. Regarding the State Government sir, In future, the State Government will think about it.

( తెలుగు దేశం పక్షం నుంచి అంతరాయం )

శ్రీ ఇ. దయాకర రావు : అధ్యక్షా, అధ్యక్షా, వారు చెప్పింది మాకు సరిగా అర్థం కావడం లేదు.

మిస్టర్ స్పీకర్ : మంత్రి గారు స్టేట్ గవర్నమెంట్ ఆలోచన చేస్తుంది అని అన్నారు. సెంట్రల్ గవర్నమెంటు తీసి వేసినా, స్టేట్ గవర్నమెంట్ ఆ విషయమై ఆలోచన చేస్తుందని చెప్పారు. మీరు పేపర్సు పంపిస్తామన్నారు. పంపించండి. వాటిని నేను ప్రభుత్వానికి పంపిస్తాను. We had enough discussion on this. ఎలాబరేట్ డిస్కషన్ మీరు డిమాండ్సులో చేయండి నాకు అభ్యంతరం లేదు. ప్లీజ్ టేక్ యువర్ సీట్.

## గ్రేటర్ హైదరాబాద్‌లో గృహనిర్మాణ పథకాలు

ప్రశ్న నెం.73( 279)

శ్రీ డి. సుధీర్ రెడ్డి (లాల్‌బహదూర్ నగర్)- గౌరవనీయులైన గృహ నిర్మాణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ) గ్రేటర్ హెదరాబాదు నగరంలో వెనుకబడిన తరగతుల వారి కోసం గృహాల నిర్మాణ పథకాన్ని మందకొడిగా అమలు పరుస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ గృహ కల్ప పథకం కింద గృహ నిర్మాణ మండలి దరఖాస్తుదారుల నుండి వేలాది రూపాయలను వసూలు చేసిన విషయం వాస్తవమేనా? అయితే, ఆ వివరాలేమిటి? ఆ గృహాలను ఎప్పటిలోగా లబ్ధిదారులకు అప్పగించడమవుతుంది.

ఇ) గ్రేటర్ హైదరాబాద్‌లో రాజీవ్ గృహకల్ప, ఇందిరమ్మ పథకాల కింద ఎంత మందిదరఖాస్తు చేశారు? సదరు పథకాలు ప్రస్తుతం ఏ దశలో వున్నాయి?

**గృహ నిర్మాణ శాఖ మంత్రి (శ్రీ సి. శిల్పా మోహన్ రెడ్డి):**

అ) లేదండీ?

ఆ) లేదండీ. రాజీవ్ గృహకల్ప దరఖాస్తుదారుల నుండి ఎలాంటి మొత్తాన్ని ఆంధ్ర ప్రదేశ్ గృహ నిర్మాణ మండలి వసూలు చేయలేదు. అయితే, సంబంధిత జిల్లా కలెక్టర్లు దరఖాస్తు రుసుములను వసూలు చేశారు.

ఇ) 88,051 మంది అర్హులైన దరఖాస్తుదారులలో, 35,385 మంది మాత్రమే బెనిఫిషరీ కాంట్రిబ్యూషన్‌ను చెల్లించారు. అందులో 12,062 మంది లబ్ధిదారులకు యూనిట్లను ఇప్పటికే అప్పగించడం జరిగింది. మిగిలిన గృహాలు పూర్తయ్యే దశలో వున్నాయి. వాటిని లబ్ధిదారులకు త్వరలోనే అప్పగించడమవుతుంది.

శ్రీ డి. సుధీర్ రెడ్డి : అధ్యక్షా, హైదరాబాదులో బలహీన వర్గాల వారికి నిర్మించే గృహాల నిర్మాణం నత్తనడకన నడుస్తున్న మాట వాస్తవమా? రాజీవ్ గృహ కల్ప ద్వారా వారికి ఇళ్లు యిస్తామని చెప్పి ప్రజల నుంచి కొంత మొత్తం డబ్బు సేకరించడం కూడా జరిగింది. అది సేకరించారా? ఎంత మొత్తం సేకరించారు? సేకరించినట్లైతే ఎప్పటికి వారికి ఇళ్లు నిర్మించి యిస్తారు? రాజీవ్ గృహ కల్ప, ఇందిరమ్మ పథకాల కింద ఎంత మంది దరఖాస్తులు చేశారు? సదరు దరఖాస్తుదారులకు యిచ్చే గృహ నిర్మాణం ప్రస్తుతం ఏ దశలో వుందో తెలియజేయాలి. ఇక్కడ యిచ్చిన జవాబులో 35 వేల బెనిఫిషరీస్ తమ కాంట్రిబ్యూషన్ చెల్లించడం జరిగింది. దాదాపు 12 వేల మందికి ఆల్‌రెడీ ఇళ్లు యిచ్చామని చెప్పారు. ఇంకా ఇళ్లు యివ్వాల్సిన వారికి, అంటే మిగిలిన వారికి ఎప్పటిలోగా యిస్తారో చెప్పవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

అలాగే ఎల్.బి.నగర్ నియోజక వర్గంలో సెల్ఫ్ ఫైనాన్సు స్కీం కింద దాదాపు 521 ఇళ్ల నిర్మాణం చేయడం జరిగింది. అవి పూర్తి అయి దాదాపు 8 మాసాలు కావస్తున్నది. లబ్ధిదారులు డబ్బు చెల్లించడం కూడా జరిగింది. అయినప్పటికీ అక్కడ వాటర్, డ్రైనేజ్ కనెక్షన్స్ యివ్వకపోవడం మూలంగా లబ్ధిదారులు ఇళ్లలోకి వెళ్లాలనుకున్నా వెళ్లలేని పరిస్థితులున్నాయి. మరి దానికి సంబంధించి మంత్రివర్యులు ఏమి చర్య తీసుకుంటారో చెప్పవలసిందిగా తమ ద్వారా కోరుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, హైదరాబాదు ప్రజలు ఏం పాపం చేసుకున్నారో గాని, గత 5 సంవత్సరాలుగా ఈ రాజీవ్ గృహకల్ప, రాజీవ్ స్వగృహకల్ప, రాజీవ్ ఇంటింటా ఇందిరమ్మ లాంటి పథకాలు గానీ వాటి విషయంలో పూర్తిగా వివక్షతకు గురయ్యారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇళ్ల పట్టాలను బ్యాన్ చేశారు. మళ్లీ ముఖ్యమంత్రి గారు ఒక రోజు ' మీరు కలలు

కనండి, మేం కలలు నిజం చేస్తాము. ' అని ఒక స్టేట్‌మెంట్ యిచ్చారు. 2వ మారు మీరు ' మీరు కలలు కన్నారా? మేం సిద్ధం ' అని ఇది రాజీవ్ గృహ కల్ప నిర్మాణానికి సంబంధించి ముఖ్యమంత్రి గారు యిచ్చినటువంటి ప్రకటన అధ్యక్షా.

అదే విధంగా హుడాకు సంబంధించి ఇళ్లు కట్టిస్తామని అన్నారు. వారు తయారు చేసిన టువంటి నోట్ యిది. రాజీవ్ స్వ గృహ పేరు మీద హైదరాబాదులో రెవిన్యూకు సంబంధించి జిల్లాలోనే 2005 వ సంవత్సరంలో 53 వేల మంది రూ. 1000 కట్టి దరఖాస్తులు తీసుకున్నారు. అదే విధంగా దానికి సంబంధించి కలెక్టరు గారి రిపోర్టు ఎంతమంది వద్ద ఎంత డబ్బు తదీసుకున్నా రన్నది వుంది. ఆ విధంగా ఇంటింటా ఇందిరమ్మ పేరు మీద 4 లక్షల 80 వేలమందికి ఈ విధమైన నవ కరపత్రాలను ప్రింటు చేసి ఇంటింటికీ పంపించి, అక్కడ ఆడవారి మెడలో బోర్డులు వేసి, ఫొటోలు తీయడం జరిగింది. ఇంతవరకూ మంత్రి గారు ఎంతమందికి ఇళ్లు యిచ్చారో చెప్పమనండి.

ఒకసారి ప్రశ్న చూడండి. సుధీర్ రెడ్డి గారు కూడా రాజీవ్ గృహ నిర్మాణం గురించి, ఇంటింటా ఇందిరమ్మ పథకాల కింద ఎంత మంది దరఖాస్తులు చేసుకున్నారు అని అడిగారు. రాజీవ్ స్వ గృహ డబ్బు తీసుకున్న తర్వాత కూడా యిప్పటి వరకూ వారికి ఇళ్లు యివ్వలేదు. మరి వారికి ఎప్పటిలోగా యిస్తారు? అదే విధంగా రాజీవ్ స్వగృహ కల్ప కింద ఎంత మంది అప్లై చేసుకున్నారు? ఎంత మంది డబ్బు కట్టారు? దానికి సంబంధించిన డబ్బు యిప్పుడు ఎంత పెంచారు? కట్టిన వారికి ఎప్పటిలోగా యిస్తారు?

ముఖ్యమంత్రి గారు స్కై ఈజ్ లిమిట్ అన్నారు. పేదవారు ఎవరైనా సరే ఒక్కరు కూడా ఇల్లు లేకుండా వుండకూడదు. మా ప్రభుత్వం మీ కలలను నిజం చేస్తుంది అని చెప్పారు. కాబట్టి, ఎంతమంది దరఖాస్తులు పెట్టుకున్నారు? వారందరికీ ఎప్పటిలోపల హైదరాబాదులో ఇళ్లు యిస్తారో తెలుపవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI(Chandrayangutta):- Sir, I would like to know from the Hon'ble Minister whether in the GHMC area the Housing Board is taking up construction of Houses or the GHMC itself is taking up construction. I would also like to know who is the concerned Minister to give me reply.

According to the information in the G.O., the construction of Housing units would be taken up by the GHMC. Then in what capacity the Housing Minister is replying? Secondly, I totally agree with my colleague G.Kishna Reddy, I don't want to repeat what he has spoken again. The people have taken so many photos for the Houses. The Government has collected money in this regard. But the Minister reply says that the Housing Board is not collecting money. The Collector has collected the amount. We are not concerned about who has collected money, but the point here is that the Government has collected the money. The agency might be different and the

department might be different. Regarding this purpose, money has been collected in different installments viz., Rs. 11,000, Rs. 1000, Rs. 7500.

I would like to know from the Hon'ble Minister whether Rajiv Gruha Kalpa is still existing or not? If it is existing , I would like to know what is the budget allocation. Yesterday the demands were tabled pertaining to the Housing Department. But nothing is mentioned about Raiv Gruha kalpa in this. No amount has been mentioned in this. Has it vanished? Has it disappeared? People are paying rents for the rented houses. In election campaign every door we went requesting people to vote for our party. Every where the poor people were requesting to kindly give a House to stay. Rents have gone up.

ایک بھی گھر نہیں دیے صاحب مسلمانوں کو، حیدرآباد میں نہیں دیے صاحب کب دینگے، اگر نہیں دیرے تو کم از کم پیسے تو واپس کرو صاحب جو کلکٹ کرے، چار برس سے اس کا انٹرسٹ گورنمنٹ لے رہی ہے۔ غریب لوگوں نے سود سے انٹرسٹ سے پیسا لا کر دیا صاحب۔ اب دیرے نہیں دیرے وہ بولنے۔

డా.శ్రీ ఎన్.జయప్రకాష్ నారాయణ్(కూకట్‌పల్లి) : అధ్యక్షా, మంత్రి గారు హౌసింగ్ బోర్డు అసలు ఏమీ కలెక్టు చేయలేదు అన్నారు. ఇళ్లకోసం హౌసింగ్ బోర్డు నుండి వేలాదిమంది అప్లికేషన్సు తీసుకున్నారు. వాటిని కలెక్టరు గారికి బదిలీ చేసిన మాట వాస్తవమా కాదా? వివిధ రూపాలలో హౌసింగ్ బోర్డు అప్లికేషన్సును రాజీవ్ గృహకల్పకు యిచ్చిన మాట వాస్తవమా కాదా? హౌసింగ్ బోర్డు వసూలు చేసిన డిపాజిట్స్‌ను రాజీవ్ గృహకల్పకు ఇంకా అందించలేదు. ఆ డబ్బు రూ. 40 కోట్లో లేక రూ. 50 కోట్లు రాలేదని రాజీవ్ గృహ కల్ప వారు గొడవ చేస్తున్నారు. ఇది వాస్తవమా కాదా? రెండు అసలు ఈ రాజీవ్ స్వ గృహ కల్పలో ఎంత డబ్బు రాలేదు? మూడవది ఈ ఇళ్లు ఎప్పటికి పూర్తవుతాయి? ప్రతి నియోజక వర్గంలోనూ వేలాది మంది పేదలు ఈ ఇళ్ల కోసం దరఖాస్తులుపెట్టుకున్నారు.

ఉ. 9.30

నాలుగవది ఇందిరమ్మ పథకం క్రింద ప్రతి నియోజకవర్గంలో వేలాది మంది పేదలు ఇళ్లకోసం దరఖాస్తులు పెట్టారు. దాని కోసం కొంత మొత్తం డిపాజిట్ కట్టారన్నది వాస్తవం. ఆ విధంగా ఎన్ని అప్లికేషన్స్ వచ్చాయి? ఎంత డబ్బు కలెక్ట్ చేశారు? వాటిలో ఎన్ని మంజూరయ్యాయి? ఇప్పుడు వాటి నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయి? మంజూరు కాని ఇళ్ల నిర్మాణాన్ని ఎప్పుడు మొదలుపెడతారు? ఎప్పుడు పూర్తి చేస్తారు? గ్రేటర్‌హైదరాబాదుకు సంబంధించి ఇది చాలా కీలకమైన విషయం. కాని మంత్రి గారు చాలా సాంకేతికంగా సమాధానమిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్: గ్రేటర్ హైదరాబాదుకు సంబంధించిన విషయాలు మాత్రమే అడగండి.....

డా. ఎన్.జయప్రకాష్ నారాయణ : గ్రేటర్ హైదరాబాదుకు సంబంధించిన విషయాలే అడుగుతున్నాను సర్.........

శ్రీ పి.మహేందర్ రెడ్డి(తాండూరు): అధ్యక్షా, రాజీవ్ గృహకల్ప, గ్రేటర్ హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలలో కలిపి 88 వేల మంది దరఖాస్తులు పెట్టుకున్నారు. అందులో 35 వేల మంది డబ్బు కట్టారు. 12 వేల మందికి ఇచ్చారు. ఇంకా 23 వేల మందికి ఇవ్వాలి. అయితే ఈ రాజీవ్ గృహకల్ప క్రింద రంగారెడ్డి జిల్లా తాండూర్‌లో కూడా కట్టారు. అయితే కరెంటు లేదు. రోడ్లు లేవు. జిల్లా కలెక్టరు గారు పేదవారి దగ్గర డబ్బులు వసూలు చేశారు. కాని ఇళ్లు కట్టించి ఇవ్వమని ఇప్పుడు అడిగితే సమాధానం చెప్పే పరిస్థితిలో జిల్లా కలెక్టర్ గారు లేరు. ఇవి ఎప్పటిలోగా పూర్తి చేస్తారని అడుగుతున్నాను.

MS. CHRISTINE LAZERUS : Mr. Speaker, Sir, I still believe in the promises of he Chief Minister that there will be a house for e very one who does not own a House. Women have applied for houses whether it is of Rajiv Gruha Kalpa Scheme or Weaker Section Housing Scheme and the various other housing schemes. Many of the Anglo Indian Community people and other community people have also applied for these houses. In every meeting, those women are asking for the houses. I request the Minister through you, to give us an assurance that what is the situation right now.

శ్రీ కె.ఎస్.రత్నం(చేవెళ్ల): అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఎవ్వరు కూడా తమకు ఇల్లు లేదు అని చెప్పే పరిస్థితి లేకుండా ప్రతి ఒకరికీ ఇల్లు ఉండే విధంగా చేస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. మా జిల్లాలో చూసినట్లయితే పెంకుటిల్లు, గుడిసె ఉన్న పేదవారు ఇళ్లు తీసుకోవడం జరిగింది. ఇల్లు కట్టుకున్న తరువాత ఇంతవరకు బిల్లు రావడం లేదు. అడిగితే ఆన్‌లైన్‌లో లేదని, అప్రూవల్ లేదని చెబుతున్నారు. దానివల్ల వాళ్లు ఇబ్బందులపాలవుతున్నారు. ఎక్కడ చూసినా గోడల మీద, వాల్‌పోస్టర్ల మీద ఇందిరమ్మ రాజ్యం - ఇంటింటా సౌభాగ్యం అని కనిపిస్తున్నది. కాని ఇంటింటా సౌభాగ్యం కాదు ఇంటింటా దౌర్భాగ్యమే తప్ప ఎక్కడా సౌభాగ్యం కనపడడం లేదు. ఇళ్లు ఎప్పుడిస్తారో స్పష్టంగా చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సి. శిల్పా మోహన్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు రెండు రకాలైన ప్రశ్నలడిగారు. గ్రేటర్ హైదరాబాదులో రాజీవ్ గృహకల్ప కోసం హౌసింగ్ బోర్డు ద్వారా డబ్బు వసూలు చేశారా అని అడిగారు.డబ్బు కలెక్ట్ చేసింది హౌసింగ్ బోర్డు ద్వారా కాదు జిల్లా కలెక్టర్ ద్వారా అని ఇంతకుముందే చెప్పాను. కాని హౌసింగ్ బోర్డే కన్‌స్ట్రక్షన్ చేయబోతుందని మనవి చేస్తున్నాను. దీనిలో మొత్తం దరఖాస్తులు హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలలో కలిపి 1,03,046. ఒక్కొక్కరి దగ్గర వెయ్యి రూపాయల చొప్పున వసూలు చేయడం జరిగింది. ఇందులో అర్హత లేనివారు 2,131 మంది. అందులో ఇనీషియల్ డిపాజిట్ వాపసు తీసుకున్నవారు 12,864 మంది. ఇందులో రంగారెడ్డి జిల్లాలో 3,468 మంది, హైదరాబాదులో 9,458 మంది ఉన్నారు. ఒకవేళ అర్హత ఉండి వెయ్యి రూపాయలు వాపసు తీసుకోకుండా ఉన్నవారు రంగారెడ్డి, హైదరాబాదు జిల్లాలలో మిగిలి పోయిన దరఖాస్తులు 88,051. అందులో లబ్దిదారుని వాటా రు.8,250 కట్టినవారు మాత్రం 35,385 మంది. వారిలో రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన వారు 28,752 మంది, హైదరాబాదు జిల్లాకు సంబంధించిన వారు 6,633 మంది. అందులో ఇప్పటికే రాజీవ్ గృహకల్ప క్రింద హేండోవర్ చేసినవి అన్నీ కలిపి మొత్తం 12,062. వీటిలో రంగారెడ్డి జిల్లాలో 11,102. హైదరాబాదు జిల్లాలో 960. అదేవిధంగా ఈ రోజు వరకు కంప్లీట్ అయినా వాటర్, లేకపోతే కరెంట్ లేకుండా ఉన్నవి 13,685. వీటిలో 13,012 రంగారెడ్డి జిల్లాలో కేటాయించడం జరిగింది. 673 హైదరాబాదులో కేటాయించడం జరిగింది. ఇవే కాకుండా టోటల్‌గా 25,747 అప్లికేషన్లకు సంబంధించి మేం రాజీవ్ గృహకల్ప ద్వారా కట్టడం జరిగింది. వాంబే పథకం క్రింద 1450 మందికి కట్టించడం జరిగింది. రాజీవ్ గృహకల్ప ఇంతకుముందు ఉంది. కాని ఇప్పుడు పూర్తిగా అప్లికేషన్స్ తీసుకున్న

తరువాత  కొన్ని అప్లికేషన్స్‌కు సంబంధించి తిరిగి డబ్బులొచ్చాయి కాబట్టి వాటిని మేం వాంబే క్రింద ఇవ్వడం జరిగింది. అదేవిధంగా జెఎన్ఎన్‌యుఆర్ఎమ్ క్రింద వాంబేకి కేటాయించిన తరువాత వాంబే పథకం క్రింద 1450 మందికి రంగారెడ్డి జిల్లలో కేటాయించడం జరిగింది. అదేవిధంగా జెఎన్ఎన్ఆర్‌యుఎమ్ క్రింద 8,188 మందికి కేటాయించడం జరుగుతోంది. అందులో 3,188 మందికి రంగారెడ్డి జిల్లాలోనూ, ఐదు వేల మందికి హైదరాబాదు జిల్లలోనూ కేటాయించబడుతుంది. మొత్తం 38,385 మందికి డిసెంబర్‌లో తప్పకుండా అందించబోతున్నామని తెలియజేస్తున్నాను. అదేవిధంగా అక్బరుద్దీన్ ఒవైసి గారు  గ్రేటర్ హైదరాబాదు పరిధిలోని ఇళ్లు హౌసింగ్ బోర్డు వారు కడుతున్నారా లేక జిహెచ్ఎమ్‌సి వారు కడుతున్నారా అని అడిగారు. పేద ప్రజలకు ఎపిహెచ్‌బిద్వారా కొన్ని ఇళ్లు, రాజీవ్ గృహకల్ప క్రింద కొన్ని ఇళ్లు కట్టాము. అదేవిధంగా ఇప్పటికే ఇంకా కొన్ని ఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో తయారవుతున్నాయి. జిహెచ్ఎమ్‌సి ద్వారా జెఎన్ఎన్‌యుఆర్ఎమ్ క్రింద కూడా పేద, బడుగు, బలహీన, అట్టడుగు ప్రజల కోసం కట్టడం జరుగుతున్నది. గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు రాజీవ్ స్వగృహ గురించి అడిగారు. రాజీవ్ గృహకల్ప వేరు. రాజీవ్ స్వగృహ వేరు. వాటి మధ్య చాలా తేడా ఉంది. రాజీవ్ స్వగృహ అనేది అల్పాదాయ వర్గాలకంటే పైన ఉన్న మధ్యతరగతి లేదా ఎగువ తరగతి వాళ్లకు వర్తిస్తుంది. రాజీవ్ గృహకల్ప అనేది అల్పాదాయ వర్గాల వారికి వర్తిస్తుంది. ఈ ప్రశ్న రాజీవ్ గృహకల్పకు సంబంధించినది కాబట్టి వాటికి సంబంధించిన డీటెయిల్స్ ప్రస్తుతం నా దగ్గర లేవు కాబట్టి వారు కోరిన వివరాలకు సంబంధించి ఏమైనా సమాచారం కావాలంటే ఆ వివరాలు నాకు పంపిస్తే వాటికి సమాధానం పంపించడం జరుగుతుంది.

శ్రీ జి.కిషన్ రెడ్డిః ఇంటింటా ఇందిరమ్మ పథకం గురించి చెప్పలేదు అధ్యక్షా ......

శ్రీ సి. శిల్పా మోహన్ రెడ్డిః  గ్రేటర్ హైదరాబాదు పరిధిలో ఇందిరమ్మ పథకం క్రింద ఇళ్లు నిర్మించడం లేదు. గ్రేటర్ హైదరాబాదు పరిధి తరువాతనే ఇందిరమ్మ పథకం వర్తిస్తుంది. ఈ పథకంక్రింద ఈ రోజు వరకు రంగారెడ్డి జిల్లాలో వచ్చిన అప్లికేషన్స్‌లో 1,85,014 ఇళ్లు శాంక్షన్ చేయడం జరిగింది. ఇక శ్రీమతి లాజరస్ గారు మరియు రత్నం గారు అడిగిన వాటికి సంబంధించి తప్పనిసరిగా నాకు తగిన ప్రతిపాదనలు పంపితే వాటిని పరిశీలించి తగు నిర్ణయం తీసుకోవటం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఇక మహేందర్ రెడ్డి గారు రాజీవ్ గృహకల్ప క్రింద తాండూర్‌లో కట్టిన ఇళ్లకు డబ్బివ్వలేదని అన్నారు. అది గ్రేటర్ హైదరాబాదు పరిధి క్రిందికి వస్తుంది కాబట్టి వాటికి సంబంధించిన వివరాలను నాకు పంపిస్తే తగిన సమాధానం తెలియజేయగలను.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

MR. SPEAKER : We are going to move the demand to-day. The question is over.

( తనకు ప్రొటెస్ట్ చేయడానికి అనుమతించాలన్న శ్రీ జి.కిషన్ రెడ్డి గారి అభ్యర్థన మేరకు గౌరవ సభాపతి అనుమతించారు)

ఉ.9.40

శ్రీ జి. కిషన్ రెడ్డి ః సార్, ఒక మంత్రిగారు సభను తప్పుదోవ పట్టిస్తుంటే ఆ విషయం మీకు చెప్పాలి కదా సార్ మేము . ఇంటింట ఇందిరమ్మ పథకాన్ని హైదరాబాదులో తీసుకోలేదని చెప్పారు. ఈరోజు మీ సమక్షంలో సభలో ఛాలెంజ్ వేస్తున్నాను సార్. ఇది కరపత్రం సార్(తన చేతిలో వున్న ఒక ప్రతిని చూపిస్తూ) .

జిల్లా కలెక్టర్, జిహెచ్‌యంసి అధికారులు ఇంటింటికీ ఈ కరపత్రాలు పంపి 4.80 లక్షల మంది దగ్గర ఇంటింట ఇందిరమ్మ పథకం అమలు కోసం దరఖాస్తులు తీసుకున్నారా లేదా? తీసుకుంటే ఆ ఇళ్లు ఎందుకు ఇవ్వలేదు? సార్ నేను ప్రొటెస్ట్ చేస్తున్నాను. సార్, ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే హైదరాబాదులో పేదవారికి ఇళ్ల పట్టాలు ఇవ్వడం బ్యాన్ చేశారు. హైదరాబాదు రెవెన్యూ డిస్ట్రిక్ట్‌లో రాజీవ్ గృహకల్ప క్రింద 53 వేల మంది నుండి దరఖాస్తులు తీసుకున్నారు. ఇప్పుడు మంత్రిగారు చెప్పిన దాని ప్రకారం మా జిల్లాకు ఇచ్చింది చాలా తక్కువ . 53 వేల ధరఖాస్తులు తీసుకుని కేవలం 960 ఇళ్లు మాత్రమే ఇచ్చారు. రాజీవ్ స్వగృహ కూడా అలానే వుంది. ఇంటింట ఇందిరమ్మ పథకం క్రింద దరఖాస్తులు తీసుకోలేదని వీళ్లు అంటున్నారు. ఇందిరమ్మ ఫోటో వేసి కరపత్రాలు పంచారు. సార్, వీళ్లు హైదరాబాదులో ఇందిరమ్మ, రాజీవ్ గాంధీల పేర్లను బద్‌నామ్ చేస్తున్నారు. పేరు పెట్టి పథకాలను నీరుగార్చి, హైదరాబాదులో మురికివాడల్లో నివశించే పేద ప్రజలకు ఇళ్లు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం మోసం చేస్తున్నందుకు, ఈ ప్రభుత్వం డబ్బులు తీసుకుని ఇళ్లు ఇవ్వనందుకు భారతీయ జనతాపార్టీ తరపున మా తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాం .

(భారతీయ జనతా పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.)

جناب اکبرالدین اویسی: محترم اسپیکر صاحب! منسٹر صاحب نے جو جواب دیا ہے، وہ بالکل اطمینان بخش نہیں ہے۔ انہوں نے سراسر غلط کہا اور سراسر ایوان کو گمراہ کیا، یہ کہتے ہوئے کہ اندراما اسکیم کے تحت درخواستیں نہیں لی گئیں، جبکہ ہزاروں کی تعداد میں اندراما اسکیم کے تحت درخواستیں لی گئیں، گھروں میں جا کران کے فوٹوز لئے گئے، درخواستیں لی گئیں، راجیوگروہا کلپا کے تحت فی کس 7,500/- روپئے لئے گئے، لیکن اس کے باوجود بھی ان کو گھر نہیں دئے گئے۔ آج منسٹر صاحب صحیح جواب نہیں دے رہے ہیں، جبکہ غریب آدمی ہنوز بے گھر ہے۔ ہم اس ایوان میں مسلسل یہ بات کہتے آرہے ہیں کہ نہ صرف حیدرآباد میں بلکہ پوری ریاست میں مسلمانوں کے ساتھ نا انصافی کی گئی ہے، تیقن دینے کے باوجود بھی ان کو گھر نہیں دئے گئے، بلکہ صرف دھوکہ دیا گیا ہے۔ حکومت کے پاس لوگوں کا پیسہ رکھا ہوا ہے، لیکن وہ بھی واپس نہیں دیا جا رہا ہے۔ آج میں منسٹر صاحب سے پوچھنا چاہتا ہوں کہ آپ نے اتنی نشان دہی کی ہے، اتنی درخواستیں آئی ہیں---

SRI AKBARUDDIN OWAISI: The main reason is that they are not successful and not implemented.. There is no coordination between the Housing Board, GHMC and the Revenue Department. Let the Collector be put responsible for implementation of these schemes. Why not this? I would like to ask the Hon'ble Minister , according to the applications received, what is the extent of land required to give the houses to all the applicants.

MR. SPEAKER: First we are moving the demands on Housing, to-day. When you are discussing on the demand, you can ask

جناب اکبرالدین اویسی: جناب اسپیکر صاحب ! میں احتجاج کرتے ہوئے یہ کہنا چاہتا ہوں کہ حکومت لوگوں کو سنہرے خواب دکھا رہی ہے اور دھوکہ دے رہی ہے، اور بالخصوص مسلمانوں کو ان کا حق نہیں دیا جا رہا ہے۔ غریبوں کو گھر دینے کے بارے میں جتنے وعدے کئے جا رہے ہیں، ان میں سے ایک بھی وعدہ پورا نہیں کیا جا رہا ہے۔ ہم اس بات پر احتجاج کرتے ہیں کہ شہر حیدرآباد میں مسلمانوں کو ایک بھی گھر نہیں دیا گیا۔ میں پوچھنا چاہتا ہوں کہ آخر آپ غریب مسلمانوں کو گھر دیں گے یا نہیں؟ اگر دیں گے، تو کب دیں گے؟ لیکن اس بارے میں بھی کوئی جواب نہیں دیا گیا۔ شہر حیدرآباد کے مسلمانوں کے ساتھ جو لاپرواہی اور ناانصافی کی جا رہی ہے، اس پر میری پارٹی شدید احتجاج کرتی ہے اور اس ایوان سے واک آوٹ کرتی ہے۔

శ్రీ సి. శిల్పా మోహన్ రెడ్డి ః అధ్యక్షా, కిషన్‌రెడ్డిగారు, ఇతరులు మాట్లాడుతూ ఏదో వాకౌట్ చేయడానికి ప్రొటెస్టు చేయాలని ప్రయత్నించడం చాలా తప్పు. రాజీవ్ గృహకల్ప క్రింద హైదరాబాదు జిల్లాలో 53 వేల దరఖాస్తులు తీసుకున్నారని కిషన్‌రెడ్డిగారు చెప్పారు. కానీ మేము ఉన్నది ఉన్నట్లుగా చెబుతున్నాం, 1,03,046 దరఖాస్తులు తీసుకున్నామని చెప్పాం . అందులో తాము కట్టిన వెయ్యి రూపాయలు వాపసు తీసుకున్న వాళ్లు పోతే 88051 మంది మాత్రమే మిగిలారు. అందులో ఎవరైతే రూ. 8500 బెనిఫీషియరీ కంట్రిబ్యూషన్ చెల్లించారో వారికి మాత్రమే అర్హత వుందని చెప్పాం . ఆవిధంగా కట్టిన వారందరికీ రాజీవ్ గృ హకల్ప, జెయన్‌యన్‌యుఆర్‌యం లేదా వాంబే క్రింద 35385 ఇళ్లు ఇస్తున్న విషయాన్ని, వివిధ దశలలో ఎక్కడెక్కడ ఇస్తున్నామో వివరాలు తెలియజేస్తాను. మలిదేవరపల్లి–రాజేంద్రనగర్ మండలంలో 544 ఇళ్లు, కుంట్లూరు–హయత్ నగర్ మండలంలో 800 ఇళ్లు, అన్నోజీగూడ–ఘట్‌కేసర్ మండలంలో 2516 ఇళ్లు, లక్ష్మీగూడ–రాజేంద్రనగర్ మండలంలో 1088, అల్మాస్‌గూడ–సరూర్‌నగర్ మండలంలో 1056 ఇళ్లు, ఆమోజ్‌గూడ–కీసర మండలంలో 4512 ఇళ్లు, నిజాంపేట–కుత్బుల్లాపూర్ మండలంలో 3296 ఇళ్లు, కుత్బుల్లాపూర్ గ్రామం–కుత్బుల్లాపూర్ మండలంలో 1779 ఇళ్లు, కౌకూరు–మల్కాజిగిరి మండలంలో 1824 ఇళ్లు, చందానగర్–శేరిలింగంపల్లి మండలంలో 2624 ఇళ్లు, సూరారం–కుత్బుల్లాపూర్ మండలంలో 4288 ఇళ్లు, తొర్రూర్–హయత్‌నగర్ మండలంలో 1125 ఇళ్లు - మొత్తం 25747 ఇళ్లు రాజీవ్ గృహకల్ప ద్వారా, అదే విధంగా 8188 ఇళ్లు జెయన్‌యన్‌యుఆర్‌యం క్రింద 22 గ్రామాలలో ఇవ్వడం జరుగుతోంది. రెండు గ్రామాలలో 1450 ఇళ్లు వ్యాంబే క్రింద ఇవ్వడం జరుగుతోంది. కిషన్‌రెడ్డిగారు మరొక విషయం తెలియజేశారు. అక్బరుద్దీన్‌గారు మాట్లాడుతూ హైదరాబాదులో చాలా అప్లికేషన్స్ పెండింగులో వున్నాయన్నారు. బెనిఫీషియరీ కంట్రిబ్యూషన్ వెయ్యి రూపాయలు తప్ప రూ. 8250 లు మిగతా వాళ్లు కట్టలేదు కాబట్టి వాళ్లకు ఇవ్వలేదు. అలాంటి వాళ్లు రూ. 8250 లు కట్టదలుచుకుంటే వారికి జెయన్‌యన్‌యుఆర్‌యం క్రింద ఇవ్వడానికి మన ప్రియతమ నాయకుడు డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డిగారి ఆధ్వర్యంలో చాలా పెద్ద ఎత్తున హైదరాబాదులో ఇళ్లు కడుతున్నాం . ఇప్పటికే అప్లికేషన్స్ ఇచ్చినవారు మిగతా బెనిఫీషియరీ ఎమౌంట్ కట్టగలిగితే తప్పకుండా వారికి ఇళ్లు కట్టించి ఇస్తామని మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు ః సార్, ప్రొటెస్ట్ చేస్తున్నాం .

మిస్టర్ స్పీకర్ : ఒకసారి మంత్రిగారు సమాధానం పూర్తి చేసిన తర్వాత మళ్లీ మీరు ప్రొటెస్ట్ తెలుపుతామంటే it is not a correct practice. Already two Members registered their protest and staged a walk out . You should have asked before the Minister gives his reply. మినిష్టర్‌గారు వివరించిన తర్వాత మళ్లీ మీరిప్పుడు ప్రొటెస్ట్ అంటే everything will be deviated.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు : సార్, మేము కంటిన్యుయస్‌గా అడుగుతూనే వున్నాం, మీరే మావైపు చూడలేదు. సార్, గ్రేటర్ హైదరాబాదులో దాదాపు 80 లక్షల మంది వరకున్నారు. అందులో కనీసం ఇళ్లు కూడా కట్టుకోలేని పేదవాళ్లు లక్షల మంది వున్నారు. దాదాపు ఐదు లక్షల మంది ఇందిరమ్మ గృహాల కోసం అప్లికేషన్స్ పెట్టిన వారున్నారని చెప్పారు. రాజీవ్ గృహకల్ప క్రింద 1.03 లక్షల మంది, అలాగే రాజీవ్ స్వగృహ క్రింద కూడా దరఖాస్తు చేసుకున్న వారున్నారు. దాదాపు పది లక్షల మందికి గ్రేటర్ హైదరాబాదులో ఇళ్ల అవసరం వుంది. అయినప్పటికీ ప్రభుత్వం వ్యాంబే, జెయన్‌యన్‌యుఆర్‌యం, రాజీవ్ గృహకల్ప ల క్రింద 33 వేల ఇళ్లు మాత్రమే ఇస్తున్నామన్నారు. మిగతా వారికి సంబంధించి ఫోటోలు, దరఖాస్తులు తీసుకున్నారు. రాజీవ్ గృహకల్ప క్రింద వెయ్యి రూపాయలు, అదే విధంగా రూ. 10 వేలు డిపాజిట్ క్రింద కట్టించుకున్నారు. అటువంటి వాళ్లను పట్టించుకోవడం లేదు, కనీసం గ్రేటర్ హైదరాబాదు పరిధిలో ఇళ్ల స్థలాలు కూడా ఇవ్వలేదు. గ్రేటర్ హైదరాబాదు పరిధిలో వున్న ప్రభుత్వ భూములను కోటీశ్వరులకు అమ్ముకోవడం, రియల్ ఎస్టేట్ వాళ్లకు అమ్ముతూ పేద వాళ్లను నిర్లక్ష్యం చేయడం, పేదవారిని ఏమాత్రం పట్టించుకోకుండా , పేదవాళ్లకు ఇళ్లు కట్టించాలనే ఉద్దేశ్యం ఏమాత్రం లేకుండా పోవడం, కోటీశ్వరులతో లాలూచీ పడి వాళ్ల దగ్గర కోట్ల రూపాయల ముడుపులు తీసుకుని ,వారికి వందల ఎకరాలు ధారాదత్తం చేస్తూ, పేద వాళ్లను నిర్లక్ష్యం చేస్తున్నందుకు నిరసనగా మా తెలుగుదేశం పార్టీ తరపున నిరసన వ్యక్తం చేస్తూ సభ నుండి వాకౌట్ చేస్తున్నాం .

( తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. )

శ్రీ జి. మల్లేష్ (బెల్లంపల్లి): అధ్యక్షా, గ్రేటర్ హైదరాబాదులో పేదలకు ఇళ్లిచ్చే విషయానికి సంబంధించి మంత్రిగారు ఏదైతే సమాధానం ఇచ్చారో అది సత్యదూరం . ఇళ్ల నిర్మాణం పూర్తయినా గ్రేటర్ హైదరాబాదుకు త్వరలో ఎలక్షన్స్ జరుగుతున్నాయి కాబట్టి మేము ఇప్పుడు ఇళ్లు ఎలాట్ చేయమని చెప్పారు. సరే, ఏదేమైనప్పటికీ అది సత్యదూరమైంది కాబట్టి దానికి ప్రొటెస్ట్ చేస్తూ కూర్చుంటున్నాం .

డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఏదో ఒక విధంగా హీట్ జనరేట్ చేయాలనే ప్రయత్నం ప్రతిపక్షాలలో కనబడుతోంది. మరీ ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాదు ఎలక్షన్స్ దగ్గరకొచ్చాయి కాబట్టి ఎంత ఎక్కువగా హీట్ జనరేట్ చేస్తే అంత ఎక్కువ పొలిటికల్ అడ్వాంటేజ్ వుంటుందని వారి ఉద్దేశ్యం . ఏదో ఒక విధంగా హీట్ జనరేట్ చేసే కార్యక్రమం పాపం కిషన్‌రెడ్డిగారు మొదలుపెట్టారు. మాటిమాటికి మోసం, మోసం అంటున్నారు ఆయన . ప్రభుత్వం మోసం చేసిందనే మాట ఆయన మాట్లాడితే, యంఐయం పార్టీకి చెందిన సభ్యుడు ధోఖా అని అన్నారు.

ఉ. 9.50

కిషన్ రెడ్డి గారు మాట్లాడుతూ తెలుగులో మోసం అన్నాడు. అక్బరుద్దీన్ ఒవైసీ ఉర్దూలో ''ధోకా'' అన్నాడు. వీళ్లిద్దరూ అన్న తరువాత మేము వెనకాల పడతామా అని గాలి ముద్దుకృష్ణమనాయుడు మొదలు

పెట్టాడు. ప్రభుత్వ స్థలాలు అమ్ముకోవడం, కోట్ల రూపాయలు దండుకోవడం, తినడం మొదలైనవి అన్నారు. ఐదు సంవత్సరాలు మేము అధికారంలో ఉన్నాము. అంతకుముందు 9 సంవత్సరాలు బిజెపితో కలిసి చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు నాకు తెలిసి వెయ్యి ఇళ్లు కూడా కట్టిన దాఖలాలు లేవు. ప్రభుత్వ స్థలాలు అమ్మే కార్యక్రమం మొదలు పెట్టింది ఎవరు? 1995లో చంద్రబాబు వెన్నుపోటు పూర్తి అయిన తరువాత మొదటి ప్రభుత్వ ఉత్తరువు ఇచ్చిన ముఖ్యమంత్రి ఆయనే. అమ్మే కార్యక్రమం బాగా జరగడం లేదని 2002వ సంవత్సరంలో రెండవ జి.ఒ. ఇచ్చినప్పుడు కూడా చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నాడు. ప్రభుత్వ స్థలాలు అమ్మాడు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వెయ్యి ఇళ్లు కూడా కట్టలేదు. ఇంటింటా ఇందిరమ్మ పేరుతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ వారు ఒక సర్వే చేశారు. ఆ సర్వే ప్రకారం మూడు లక్షల పదహారు వేల మంది ఉన్నారు. ముందుగా గుడిసెలలో ఉన్న వారికి, రోడ్ బౌండరీస్‌లో ఉన్న వారికి, ఎంక్రోచ్‌మెంట్‌లో ఉన్న వారికి , అబ్జక్షనబుల్ కేసులలో ఉన్న వారికి, నాలాల వద్ద ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. అటువంటి వారిని లక్షమందిని గుర్తించడం జరిగింది. రాజీవ్‌గాంధీ గృహకల్ప క్రింద, జెఎన్ఎన్‌యుఆర్ఎమ్ క్రింద, వాంబే క్రింద మొత్తం 1.28 లక్షల ఇళ్లు టేకప్ చేశాము. ఇప్పటికి కొన్ని స్కీములలో 40 వేల ఇళ్లు పూర్తి చేశాము. వాటిలో ఆక్యుపేషన్‌కు వచ్చారు. మేము రాజీవ్ గృహకల్పలో అప్లికేషన్స్ కాల్ఫర్ చేసినప్పుడు 80 వేల నుండి 90 వేల మంది అప్లై చేశారు. అది ఒక స్కీము. కొంత కంట్రిబ్యూషన్ బెనిఫిషియరీ పెట్టుకోవాలి. కొంతమంది బెనిఫిషియర్స్‌కు బ్యాంకు లోన్ ఇవ్వక పోవడం వల్ల కొన్ని ప్రాబ్లమ్స్ వచ్చాయి. అల్టిమేట్‌గా 35 వేలమంది మాత్రమే కన్‌స్ట్రక్షన్‌కు తీసుకోవడం జరిగింది. అందులో 18 వేలు పూర్తయ్యాయి. మిగిలినవి కన్‌స్ట్రక్షన్ జరుగుతున్నాయి. మొత్తం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 20లక్షల కుటుంబాల వారు ఉన్నా, వారిలో ఇళ్లు లేని వారు మూడు లక్షల పదహారు వేల మంది ఉన్నారు. వారిలో అబ్జక్షనబుల్ కేసులలో, ఎంక్రోచ్‌మెంట్స్, గుడిసెలలో ఉన్నవారు లక్ష మంది ఉంటే వారికి ఇళ్లు కట్టే ఏర్పాటు చేస్తున్నాము. మిగిలిన వారికి రెండు లేదా మూడు సంవత్సరాలలో పూర్తి చేసే కార్యక్రమం చేస్తాము. ఇళ్లు నిర్మించే కార్యక్రమం చాలా పెద్దయెత్తున జరుగుతుంది. ఈరోజు మరల ఆంధ్రప్రదేశ్‌లో ఇళ్ల నిర్మాణం అనే కార్యక్రమంపై చర్చ కూడా ఉంది. శాచురేషన్ అనే మోడ్‌లో అవసరం ఉన్న వారందరికీ పార్టీలు అనే తేడాలు చూడకుండా మేము ప్రయత్నం చేస్తున్నాము. గడచిన ఐదు సంవత్సరాలలో 40 వేల ఇళ్లు పూర్తి చేశాము కదా. ఆ మాట చెప్పకుండా ఎంతసేపూ మోసం, దండుకుంటున్నారు, స్థలాలు అమ్ముకుంటున్నారు అని అంటున్నారు. అసలు అదేమి భాష అధ్యక్షా? దానికి మేము జవాబు చెబితే తప్పంటారు. అపోజిషన్ పార్టీ కన్‌స్ట్రక్టివ్‌గా క్రిటిసైజ్ చేస్తే బాగుంటుందని, అపోజిషన్ పార్టీ వారికి తెలియ చేస్తున్నాను. వారు లోపల కూర్చుని వింటూ ఉంటారు.

## పురపాలక సంఘాలలో సిబ్బంది నియామకం

ప్రశ్న నెం.50(74)

శ్రీ వై.వెంకటేశ్వర రెడ్డి(సత్తెనపల్లి) – గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ. రాష్ట్రంలోని మున్సిపాలిటీలలో సిబ్బంది రిక్రూట్‌మెంట్ జరగడం లేదన్న విషయం వాస్తవమేనా?

ఆ. సిబ్బంది కొరత కారణంగా మున్సిపాలిటీలలో పరిపాలన సక్రమంగా జరగడం లేదన్న విషయం, అర్హత లేని వ్యక్తులు కమీషనర్లుగా, ఇంజనీర్లుగా కొనసాగుతున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రిగారు (శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి):**

అ. అవునండీ.

ఆ. అవునండీ, మున్సిపల్ కమీషనర్ల కొరత కారణంగా, సర్దుబాటు అంతరాన్ని తొలగించే చర్యగా మున్సిపాలిటీలలో పరిపాలనను సజావుగా నిర్వహించడానికి, ఎపిఎంఎ సర్వీసు నియమావళి క్రింద నిర్ణయించిన విధంగా ఫీడర్ కేటగిరీల నుండి కొంతమంది సభ్యులను తీసుకొని తాత్కాలికంగా మున్సిపల్ కమీషనర్లుగా నియమించడమయింది. అర్హత లేని వ్యక్తి ఎవరూ పట్టణ స్థానిక సంస్థలలో ఇంజనీరుగా పని చేయడం లేదు.

ఇ. మున్సిపల్ కమీషనర్ గ్రేడ్ ||, గ్రేడ్ ||| విషయంలో అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయడం ద్వారాను, శాఖాపరమైన పదోన్నతి కమిటీని సమావేశపరచడం ద్వారాను పదోన్నతి కోటాకు ఉద్దేశించిన ఖాళీలను భర్తీ చేయడం కోసం చర్యను ప్రారంభించడమయింది. పదోన్నతిపై రెగ్యులరు మున్సిపల్ కమీషనర్లతో ఖాళీలను భర్తీ చేయడమవుతుంది. మున్సిపల్ కమీషనర్ Grade - ||, Grade - ||| విషయంలో నేరు నియామకం కోసం ప్రత్యేకించిన ఖాళీలకు సంబంధించి తగు అభ్యర్థులను ఎంపిక చేయడం కోసం ఇప్పటికి ఎపిపిఎస్‌సికి నోటిఫై చేయడమయింది.

శ్రీ వై. వెంకటేశ్వర రెడ్డిః అధ్యక్షా, దాదాపుగా 16 సంవత్సరాలుగా మున్సిపాలిటీలో రిక్రూట్‌మెంట్ లేకపోవడం వల్ల, బ్యాన్ ఉండడం వల్ల మున్సిపాలిటీలలో స్టాఫ్ లేకపోవడం వల్ల గత ఐదు సంవత్సరాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చిన అధిక నిధులను ఖర్చు చేయడంలో లోపాలు జరిగాయి. మున్సిపాలిటీలలో 16 సంవత్సరాల నుండి రిటైర్‌మెంట్ అయిన వారి స్థానంలో ఉన్న ఖాళీలను నింపలేదు. ఆ రోజు రికార్డ్ అసిస్టెంట్‌గా, జూనియర్ అసిస్టెంట్‌గా ఉన్నవారు, ఇప్పుడు సెకండ్, థర్డ్ గ్రేడ్ మున్సిపాలిటీలలో కమీషనర్‌లుగా ఉన్నారు. ఆ రోజు వర్క్ ఇన్‌స్పెక్టర్లుగా ఉన్నవారు ఈ రోజు ఎ.ఇ.లుగా, డి.ఇ.లుగా ఉండడం వల్ల మున్సిపాలిటీలలో పాలనా వ్యవస్థ దెబ్బతింటుంది.

ఉ.10.00

దీనివలన ప్రధానంగా గ్రేడ్-3 మున్సిపాలిటీలలో జనాభా ఎక్కువగా ఉన్నా కూడా మంజూరైన పోస్టులు చాలా తక్కువగా ఉన్నాయి. గ్రేడ్-2 మున్సిపాలిటీలలో కూడా సిబ్బంది తక్కువగా ఉండడం వలన ఎన్ని గ్రాంటులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనుంచి తీసుకొచ్చినా కూడా సరైన అజమాయిషీ లేకపోవడంవలన సరిగా ఉపయోగంలోకి రావడంలేదు. మునిసిపాలిటీల సిబ్బందికి కూడా ప్రభుత్వ ట్రెజరీలనుంచి ఇపుడు జీతాలిస్తున్నారు. మిగిలిన మున్సిపాలిటీలలో కూడా జనాభాను బేస్ చేసుకొని పోస్టులను మంజూరు చేయాలని కోరుతున్నాను. సత్తెనపల్లి మున్సిపాలిటీలో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ లేడు, శానిటేషన్ సూపర్‌వైజర్ కూడా ఒకరే ఉన్నారు. అదే జిల్లాలో ఉన్న ఇతర మున్సిపాలిటీలలో సత్తెనపల్లి మున్సిపాలిటీలో కంటె తక్కువ జనాభా మరియు ఆదాయం ఉన్నా కూడా మూడు, నాలుగు శానిటరీ ఇన్‌స్పెక్టర్ పోస్టులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రెండు అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టులున్నాయి. కానీ సత్తెనపల్లి మున్సిపాలిటీలో ఒకే ఒక అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టు ఉండడంవలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనుంచి వచ్చే నిధులను సక్రమంగా ఉపయోగించుకోవడంలేదు. కావున మంత్రిగారు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న జనాభాను ఆధారం చేసికొని

వాటిని తొందరలోనే భర్తీ చేయాలని కోరుతున్నాను. అలాగే 93 మంది ఎన్ఎమ్ఆర్ పోస్టులలో గత అయిదు సంవత్సరాలనుంచి పనిచేస్తున్నందున వారిని.........

(మైక్ కట్ చేయబడింది)

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు వెంకటేశ్వరరెడ్డిగారు చెప్పినట్లుగా నియామకాలమీద 1991 నుంచి నిషేధం ఉన్నది. అందువలన రిటైరవుతున్న ఉద్యోగుల ఖాళీలను అప్పటినుంచి భర్తీ చేయకపోవడంవలన ఎక్కువ ఖాళీలు ఏర్పడిన మాట వాస్తవం. అయితే ఈ విఘాతాలన్నింటిని ఎప్పటికప్పుడు పరిపాలనాపరమైన ఇబ్బందులు లేకుండా చేసుకోవడానికి ఫీడర్ కేటగిరీలోని కింది స్థాయి అధికారులకు హైయర్ గ్రేడ్ మున్సిపల్ కమీషనర్ పోస్టులలో కూడా నియమించి పరిపాలనాపరమైన ఎటువంటి విఘాతం లేకుండా చేయడం జరుగుతోంది. గ్రేడ్-2, గ్రేడ్-3 పోస్టులకు సంబంధించిన ఖాళీల గురించి గౌరవసభ్యులు అడిగారు. ఇప్పటివరకు ఉన్న సమాచారం ప్రకారం మున్సిపల్ కమీషనర్ గ్రేడ్-2 పోస్టులు 25 ఖాళీ ఉండగా, అందులో 12 ఖాళీలు డైరెక్ట్ రిక్రూట్మెంట్కోసం కేటాయించడం జరిగింది. ఆ ఖాళీల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్కు నోటిఫై చేశాం . ఆ పోస్టుల భర్తీకి సర్వీస్ కమీషన్ ఎంపిక చేసిన వెంటనే ఫిలప్ చేయడం జరుగుతుంది. మిగిలిన 13 ఖాళీలను ప్రమోషన్ కోటా కింద భర్తీ చేయడానికి డిపార్ట్మెంటల్ ప్రమోషన్ కమిటీని ఏర్పాటుచేయడం జరిగింది. గ్రేడ్-3 మున్సిపల్ కమీషనర్ల పోస్టులు 17 ఖాళీలుండడంతో వాటి భర్తీకి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్కు భర్తీ చేయడం గురించి నోటిఫై చేయడం జరిగింది. సత్తెనపల్లి మున్సిపాలిటీలో ఖాళీల గురించి గౌరవసభ్యులు అడిగారు. బిల్ కలెక్టర్, హెల్త్ అసిస్టెంట్, టైపిస్టు ఒక్కొక్క పోస్టు ఖాళీగా ఉన్నాయి. ఆ మూడు ఖాళీలను త్వరలో భర్తీ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

## ఏరియా ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సదుపాయాలు

ప్రశ్న నెం.75(400)

సర్వశ్రీ ఎస్.వేణుగోపాలచారి, కె.దయాకర్రెడ్డి (మక్తల్), పి.వెంకటేష్(రాజనగరం), చిన్నం రామకోటయ్య (నూజివీడు), దేవినేని ఉమామహేశ్వరరావు - గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈకింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని ఏరియా ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తగినన్ని సదుపాయాలు లేని విషయం వాస్తవమేనా;

ఆ) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పడకల సంఖ్య దామాషాలో నిధులను విడుదల చేయని విషయం వాస్తవమేనా;

ఇ) పడకలను మంజూరు ఇచ్చినప్పటికీ నిధుల కొరతవల్ల కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పడకలను సమకూర్చని విషయం కూడా వాస్తవమేనా;

ఈ) ఏరియా ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిని పెంచడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ దానం నాగేందర్) :**

అ) లేదండీ.

ఆ) అవునండీ.

ఇ) లేదండీ.

ఈ) ఇప్పటికే ఆమోదించిన ప్రమాణాల ప్రకారం, స్థానిక ప్రాంత జనాభా పెరుగుదల, స్థానిక ఎంఎల్ఏలు/ఎంపీలు, ప్రజా ప్రతినిధుల విజ్ఞాపనలపై ఆధారపడి, ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఆసుపత్రుల స్థాయిని పెంచుతున్నది. స్థాయిలను పెంచడానికి, ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్తు తదుపరి నియంత్రణ నిమిత్తం ఆరోగ్య శాఖ డైరెక్టర్ నియంత్రణ కింద ఉన్న 171 ఆసుపత్రులను ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్తు పరిపాలనా నియంత్రణ కిందకు బదిలీ చేయడానికి కూడా ప్రభుత్వం 12.9.2991 తేదీగల ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ (సి1) శాఖ ఎం .ఎస్.నెం .335 జీ.ఓ. ద్వారా ఉత్తర్వులు జారీచేసింది. ఇందులోని కొన్ని ఆసుపత్రులను 30/50 పడకలుగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లుగా స్థాయిని పెంచి, వాటిని ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్తు స్వాధీనంలోకి తీసుకున్నది.

శ్రీ ఎస్.వేణుగోపాలాచారి : అధ్యక్షా, మంత్రిగారిచ్చిన సమాధానంలో రాష్ట్రంలోని ఏరియా ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తగినన్ని సదుపాయాలు లేని విషయం వాస్తవమేనా అంటే లేదన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పడకల సంఖ్య దామాషాలో నిధులు విడుదల చేయని విషయం వాస్తవమేనా అంటే అవునండి అన్నారు. మొదటి ప్రశ్నకు లేదండీ అని, రెండోదానికి అవునండీ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పడకల మంజూరుకు నిధుల కొరత గురించి అడిగితే లేదన్నారు. మీరు ఇన్‌ఛార్జి మంత్రిగా ఉన్న ఆదిలాబాద్ జిల్లాలోని ముథోల్ నియోజకవర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పడకలు లేవు. పడకలకు మంజూరైతే ఇచ్చారు కానీ పడకలు మాత్రం లేవు. రాష్ట్రం మొత్తంమీద 842 సూపర్ స్పెషాలిటీ డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలో 1572 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలుండగా అందులో 1300 చోట్ల మాత్రమే డాక్టర్లున్నారు. మిగిలిన 281 ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు లేరు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో అనగా ఆదిలాబాద్, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలోని మీరు జిల్లా కలెక్టర్లకు అధికారాలు ఇవ్వడంవలన నాన్ ఏజెన్సీ డాక్టర్లను ఆరు ఆరోగ్య కేంద్రాలకు డెప్యుటేషన్ ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్ : డాక్టర్ల గురించి మహేశ్వరరెడ్డిగారు వేసిన ప్రశ్న కూడా ఉంది. Maheswara Reddy garu, Can I club the questions? One signatory here and one signatory there, we will give you.

శ్రీ ఎస్.వేణుగోపాలాచారి : అధ్యక్షా, 900 పైగా వైద్య సిబ్బంది పోస్టులు ఖాళీలున్నాయి. జిల్లాలవారీగా 280 సివిల్ సర్జన్ల పోస్టులు, 780 స్టాఫ్ నర్సుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గిరిజన ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పోస్టుల భర్తీకి జిల్లా కలెక్టర్లకు అధికారాలివ్వడంవలన ఒక్కొక్క డాక్టరును ఆరు, ఏడు ఆరోగ్య కేంద్రాలకు ఇన్‌ఛార్జిగా నియమిస్తున్నారు. అలా చేయడంవలన వారు విధులెలా నిర్వర్తిస్తారో ఒకసారి ఆలోచించండి. ఆరోగ్యశ్రీ పథకానికి బడ్జెట్‌లో 925 కోట్ల రూపాయలు కేటాయించారు. రోజుకు 3.5 కోట్ల రూపాయలు ఆపరేషన్లకు ఖర్చు పెట్లమని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. ఆ విషయం బడ్జెట్ కేటాయింపుల గురించి డిమాండ్లపై మాట్లాడదాం కానీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కేవలం 165 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు. 2007-08లో 165 కోట్ల రూపాయలు, 2008-09లో 190 కోట్లు

మాత్రమే బడ్జెట్‌లో పెట్టారు. జనాభా పెరుగుతున్నా బడ్జెట్ మాత్రం పెరగడంలేదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 140 రకాల మందులు ఉండాల్సి ఉండగా కేవలం పదిశాతం మందులు కూడా ఉండడంలేదు. నేను చాలా ఆసుపత్రులను సందర్శించి ఇండెంట్ బుక్ చూశాను, హెడ్ క్వార్టర్స్‌నుంచి ఇస్తున్న మందుల పుస్తకం కూడా చూశాను. ప్రతి ఆరోగ్య కేంద్రంలో 140 రకాలు మందులు ఉండాల్సి ఉండగా కనీసం పది శాతం మందులు కూడా లేవు. కావాలంటే మీరు రిపోర్టు తెప్పించుకోండి. ఉస్మానియాలో బర్నింగ్ కేసులకు అవసరమైన మందులు కూడా లేవు. 108 అంబులెన్స్ మాత్రం చప్పుడు చేసుకుంటూ వస్తుంది. రోగులను ప్రభుత్వాసుపత్రులకు తీసుకెళ్లినా కూడా ప్రభుత్వాసుపత్రుల్లో డాక్టర్లు, స్టాఫ్ నర్సులు ఉండడంలేదు. అవసరమైన మందులు కూడా ఉండడంలేదు. ప్రభుత్వాసుపత్రులే అనారోగ్యం పాలైనాయి. ఆరోగ్యశ్రీ పథకానికి 925 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించారు గానీ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఇంప్లిమెంట్ చేస్తారా? ప్రభుత్వ ఆసుపత్రులలోని స్పెషలిస్టు డాక్టర్లు ప్రైవేట్ ప్రాక్టీసు చేసుకుంటున్నారు. వారిని హైర్ చేసుకుని ప్రభుత్వ సర్వీసులో ఉపయోగించుకోవాలని నా సూచన. ఈ విషయాలపై ప్రభుత్వం సమాధానమివ్వాలి.

మిస్టర్ స్పీకర్ : ఈ ప్రశ్నతోబాటు 78(92)వ ప్రశ్నకు కూడా సమాధానమిచ్చిన తరువాత రెండింటినీ క్లబ్ చేసి సప్లిమెంటరీ ప్రశ్నలకు అవకాశమివ్వడం జరుగుతుంది.

ఉ.10.10

## ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు, సిబ్బంది కొరత

ప్రశ్న నెం. 78(92)

సర్వశ్రీ ఏ. మహేశ్వర రెడ్డి, డా.జయప్రకాష్ నారాయణ – గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విధాన పరిషత్, హాస్పిటల్ సర్వీసుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. ప్రభుత్వ ఆసుపత్రులలో తక్కువగా ఉన్న డాక్టర్లు/ పరిపాలక సిబ్బంది, నర్సుల కోసం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించడానికి గాను ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతున్నదా,

ఆ. అయితే, వాటి వివరాలు ఏమిటి?

**ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విధాన పరిషత్, హాస్పిటల్ సర్వీసుల శాఖ మంత్రి (శ్రీ డి. నాగేందర్):**

అ. అవునండీ.

ఆ. వివిధ కేటగిరీలలోని ఖాళీలను భర్తీ చేయడానికి గాను ఎప్పటికప్పుడు చర్యలను చేపట్టడం జరుగుతున్నది. 2007-08 లో 1114 సివిల్ అసిస్టెంటు సర్జన్లు, 2008-09 లో 396 సివిల్ అసిస్టెంట్ సర్జన్లను నియమించడమయింది. వీటికి తోడుగా, ఇటీవల్, 507 సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, 25 డెంటర్ అసిస్టెంటు సర్జన్లను నియమించడమయింది. కోర్టు కేసుల వల్ల 757 స్టాఫ్ నర్సుల నియామకం ఆగిపోయింది.

ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్‌కు సంబంధించి, రాష్ట్రంలోని డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్‌ను, వారి పరిధిలోని అందుబాటులోని ఖాళీ పదవులను రెగ్యులర్ అభ్యర్థుల ద్వారా భర్తీ చేసేంతవరకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన గాని, థర్డ్ పార్టీ ప్రాతిపదికన గాని, నియమించుకోవడానికి గాను అనుమతించడం జరిగింది.

వైద్య విద్య డైరెక్టరుకు సంబంధించి, డాక్టర్లను ఆకర్షించడానికి గాను నవంబరు, 2006 నుండి అన్ని ప్రభుత్వ బోధనా ఆసుపత్రులలోని బోధనా సిబ్బందికి యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషను స్కేళ్లను ప్రభుత్వం అమలుపరుస్తున్నది.

శ్రీ ఏ. మహేశ్వర రెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్న జనాభాకు డాక్టర్ల రేషియో ఎంత ఉంది, ఆ రేషియో ప్రకారం మెయింటెయిన్ చేస్తున్నారా? మన దగ్గరున్నటువంటి గిరిజన ప్రాంతాలలో ఎన్ని హాస్పిటల్స్ ఉన్నాయి, అక్కడ ఎన్ని వేకెన్సీలున్నాయి, ఉన్నటువంటి వేకెన్సీలకు ప్రత్యామ్నాయం ఏమైనా ఆలోచిస్తున్నారా? హాస్పిటల్స్‌లో సూపర్ స్పెషాలిటీ పోస్టులు భర్తీ చేస్తామని ప్రభుత్వం వెనుకంజ వేసింది. దానికి కారణాలు ఏమిటి? ప్రత్యామ్నాయం ఏమిటి? మెడిసిన్స్ కోసం బడ్జెట్ కేటాయించారు, వాటి ప్రొక్యూర్‌మెంట్‌కి ప్రొసీజర్ ఏమైనా ఉందా? ఆ మెడిసిన్స్ డంప్ చేసుకోడానికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉందా? డ్రగ్స్ వెరిఫికేషన్‌కి మీ దగ్గరున్నటువంటి ప్రాసెస్ ఏమిటి? డ్రగ్స్ ప్రొక్యూర్‌మెంట్ స్టాండర్డ్స్ గురించి ఏమి ఆలోచిస్తున్నారు? పేషెంట్లు డాక్టర్ల దగ్గరకు వెళ్లినప్పుడు వారు మందులిచ్చే పరిస్థితిలో లేరు. సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు జిల్లాల వారీగా ఎన్ని ఖాళీగా ఉన్నాయి? డాక్టర్ కోర్సు చదివించడానికి ప్రభుత్వం ఖర్చు పెడుతుంది? వారి దగ్గర బాండ్ తీసుకొని గ్రామీణ ప్రాంతాలకు పంపించే ఆలోచన ఏమైనా ఉందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ డి. నాగేందర్ : అధ్యక్షా, సివిల్ అసిస్టెంట్ సర్జన్ కేటగిరీకి సంబంధించి166 మందిని నియమించడం జరిగింది, ఇంకా 76 వేకెన్సీలున్నాయి. డిప్యూటి సివిల్ సర్జన్ కేటగిరీకి సంబంధించి 278 మిందిని నియమించడం జరిగింది ఇంకా 89 భర్తీ చేయవలసి ఉంది. అసిస్టెంట్ సివిల్ అసిస్టెంట్ సర్జన్స్‌ని 3552ని నియమించిగా, 259 పోస్టులు మాత్రమే ఖాళీగా ఉన్నాయి. డెంటల్ సర్జన్ కేటగిరీకి సంబంధించి 198 నియమించగా, 23 మందిని భర్తీ చేయవలసి వుంది. స్టాఫ్ నర్సులకు సంబంధించి 706, ల్యాబ్ టెక్నీషియన్స్ గ్రేడ్.2కి సంబంధించి 368 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇప్పటికే 1629 మందిని అపాయింట్ చేయడం జరిగింది. మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఫిమేల్) కు సంబంధించి 1425 మందిని నియమించగా సుమారు 1060 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మేల్) కు సంబంధించి 7552 మందిని నియమించగా సుమారు 1760 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రేడియోగ్రాఫర్స్, డార్క్‌రూమ్ అసిస్టెంట్స్ వంటి ఇతర సిబ్బందికి సంబంధించి తక్కువ పోస్టులు మాత్రమే ఖాళీగా ఉన్నాయి. వీటికి సంబంధించి ఇంతకుముందే చెప్పడం జరిగింది. ఇతర డాక్టర్లను అట్రాక్ట్ చేయడానికి , వాళ్లను ఇంప్రెస్ చేయడానికి యు.జి.సి స్కేల్స్ ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది.

మిస్టర్ స్పీకర్ : కంక్లూడ్ చేయండి.

శ్రీ డి. నాగేందర్ : ఏరియా హాస్పిటల్స్‌లో, పి.హెచ్.సిలలో డాక్టర్ల కొరత ఉంది. మనం దీనిని రాజకీయం చేయవలసిన అవసరం లేదు. మానవతా దృక్పథంతో కార్యక్రమాలను చేయాలి. మందుల గురించి వేణుగోపాలాచారి గారు చెప్పడం జరిగింది. దీనికి సంబంధించి శాసనసభ్యులే సభ్యులుగా ఉన్నారు. వారి సూచనలను పరిగణనలోకి తీసుకుంటాము. ప్రతి హాస్పిటల్‌కి రెండు లక్షల యాభై వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. హాస్పిటల్స్ ఇంప్రూవ్‌మెంట్ కోసం, ఫర్నీచర్ నిమిత్తం, ఎక్విప్‌మెంట్‌కి డబ్బు ఇస్తున్నాము. మెడిసిన్స్‌కి సంబంధించి డైరెక్ట్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఎనభై శాతం ఇస్తున్నాము. పది శాతం మిగతా మార్గాల ద్వారా వస్తుంది. మందులు అవసరం పడుతూ ఉంటాయి. ఇందుకు సంబంధించి ప్రతి శాసనసభ్యుడు మెంబర్‌గా ఉన్నారు. వారి నియోజకవర్గానికి సంబంధించిన హాస్పిటల్ గురించి చెప్పడం జరిగింది. వారు బడ్జెట్ గురించి చెప్పారు. తెలుగుదేశం పార్టీ ..

మిస్టర్ స్పీకర్ : డిమాండ్స్ అప్పుడు చెప్పండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

SRI D. NAGENDAR: I am not going into details. Let me complete. నేను రాజకీయం చేయదలచుకోలేదు. నేను కంప్లీట్ చేసిన తరువాత మాట్లాడండి. దయాకర్ రావు గారు కూర్చోండి. నేను రాజకీయం చేయదలచుకోలేదు. ఉండవయ్యా దయాకర్ రావు, కూర్చో. మా ఉద్దేశ్యం ఒక్కటే. సార్, వాళ్లే మెంబర్స్‌గా ఉన్నారు కాబట్టి ఎక్కడైనా మందుల కొరత, హాస్పిటల్స్‌లో ఎక్విప్‌మెంట్ కొరతా ఉన్నట్లయితే మా దృష్టికి తీసుకురమ్మనండి. హాస్పిటల్స్‌ను అప్‌గ్రేడ్ చేయడానికి ఇప్పటికే చాలా అప్లికేషన్లు ఎం.ఎల్.ఏల ద్వారా వచ్చాయి. పి.హెచ్.సిలను అప్‌గ్రేడ్ చేయడానికి సుమారు 160 కోట్ల రూపాయలు ఫైనాన్స్ మినిస్టర్ గారు .....

మిస్టర్ స్పీకర్ : డీటెయిల్డ్‌గా డిమాండ్స్ అప్పుడు చర్చిద్దాము.

శ్రీ డి. నాగేందర్ : అన్ని ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌లో, ఏరియా ఆసుపత్రులలో మెరుగైన ఆరోగ్యాన్ని అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యం. దానికి సహకరించాలనికోరుతున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్: డిమాండ్స్ ఉన్నాయి. This is an important subject.

## కర్మాగారాలలో అగ్ని ప్రమాదాలు

ప్రశ్న నెం. 76(159)

శ్రీ పి. శంకర్ రావు(సికింద్రాబాద్ –కంటోన్మెంటు) – గౌరవనీయులైన సహకార, కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. ఇటీవల కాలంలో అగ్ని ప్రమాదాలు, రియాక్టర్ ప్రేలుళ్లు మరికొన్ని తదితర ప్రమాదాలవ్ల వివిధ కర్మాగారాలలో పనిచేస్తూ అనేక మంది కార్మికులు ప్రాణాలు కోల్పోతున్న విషయం వాస్తవమేనా,

ఆ. అయితే, అట్టి కేసుల సంఖ్య, అట్టి కంపెనీల యాజమాన్యం పై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

ఇ. మృతుల కుటుంబాల వారికి ఏవైనా పునరావాసం కల్పించడం జరిగిందా?

ఈ. అట్టి కంపెనీలపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**సహకార, కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి (శ్రీ ఆర్. వెంకట రెడ్డి):**

అ. అవునండీ.

ఆ. 2004 నుండి 2009 వరకు గల కాలంలో (30-06-2009 వరకు) అగ్ని ప్రమాదాలు, రియాక్టర్ పేలుళ్లు, ఇతర ప్రాణాంతక, ప్రాణాంతకం కాని ప్రమాదాలతో సహా 828 ప్రమాదాలు సంభవించాయి.

ఇ. అవునండీ.

ఈ. 1948 ఫ్యాక్టరీల చట్టం, 1950 ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీల నియమావళిని ఉల్లంఘించినందుకు గాను యాజమాన్యం పై సముచితమైన న్యాయస్థానంలో కేసులను దాఖలు చేయడమైంది.

ఉ 10.20

శ్రీ పి. శంకర్ రావు : అధ్యక్షా, మంత్రి గారు సరైన సమాధానం ఇవ్వలేదు. నేను స్పెసిఫిక్‌గా బి ప్రశ్నకు సమాధానం క్రింద What action has been taken by the Government on the Management of such companies? అని అడిగాను. వారు ఆన్సర్ ప్రాపర్‌గా ఇవ్వలేదు. 828 కేసులు బుక్ చేశామని చెప్పారు. ఎంతమంది చచ్చిపోయారు, ఎంతమందికి రిహేబిలిటేషన్ చేశారు, ఏయే కంపెనీలు అనే దాని విషయంలో వారు తెలియజేయలేదు. ఇదంతా చూస్తుంటే డిపార్టుమెంట్, మేనేజ్‌మెంట్ ఇది చేస్తున్నట్లుగా వుంది. దురదృష్టాన అక్కడ జరిగిన సంఘటనల వలన ఉద్యోగులు చనిపోతే వారికి రిహేబిలిటేషన్ చేసే దానికంటే కంపెనీలకు చేసే విధంగా సమాధానం వున్నది. స్పెసిఫిక్‌గా ఆన్సర్ ఇవ్వాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : శంకర్ రావు గారూ మీరేమైనా అడుగుతామంటే ఇప్పుడే అడగండి. మళ్లీ you will not allowed.

SRI P. SANKER RAO : There are various types of industries - major, medium and small scale. రిహేబిలిటేషన్ గానీ, ఏదైనా అమౌంట్ ఇవ్వాలన్నా గానీ ప్రైవేటు కంపెనీలలో ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు? వారికి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం ఏమైనా చట్టం తీసుకువచ్చి ఏ కంపెనీ అయినా సరే ప్రైవేటు అయినా, స్మాల్ అయినా, మీడియం అయినా వారికి ఫిక్స్‌డ్ అమౌంట్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటారా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఆర్. వెంకటరెడ్డి : అధ్యక్షా, కర్మాగారాలకు సంబంధించిన ప్రమాదాలలో ముఖ్యంగా అగ్ని ప్రమాదాలలో, రసాయనిక ప్రమాదాలలో అంటే రియాక్టర్స్ పేలుళ్లలో, ఇతర ప్రమాదాలపై కార్మికశాఖ ఫ్యాక్టరీ చట్టం 1948 మరియు ఆంధ్ర ప్రదేశ్ ఫ్యాక్టరీలు, 1950 చట్టం ప్రకారంగా ఇప్పుడే చెప్పిన విధంగా మొత్తం 828 ప్రమాదాలు 2004-09 సంవత్సరాల మధ్య కాలంలో సంభవించగా ప్రమాదాలు సంభవించిన యాజమాన్యాలపై న్యాయస్థానాలలో కేసులు నమోదు చేయడం జరిగింది. 2004వ సంవత్సరం నుండి 2005

సంవత్సరం వరకూ 551 ప్రమాదాలు జరుగగా అందులో 41 అగ్ని ప్రమాదాలు, 4 రియాక్టర్స్ పేలుళ్లు, మిగిలిన 506 అగ్ని ప్రమాదాలుగా గుర్తించడం జరిగింది. ఈ ప్రమాదాలలో మొత్తం 555 మంది మరణించారు. 2008వ సంవత్సరంలో రాష్ట్రంలో 7 కర్మాగారాలలో అగ్ని ప్రమాదాలు జరుగగా వాటిలో 4గురు కార్మికులు గాయపడ్డారు, మరణాల సంఖ్య ఇంకా నమోదు కాలేదు. అయితే గాయపడిన కార్మికుల ఫ్యాక్టరీల యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోబడినవి. 2009వ సంవత్సరంలో జూన్ మాసాంతం వరకు 20 అగ్ని ప్రమాదాలు జరుగగా వాటిలో 9 మంది కార్మికులు గాయపడ్డారు, 5గురు కార్మికులు మరణించారు. ఈ సందర్భంగా కార్మికుల యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోబడినవి. 2008వ సంవత్సరంలో రియాక్టర్స్ పేలుళ్ల సంఖ్య 4, వాటి యాజమాన్యాలపై కేసులు నమోదు చేయడం జరిగింది. 2009వ సంవత్సరం జూన్ మాసాంతానికి పేలుళ్లు 1. కేసు నమోదు చేయడం జరిగింది. 2009వ సంవత్సరంలో ఇతర ప్రమాదాల కారణంగా మరణాలు జరిగిన ఫ్యాక్టరీల సంఖ్య 156. 2009వ సంవత్సరంలో జూన్ మాసాంతానికి ప్రమాదాల సంఖ్య 89. 2008వ సంవత్సరంలో ఇతర ప్రమాదాల కారణంగా మరణించిన వారి సంఖ్య 172, గాయపడిన వారి సంఖ్య 95. 2009వ సంవత్సరం జూన్ మాసాంతానికి ప్రమాదాల కారణంగా మరణించిన వారి సంఖ్య 107, గాయపడిన వారి సంఖ్య 52 గా నమోదు చేయడం జరిగింది. ఆపద కుటుంబాలను ఆదుకొనుటకు ESI చట్టం క్రింద వర్క్‌మెన్ కంపెనీ చట్టంతోబాటుగా ఫ్యాక్టరీల శాఖ తమ ఇతోధిక సేవతో ఫ్యాక్టరీల యాజమాన్యంతో సంప్రదించి గాయపడిన కార్మికులకు, సంబంధీకులకు ఎక్స్‌గ్రేషియో క్రింద ఆయా కుటుంబాలను ఆదుకోడానికి తీవ్ర కృషి చేస్తుంది. మరియు మరణించిన కార్మికుల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం కల్పించడానికి సాయపడుతుంది. 2008వ సంవత్సరంలో ప్రమాదాలలో మరణించిన కార్మికుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియో చెల్లింపులకు 33,67,000 రూపాయలు ఇవ్వడం జరిగింది. 2009వ సంవత్సరం జూన్ మాసాంతానికి ఎక్స్‌గ్రేషియో చెల్లింపులలో 26,25,000 రూపాయలు ఇవ్వడం జరిగింది.

## ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం క్రింద ఎస్.సి., ఎస్.టి.లకు ఆర్థిక సహాయం

ప్రశ్న నెం.77 (313)

శ్రీ ఎన్. శేషారెడ్డి (అనపర్తి)– గౌరవనీయులైన గృహ నిర్మాణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) బ్యాంకులకు చెల్లించని రుణ మొత్తాలను తిరిగి చెల్లించడం కోసం ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం క్రింద ఎస్.సి, ఎస్.టి లబ్దిదారులకు ఆర్థిక సహాయం అందించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా?

(ఆ) అయితే, వాటి వివరాలు ఏమిటి?

**గృహ నిర్మాణ శాఖ మంత్రి ( శ్రీ సి. శిల్పా మోహనరెడ్డి ):**

(అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎన్. శేషారెడ్డి : అధ్యక్షా, ముఖ్యంగా ఒక నాలుగు నెలల క్రితం మన ప్రియతమ ముఖ్యమంత్రి గారు రాజమండ్రిలో రివ్యూ చేస్తూ, ఆయన ఏమి చెప్పారంటే ఇందిరమ్మ ఫేజ్–1లో ఎవరైతే యస్.సి, యస్.టి

కులాలకు చెందిన వారు ఇళ్లు కట్టుకోలేకపోయారో, మధ్యలో ఆపుచేశారో అటువంటి వ్యక్తుల కోసం ప్రభుత్వమే ఈ కార్యక్రమం చేపట్టి పూర్తిచేయమని చెప్పడం జరిగింది. డిపార్టుమెంట్ వారు అదనంగా 20 వేల రూపాయలు ఇస్తున్నారు కానీ ముఖ్యంగా యస్.సి, యస్.టి కమ్యూనిటీ వారికి అటువంటి అవకాశం వుండదు కాబట్టి చాలామంది పునాదులు వేయడం మానివేశారు. కాబట్టి నా రిక్వెస్ట్ ఏమంటే సి.యం గారు చెప్పినట్లుగా వారి జీవితంలో ఎక్కడా సొంత ఇళ్లు అనేదానికి అవకాశం వారికి లేదని ముఖ్యమంత్రి గారు ఒక మంచి కార్యక్రమం చేపట్టడం జరిగింది. వారికి 20 వేల రూపాయలు అదనంగా ఇవ్వడమే కాకుండా పూర్తిగా ఇంటిని ప్రభుత్వం వారే చేపట్టి పూర్తి చేసినట్లయితే చాలా బాగుంటుందని నా కోర్కె. అదే విధంగా ఇది ఫేజ్-1కే పరిమితం చేయకుండా ఫేజ్-1,2లో కూడా ముఖ్యంగా ఫేజ్-3లో కూడా యస్.సి, యస్.టి వారికి ప్రభుత్వం ఇవ్వాలని కోరుతున్నాను. ఇంకొక చిన్న విషయం. ముఖ్యంగా ఎరుకల వాళ్లు షెడ్యూల్డ్ ట్రైబ్స్ వాళ్లు అంటే తెలియంది కాదు. వాళ్లు కేవలం పందుల పెంపకం చేసేటటువంటి వారు. వారికి ముఖ్యంగా మా ఈస్ట్ గోదావరిలో ఇందిరా గాంధీ గారి హయాంలో చాలామందికి ఇళ్లు కట్టించడం జరిగింది. అయితే ఆ ఇళ్లు ఇప్పుడు పూర్తిగా పడిపోయి వున్నాయి. వారందరికీ కూడా కొద్దిగా లోన్‌లు శాంక్షన్ చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సి.శిల్పామోహన్ రెడ్డి : గౌరవ సభ్యులు శేషారెడ్డి గారు అడిగినట్లు ప్రియతమ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు ఎన్నో ఏళ్ల నుండి అనాదిగా యస్‌సి, యస్‌టిలు అణగారిపోయి ఈ రోజు వరకూ ఇల్లు అనేది ఒక కలగా నిలబడిపోతున్న పరిస్థితులలో ఎలక్షన్స్‌కు ముందు ఫేజ్-1కు యస్‌సి, యస్‌టిలకు ఈ యొక్క ఇందిరమ్మ పథకం క్రింద ఇచ్చే 34,250 రూపాయలే కాకుండా బేస్‌మెంట్ లెవల్‌లో, బిలో బేస్‌మెంట్ లెవల్లో, లెంటల్ లెవెల్లో, రూఫ్ లెవెల్లో కంటే క్రింద ఆగిపోయినటువంటి వారికి 2,28,000 కుటుంబాలకు మొదటి ఫేజ్‌లో 446 కోట్ల రూపాయలు, పల్లెల్లో అయితే 2,21,442 కోట్ల రూపాయలు, అర్బన్‌లో 30 వేల రూపాయల చొప్పున యస్‌సి, యస్‌టిలకు 24 కోట్ల రూపాయలు మొత్తం 466 కోట్ల రూపాయలు ఎలక్షన్‌లకు ముందు శాంక్షన్ చేయడం జరిగింది. అదే విధంగా గౌరవ సభ్యులు 2వ ఫేజ్‌లో, 3వ ఫేజ్‌లో కూడా యస్‌సి, యస్‌టిలకు న్యాయం చేసి పల్లెలకు సంబంధించి రూరల్‌లో అయితే 20 వేల రూపాయలు, అర్బన్‌లో 30 వేల రూపాయలు ఇప్పించమని అడుగుతున్నారు. ముఖ్యమంత్రి గారు ఈ విషయంలో ఫేజ్ - 2 ఇందిరమ్మ, ఫేజ్ - 3 ఇందిరమ్మలో బిలో బేస్‌మెంట్ లెవల్, బేస్‌మెంట్ లెవల్, లెంటల్ లెవల్, నాన్-స్టార్టెడ్ ఇవన్నీ కలిపి 10,13,058 ఇళ్లకు రూరల్‌లో అయితే 20 వేల రూపాయలు, అర్బన్‌లో అయితే 30 వేల రూపాయలు, సెకండ్ ఫేజ్ ఇందిరమ్మలో, థర్డ్ ఫేజ్ ఇందిరమ్మలో మిగిలిపోయిన వాళ్లకు కూడా ఇవ్వాలని చెప్పి టెంటేటివ్‌గా నిర్ణయించడం జరిగింది. అతి తొందరలో జీవో కూడా రాబోతుందని చెప్పి ఈ సభాపూర్వకంగా తెలియజేస్తున్నాము. అదే విధంగా ఫ్రీగా కట్టిస్తే బాగుంటుంది, చాలా మంది పేద వాళ్లు వున్నారు, యస్‌సి, యస్‌టిలు కాబట్టి ఫ్రీగా కట్టించమని అడుగుతున్నారు. ఈ విషయంలో కూడా ఈ మధ్యనే ఒక సర్వే చేశాము. నూరు ఇళ్లు ఎక్కడైతే మొదలుపెట్టవచ్చు లేకపోతే ఆ గ్రామంలో వంద ఇళ్లకు పైబడి యస్‌సి, యస్‌టిలు ఎక్కడైనా వుంటే డిపార్ట్‌మెంటల్‌గా కట్టిస్తే ఏమైనా మేలు జరుగుతుందా అని ఒక సర్వే చేస్తే 1368 గ్రామాలలో నూరు ఇళ్లకు పైబడిన గృహాలు ఏవయితే వున్నాయో, దానిలో డిపార్టుమెంటల్‌గా వీలైనంతవరకూ కట్టించమని నోటీసును కూడా పంపించడం జరిగిందని చెప్పి మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

ఉ.10.30

ఎస్టీల్లోని ఎరుకలకు సంబంధించిన ఇళ్లు అవసాన దశలో, పురాతన దశలో ఉన్నాయి. వాటి స్థానంలో ఇళ్లు శాంక్షన్ చేయమని అంటున్నారు. గౌరవ సభ్యులు అటువంటి ప్రతిపాదన ఏదన్నా ఉంటే మా దృష్టికి తీసుకుని వచ్చి మాకు ప్రపోజల్స్ పంపిస్తే తప్పకుండా శాంక్షన్ చేయడానికి ప్రయత్నం చేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

**నిజామాబాద్ జిల్లాలో ఎర్ర జొన్నలకు గిట్టుబాటు ధర**

ప్రశ్న నెం.79(417)

సర్వశ్రీ ఎం.వెంకటేశ్వరరావు(నిజామాబాద్), పోచారం శ్రీనివాస రెడ్డి, హనుమంత్ షిండే(జుక్కల్), పల్లె రఘునాథరెడ్డి(పుట్టపర్తి) - గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) నిజామాబాదు జిల్లాలో రు.1,530/- ల చొప్పున ఎర్రజొన్నలను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం అనుమతించిన విషయం వాస్తవమేనా ః

ఆ) ఇప్పటి వరకు ఎన్ని క్వింటాళ్ల జొన్నలను కొనుగోలు చేయడమయింది ః రైతులకు చెల్లించిన మొత్తం ఎంత ః

ఇ) ఎర్రజొన్నల సేకరణ మూలంగా ప్రభుత్వానికి లాభదాయకం అయిందా, లేదా ప్రభుత్వానికి నష్టం వచ్చిందా ః

ఈ) నష్టం వచ్చినట్లయితే, వర్తకుల నుండి దానిని రాబట్టడానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి ?

**వ్యవసాయ శాఖామంత్రి (శ్రీ ఎస్.రఘువీరా రెడ్డి):**

అ) అవునండీ. కానీ వారు ప్రశ్నలో అడిగినట్లుగా రు.1,530/- కాదు రు.1,540/-.

ఆ) ఎపిఎస్ఎస్‌డిసి జొన్న విత్తనాలను క్వింటాలు ఒక్కింటికి రు.1200/- ల వంతున మొత్తం 2,79,261.64 క్వింటాళ్లను సేకరించి, నిజామాబాద్ జిల్లా రైతులకు రు.33,51,13,968/-ల మొత్తాన్ని చెల్లించింది.

ఇ) ప్రభుత్వానికి రు.789.73 లక్షలు నష్టం వచ్చింది.

ఈ) సంబంధిత చట్టం / నియమావళి క్రింద చర్య తీసుకోవడమవుతుంది.

MR.SPEAKER : Annapurnamma garu, single supplementary. మీరు అడిగేదంతా ఒకేసారి అడగండి. దానికి మినిస్టర్ గారు సమాధానం చెబుతారు.

("ఇది చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్'' అని తెలుగుదేశం పార్టీ సభ్యులు అన్నారు)

All questions here are important. There is no less important questions, all questions are important.

శ్రీమతి ఎ.అన్నపూర్ణ (ఆర్మూరు)ః అధ్యక్షా, ఎర్రజొన్నల సేకరణ మూలంగా ప్రభుత్వానికి లాభదాయకమైందా, లేదా ప్రభుత్వానికి నష్టం వచ్చిందా అంటే నష్టం వచ్చిందని చెప్పారు. నష్టం వచ్చినట్లైతే వర్తకుల నుండి అవన్నీ రాబట్టడానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి అంటే సంబంధిత చట్టం నియమావళి క్రింద చర్య తీసుకోవడం అవుతుందని చెప్పారు. అయితే నష్టం వస్తే ప్రభుత్వమే తీసుకోవడానికి జీఓ నెంబరు 153 (జీఓ కాపీ కూడా మీకు ఇస్తాను) జూన్ 21, 2008 సంవత్సరంలో ఇచ్చారు. నష్టం వచ్చిన రైతులకు ఆగస్టు 31, 2008 లోపల డబ్బులిస్తామని చెప్పారు. ఈ ఆగస్టు 31 నాటికి సంవత్సరం పూర్తి అవుతుంది. ఇప్పటి వరకు దాని గురించి పట్టించుకోకపోవడం వల్ల చాలా మంది రైతులు బాధపడుతున్నారు. ఇంకొక విషయం ఆర్మూరు ప్రాంతంలో సుమారు 25 వేల రైతు కుటుంబాలు ఎర్రజొన్నలను పండిస్తున్నారు. ఆర్మూరు, పాలకొండ తోపాటు నిజామాబాద్ రూరల్ ప్రాంతాల్లో కూడా కొంత భాగం ఈ పంటను పండిస్తున్నారు. దాదాపు 106 గ్రామాల్లో ఈ పంటను బాగా పండిస్తున్నప్పటికీ వారికి కనీస మద్దతు ధర లేకపోవడం వల్ల 31, జనవరి 2008లో అక్కడ ఉన్న శాసన సభ్యుల దగ్గరకి , జిల్లా కలెక్టర్ దగ్గరికి రైతాంగం అంతా వెళ్లారు. మేము పంట పండిస్తున్నాం మాకు మద్దతు ధర ఇవ్వాలని రైతులు అడిగినప్పుడు జిల్లా కలెక్టర్ స్వయంగా వచ్చి ఆర్మూరు మండల ఆఫీసులో సమావేశం ఏర్పాటు చేసి క్వింటాలుకు రు.1540/- ఇస్తామని చెప్పడం జరిగింది. ఈ ధరకు తీసుకోవడానికి ఎవరన్నా సీడ్ వ్యాపారస్థులు ముందుకు వస్తే వారికి ఇస్తామని సుమారు రెండు నుంచి మూడు వేల మంది రైతుల సమక్షంలో చెప్పడం జరిగింది. అప్పుడు గోదావరి సీడ్ కంపెనీ మరియు గంగా సీడ్ కంపెనీల నుంచి ఇద్దరు వ్యాపారస్థులు ముందుకు వచ్చారు. అయితే.....

మిస్టర్ స్పీకర్ ః అన్నపూర్ణమ్మ గారూ, క్వశ్చన్ ప్లీజ్.

శ్రీమతి ఎ.అన్నపూర్ణ ః అప్పుడు కలెక్టర్ గారు ఏకపక్షంగా గోదావరి సీడ్ వ్యాపారికి ఈ ప్రాజెక్టు మొత్తం అంటే దాదాపు రు.76 కోట్ల ప్రాజెక్ట్ ఒక్క వ్యక్తికే ఏకపక్షంగా ఇవ్వడం వల్ల ఈనాడు రైతులకు చాలా వరకు అన్యాయం జరిగింది. ఆయన ప్రాపర్టీ, వ్యాపారం అంతా మూడు లేదా నాలుగు కోట్ల రూపాయలకు మించి లేదు. అటువంటి వ్యక్తికి రు.76 కోట్ల ప్రాజెక్ట్ మొత్తం ఇవ్వడం అక్కడ కలెక్టర్ గారు చేసిన మొదటి తప్పు. కలెక్టర్ గారు చెప్పారు కాబట్టి రైతులందరూ ఆ సీడ్ వ్యాపారికే మొత్తం పంట ఇచ్చారు. 5 లక్షల 11 వేల క్వింటాళ్ల పంటను ఆ కంపెనీకి ఇవ్వడం జరిగింది. ఆ వ్యాపారికి కాకుండా మరెవరన్నా వ్యాపారికి ఇస్తే వాళ్ల లైసెన్సులు క్యాన్సిల్ చేస్తామని కలెక్టర్ గారు చెప్పడం జరిగింది. దానితోబాటు ప్రతి రైతు......

మిస్టర్ స్పీకర్ : అన్నపూర్ణమ్మ గారూ, క్వశ్చన్ ప్లీజ్.

శ్రీమతి ఎ.అన్నపూర్ణ : సార్ ఇది చాలా ముఖ్యమైన విషయం.

మిస్టర్ స్పీకర్ : అవునమ్మా, అందుకే దయచేసి ప్రశ్న అడగండి.

శ్రీమతి ఎ.అన్నపూర్ణ : అప్పుడు కలెక్టర్ గారు మరొక విషయం చెప్పారు. ప్రతి రైతు అగ్రిమెంట్ చేసి మహిపాల్ సీడ్ కంపెనీకే ఇవ్వాలి ఆ విధంగా ఇవ్వకపోతే మీ లైసెన్సులు క్యాన్సిల్ చేస్తామని చెప్పడం జరిగింది. ప్రతి ఒక్కరూ ఆయనకే ఇచ్చారు. అది మొత్తం 5 లక్షల 11 వేల క్వింటాళ్లు. క్వింటాలుకు రు.1540/- చొప్పున ఇస్తామని చెప్పారు. కానీ వారు రెండు లక్షల వెయ్యి క్వింటాళ్లకు రు.32 కోట్లు మాత్రమే ఇవ్వడం జరిగింది. కలెక్టర్ గారు చెప్పినట్లుగా ఆ వ్యాపారి ఇవ్వలేదు కాబట్టి రైతులు ఆరు రోజులు నిరాహార దీక్ష చేసారు. మీ అందరకూ తెలుసు, ఆర్మూరు ప్రాంతంలో ఆరోజు కాల్పులు కూడా జరిగాయి. ఆరోజు కాల్పులు అమానుషంగా చేశారు. చాలా మందికి.....

మిస్టర్ స్పీకర్ : మీరు రైతులకు సంబంధించి చెబుతున్నారు.

శ్రీమతి ఎ.అన్నపూర్ణ : అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం. ఒక్క నిమిషం.

మిస్టర్ స్పీకర్ : మీకు ప్రభుత్వం నుంచి ఏమి కావాలో అది అడగండి.

శ్రీమతి ఎ.అన్నపూర్ణ : ఆ విషయానికే వస్తున్నాను సార్.

మిస్టర్ స్పీకర్ : అన్నపూర్ణమ్మ గారూ, you are a senior legislator. We are not in the debate. రైతులకు సంబంధించి ప్రభుత్వం నుంచి మీకు ఏమి కావాలో స్పష్టంగా అడగండి.

శ్రీమతి ఎ.అన్నపూర్ణ : ఆరు రోజులు నిరాహార దీక్ష చేస్తే సంబంధిత జాయింట్ కలెక్టర్ గారు ఒక జీఓను రైతుల దగ్గరకు తీసుకొని వచ్చారు. జీఓ నెం.153 తీసుకొని వచ్చి "నిరాహార దీక్షను మీరు మానండి, ప్రభుత్వం మిగిలి పోయిన ఎర్రజొన్నలన్నింటినీ కొనుగోలు చేస్తుంది. మీకు ఖచ్చితంగా ఏపి సీడ్స్ ద్వారా డబ్బులు ఇప్పిస్తామని" వారు చెప్పడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ : కన్‌క్లూడ్ చేయండి.

శ్రీమతి ఎ.అన్నపూర్ణ : ఏపిసీడ్స్ వారు తీసుకొని క్వింటాలుకు రు.1200/-ల చొప్పున డబ్బులు ఇప్పించారు. మిగతా రు.340/-లకు సంబంధించి......

(ట్రెజరీ బెంచెస్ నుంచి గౌరవ సభ్యుల అభ్యంతరాలు)

MR.SPEAKER : Please take your seats. ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ. Please take your seats.

(ఆ దశలో గౌరవ చీఫ్ విప్ లేచి నిలబడి మాట్లాడటానికి అనుమతించమని కోరారు)

మిస్టర్ స్పీకర్ : చీఫ్‌విప్ గారూ, please take your seat. శ్రీనివారెడ్డి గారూ don't disturb the Member. Please take your seat.

శ్రీమతి ఎ.అన్నపూర్ణ : అధ్యక్షా, క్వింటాలుకు రు.340/- ల చొప్పున ఇంకా రు.10 కోట్ల 83 లక్షలు రైతులకు రావలసిన అవసరం ఉంది. దీని గురించి రైతులు ఎప్పుడు అడిగినా ఎవరూ పట్టించుకోవడం లేదు.

MR.SPEAKER : I am giving only half a minute.

శ్రీమతి ఎ.అన్నపూర్ణ : అధ్యక్షా, తరువాత ఏపి సీడ్స్ ద్వారా అమ్మిన ఎర్రజొన్నల వల్ల ప్రభుత్వానికి రు.8 కోట్లు నష్టం వచ్చింది. ఇప్పుడు రైతులకు ఇవ్వవలసింది రు.10 కోట్ల 83 లక్షలు, ప్రభుత్వానికి నష్టం వచ్చింది రు.8 కోట్లు. అంటే సుమారు రు.19 కోట్లు ఒక వ్యాపారికి అండగా ఉన్నందుకు ప్రభుత్వానికి నష్టం వచ్చింది. నేను ఈ విషయంలో చెప్పేదేమంటే.....

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ సమాధానం చెప్పండి.

శ్రీమతి ఎ.అన్నపూర్ణ : అధ్యక్షా......

MR.SPEAKER : I cannot go on like this. Please conclude in half a minute.

శ్రీమతి ఎ.అన్నపూర్ణ : ప్రభుత్వం మీద భారం పడుతున్నది కాబట్టి దీని మీద వెంటనే ఎంక్వైరీకి ఆదేశించాలి. దీని వెనుక ఎవరున్నారు, ఎవరు దీనికి బాధ్యులు అనే విషయం మీద వెంటనే ఎంక్వైరీకి ఆదేశించాలి. తరువాత కేసులు పెట్టారు.

ఉ.10.40

శ్రీమతి ఎ. అన్నపూర్ణ : ఎందుకంటే అధ్యక్షా, మీరు టైం ఇవ్వడం లేదు. ముఖ్యంగా అన్నదాతలకు సంబంధించిన విషయం ఇది.

మిస్టర్ స్పీకర్ : వేరే రూపంలో రండమ్మా, మీకు ఖచ్చితంగా మాట్లాడేందుకు టైం ఇస్తాను. Now, the Minister for Agriculture…

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులచే సభకు అంతరాయం)

MR. SPEAKER : I cannot go on like this. Please conclude.

శ్రీమతి ఎ. అన్నపూర్ణ : అధ్యక్షా, ఎఫ్.ఐ.ఆర్. కూడా మీకు పంపిస్తున్నాను. ఎఫ్ఐఆర్ నెం. 267, మీకు అది కూడా పంపిస్తున్నాను. కేసులు తీసుకుంటే, 25 మంది రైతులపై attempt to murder అని, లూటీల క్రింద కేసులు పెట్టారు. వాళ్లు రౌడీషీటర్లు కాదు సార్. రౌడీలు కాదు సార్. వారు అన్నదాతలు సార్. రైతులు సార్. మాకు న్యాయం కావాలి. మీరు ఒప్పందం చేసినటువంటి జి.ఓ.నెం.153 ప్రకారం మేము న్యాయం అడుగుతున్నామని చెప్పినటువంటి రైతుల పట్ల అన్యాయంగా కేసులు పెట్టారు కాబట్టి, బేషరతుగా ఇమిడియట్‌గా కేసులు విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

MR. SPEAKER : What is this? I will close the Question Hour. You cannot go on like this.

శ్రీమతి ఎ. అన్నపూర్ణ : ఇంకొకటిఅధ్యక్షా. సంబంధిత మంత్రి గారికి నేను చెప్పేదేమంటే, మీరు.....

(ఈ దశలో గౌరవ సభ్యురాలు శ్రీమతి ఎ. అన్నపూర్ణ గారికి మైకు కట్‌చేయబడింది. తదుపరి తెలుగుదేశం పార్టీకి చెందిన ఇతర గౌరవ సభ్యులు శ్రీమతి ఎ. అన్నపూర్ణ గారికి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతికి విజ్ఞప్తి చేయసాగారు)

MR. SPEAKER : I will close the Question Hour.

(INTERRUPTIONS)

MR. SPEAKER : Madam please close it.

శ్రీమతి ఎ. అన్నపూర్ణ : అధ్యక్షా, ఎర్రజొన్న రైతులకు రు. 10 కోట్ల 83 లక్షలు ఎప్పటిలోగా చెల్లిస్తారనేది మొదటి ప్రశ్న. తరువాత, కేసులు ఎప్పటిలోగా ఇమిడియట్‌గా, బేషరతుగా ఎత్తివేస్తారు అనేది రెండవది. కేసులు తీసుకుంటే శేఖర్ అనే వ్యక్తికి బుల్లెట్ పడింది. ఆయన బెడ్ రెస్ట్‌లో వున్నారు. తరువాత, ధర్మదాస్, దేవ చిన్నరాజన్న బుల్లెట్లు తీయక ఇంట్లోనే కూర్చున్నారు సార్. ఒక్క నిమిషం వుండండి సార్.

(ఈ దశలో శ్రీమతి ఎ. అన్నపూర్ణ గారికి తిరిగి మైకు కట్‌చేయబడింది)

MR. SPEAKER : This is not a debate. You have asked enough.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చాలా విషయాలు చెప్పారు. ఇది దాదాపు ఏడాది క్రితం జరిగినటువంటి సంఘటన. అక్కడ ఎర్రజొన్నలు, విత్తనాల కోసం ఉత్తర భారతదేశానికి పంపించేటువంటి అలవాటు అక్కడ వుంది. దానికి ఎం.ఎస్.పి. అంటూ లేదు. మామూలుగా జొన్నలకైతే రు. 840 ఎంఎస్‌పి వుంది. అది మామూలుగా పది, పదిహేను, ఇర్వై సంవత్సరాలుగా ఆ ప్రైవేట్ కంపెనీలకు, రైతులకు వాళ్ల మధ్యలో ఒప్పందం చేసుకున్నటువంటిది. మొన్న జరిగినటువంటి ఈ సంఘటన దురదృష్టకరమైనది. ఆ కంపెనీల్లో వున్నటువంటి ఇంటర్నల్ ఫైట్‌తో అనవసరంగా రైతులకు ఇబ్బంది కలిగే పరిస్థితి వచ్చింది.

శ్రీ డి. నరేంద్ర కుమార్ ః అన్యాయం సార్.

MR. SPEAKER : Let him conclude please.. Minister garu..

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి ః ఈ మధ్యలో ఆమె చెప్పినట్లు, గోదావరి హైబ్రీడ్ సీడ్స్ని, మహిపాల్ రెడ్డి అనే అతను ఈ మొత్తం రైతుల దగ్గర కొనడం, మరి అతను కొన్నప్పుడు మిగిలిన కంపెనీల వాళ్లు కొన్నటువంటి దానితో చాలా పాలిటిక్స్ చేయడం జరిగింది. ఏమైనా కలెక్టరు గారు, రైతులకు మంచి చేయాలనే ఒక ఉద్దేశంతో చేసారు గాని, అతని మీద మనమేమీ ఉద్దేశాలు ఆపాదించడం సరైంది కాదు. ఇదంతా జరిగిన తరువాత, మహిపాల్ రెడ్డి ఎప్పుడైతే కొన్నాడో, రైతులకు కూడా డబ్బులు ఇవ్వలేదో అప్పుడు ఆందోళన జరిగితే, ముఖ్యమంత్రి గారు వెంటనే ఇంటర్వీన్ అయ్యి, ఎటుతిరిగి సీడ్స్ కార్పోరేషన్ను డైరెక్ట్ చేసి, మీరే సీడ్స్ను కొనండి అని డైరెక్ట్ చేయడం జరిగింది. ఆ రోజు రు. 1540 తో మహిపాల్ రెడ్డి కొన్నాడో, అంతే సొమ్మును రైతులకు చెల్లించాలనేటువంటి ఒప్పందం. అందులో భాగంగా జరిగిందేమంటే, సీడ్స్ కార్పోరేషన్ కొన్నటువంటి దాన్ని ఆక్షన్ వేసి అమ్మిన తరువాత, బ్యాలెన్స్ అమౌంట్ ఏదైతే వుందో, అది మహిపాల్ రెడ్డి నుంచే వసూలు చేసి, మిగిలింది ఇవ్వాలనేటువంటిది. రు. 1540 అయినా, రు. 1200 లతో వెంటనే రైతాంగానికి ఇవ్వడం జరిగింది. దాదాపు రు. 33 కోట్లకు పైనే ఇవ్వడం జరిగింది, అది కూడా ఆగస్టు లోపలే ఇవ్వడం జరిగింది. మిగిలివున్నటువంటి డబ్బు ఏదైతే వుందో, దాదాపు గౌరవ సభ్యురాలు చెప్పినట్లు balance amount of Rs. 340 Crores and around Rs. 10 Crores or what ever the Seeds Corporation has incurred a loss of about Rs. 8 Crores, ఈ మొత్తం డబ్బు కూడా మహిపాల్ రెడ్డి ఈ రోజు ఇవ్వవలసిన అవసరం వుంది. ఈ జి.ఓ.కు అనుగుణంగా లీగల్ నోటీసులు కూడా మా అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్గారు ఇచ్చినారు. అతను హైకోర్టుకు పోయి స్టేటస్-కో తెచ్చుకున్నాడు. అయినప్పటికీ కూడా ఈ రోజు మా సుదర్శన్ రెడ్డి గారు, ఆ జిల్లా మంత్రి గారు, తరువాత మళ్లా శ్రీధర్ బాబుగారు, జిల్లా ఇంఛార్జ్ మినిస్టర్ గారు వాళ్లు కూడా దీని మీద పర్స్యూ చేస్తున్నారు. నేను అధికారులను కూడా పిలిచి మాట్లాడటం జరిగింది. వెంటనే వాళ్ల లైసెన్సులు రద్దు చేసాము. వాళ్ల మీద క్రిమినల్ కేసులు కూడా...

శ్రీ డి.నరేంద్రకుమార్ ః డబ్బులు ఎప్పటిలోగా ఇస్తారో చెప్పండి.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః చెబుతాను సార్, I will come to everything. నరేంద్రా... కొంచెం ఓపికతో ఉండు...

శ్రీ డి.నరేంద్రకుమార్ ః సార్, అడిగినవాటికి చెప్పరు, అడగని వాటికి చెబుతారు.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః మీరు వినండి. మీకు కావాల్సింది, రాసి పంపిస్తే, నేను చదువుతాను. నాకేమి అభ్యంతరం లేదు. This is not the way.

(ఈ సందర్భంలో "వన్ ఇయర్ అయ్యిందండీ" అని టీడీపీ గౌరవ సభ్యురాలు శ్రీమతి ఎ.అన్నపూర్ణ తమ స్థానం నుంచి అనసాగారు)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః నువ్వు మాట్లాడినప్పుడు నేను విన్నాను తల్లీ, నీకే సమాధానం చెబుతున్నాను ఉండు... లైసెన్సును సస్పెండ్ చేయడం జరిగింది. 420 క్రింద క్రిమినల్ కేసును కూడా బుక్ చేయమని మా

అధికారులకు ఆదేశాలిచ్చాము. వాళ్ల నుంచి కలెక్ట్ చేయడానికి రెండు, మూడు ఆప్షన్లు లీగల్ ఒపీనియన్ కూడా వచ్చింది. రైతులే కన్స్యూమర్ ఫోరంలకు పోవడమా, లేకపోతే రెవెన్యూ రికవరీ యాక్ట్ క్రింద రికవరీ చేయడమా, లేకపోతే నేషనల్ కన్స్యూమర్ ఫోరంకు ఈ రైతులందరి తరపున ప్రభుత్వమే పోవడమా అనేటువంటిది very shortly, we will take that discussion.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు శ్రీ డి.నరేంద్ర కుమార్ "ఇప్పటికే సంవత్సరం అయిపోయింది సార్" అంటూ గుర్తు చేయసాగారు)

అధ్యక్షా, వీటన్నింటికీ సంబంధించి నేనొక్కటే మనవి చేస్తున్నాను. రైతులకు వీలైనంత త్వరగా ఆ మొత్తాన్ని అందించాలనే ప్రయత్నంలో భాగంగా, గతంలో స్పీకర్‌గా ఉన్నటువంటి శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డిగారు తన ఛాంబర్లో ఏర్పాటుచేసిన సమావేశానికి నేను కూడా వచ్చాను, అధికారులను కూడా పిలిచారు. We are also seriously concerned about it. ఆ రోజు ఒప్పందం అయ్యింది కూడా రైతులు, కలెక్టరు వీళ్లందరు కూడా కూర్చొని ఇమిడియట్‌గా రూ.1200 లు వాళ్లకు ఇవ్వాలని, మిగిలిందేదైనా ఉంటే వాళ్ల నుంచి వసూలు చేసి ఇవ్వాలని, దీన్ని కూడా కొంచెం లీగల్‌గా ఉంది కాబట్టి వీలైనంత త్వరగా అది ఇప్పించే ప్రయత్నం కూడా చేస్తాము. Definitely, I will have a meeting with all the Legislators. నేను మా అధికారులను పిలిపించి, ఆ నిజామాబాదుకు చెందిన ఎమ్మెల్యేలు శ్రీ సుదర్శన్ రెడ్డి, శ్రీ డి.శ్రీధర్ బాబు గార్లను పిలిపించి వీలైనంత త్వరగా ఏవిధంగా సార్టపుట్ చేయగలుగుతామో, రైతుల రెస్క్యూకి రాగలుగుతామనేది వాళ్లను పిలిచి మాట్లాడటం కూడా జరుగుతుంది. ఆ రోజు ముఖ్యమంత్రి గారు కూడా క్లియర్‌గా చెప్పారు. ఇదంతా జరిగినప్పుడు ఏదైతే ఉందో, అసలైన రైతుల మీద కేసులు వద్దు, ఎవరైతే తప్పుడు చేష్టలు చేసారో, లేకపోతే దీనిని ఆసరాగా చేసుకొని లా అండ్ ఆర్డర్ క్రియేట్ చేయాలనే దుండగులు ఎవరైతే వున్నారో, వాళ్ల మీద మాత్రమే కేసులు పెట్టాలని చెప్పడం జరిగింది. నిజంగా, again we will enquire it. ఈ కేసులు ఏవైతే ఉన్నాయో, అన్ని విషయాలూ వాళ్లను పిలిచి నేను మాట్లాడతాను అధ్యక్షా.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

MR.SPEAKER: Now, QUESTION NO.80(132) is postponed ... ఒక్క నిమిషం. మినిస్టర్‌గారు, ఈ సెషన్‌లోపల సంబంధిత ఎమ్మెల్యేలు అందరితో మాట్లాడి న్యాయం చేస్తారు.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడుః అధ్యక్షా, కేసులు ఎత్తివేయమని చెప్పండి.

శ్రీ డి.నరేంద్ర కుమార్ః డబ్బులు ఎప్పుడిస్తారు సార్? జి.ఓ. ఇచ్చి సంవత్సరమయ్యింది. జి.ఓలిచ్చేది నాలుక గీసుకోవడానికా సార్!

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు శ్రీ పి.శ్రీనివాసరెడ్డి గారు "డబ్బులు ఎప్పుడు చెల్లిస్తారో చెప్పండి సార్" అంటూ తమ స్థానం వద్ద నుండి వెల్ వద్దకు రాసాగారు.)

MR.SPEAKER: Please take your seat Mr. Srinivasa Reddy garu.. we want that justice should be done to all the farmers.

శ్రీ డి. నరేంద్ర కుమార్ ః ఏపీ సీడ్స్ నుంచి వారికొచ్చే లాభాల్లోనుంచే చెల్లించాలని ఆదేశాలున్నాయి. జి.ఓ ఇచ్చింది మీరే. ఆ జి.ఓ ఇచ్చింది కూడా మంత్రిగారే.

MR.SPEAKER: Narendra garu.. Please take your seat. Minister garu.. is going to have a meeting. If you allow me to talk, I will talk. మీరు ఎలా చేస్తే, నేను మాట్లాడతానండి. మినిస్టర్ గారు ఇప్పుడే... In this week or before the completion of the Session, he is going to have a meeting with the all the Members of that area. ఆ సీడ్స్‌కు సంబంధించి ఎక్కడెక్కడ ప్రాబ్లముందో, అన్ని ఇస్యూస్‌కు సంబంధించి ప్రాబ్లముందో మాట్లాడుకోండి. మాట్లాడుకున్న తరువాత you come to some conclusion. We will go to the next question.

ఉ.10.50

(అంతరాయం)

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు: డబ్బులెప్పుడిస్తారో చెప్పమనండి సార్.

మిస్టర్ స్పీకర్: ఆ సంబంధిత ఎమ్మెల్యేలందరితో మాట్లాడి వారి ఒపీనియన్ తీసుకొని ...

(అంతరాయం)

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు: అధ్యక్షా, అప్పుడేంతేలదు సార్, అసెంబ్లీలోనే కేసులెత్తివేయమని చెప్పండి సార్.

(ఈ సందర్భంలో గౌరవ సభ్యురాలు శ్రీమతి ఎ.అన్నపూర్ణ గారు స్పీకర్ పోడియం వద్దకు రాసాగారు)

MR.SPEAKER: Annapurna Garu, Please go back to your seat.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు: అధ్యక్షా, ఆ డబ్బులెప్పుడిస్తారో మంత్రిగారిని చెప్పమనండి. అదేవిధంగా రైతుల మీద పెట్టిన కేసులు ఎత్తివేయమని చెప్పండి.

మిస్టర్ స్పీకర్: ఈ వారంలో గాని, వచ్చే వారంలో గాని మీరంతా కూర్చొని మంత్రిగారికి సజెషన్స్ ఇవ్వండి. ఆ డబ్బులు ఏవిధంగా రావాలో, they will take proper action. I will have to adjourn the House for Tea break if you come like this.

(అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్: ఆ కేసులకు సంబంధించిన విషయాలు మంత్రిగారు, మీరూ మాట్లాడుకోండి. మీరందరూ.. ఆ ప్రాంతానికి చెందిన గౌరవ సభ్యులందరూ..

(అంతరాయం కొనసాగింపు)

అన్నపూర్ణమ్మగారు దయచేసి మీ సీట్లోకెళ్లి కూర్చోండి. It is an important issue. Please go back to your seat.

(అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్: ఇంకొక ఇంపార్టెంట్ క్వశ్చన్ ఉందండి.

(ఈ సందర్భంలో గౌరవ ప్రతిపక్ష సభ్యులు తమ సీట్లలో నిలబడి, “ రైతుల మీద పెట్టిన కేసులు ఎత్తివేయాలి, ఎర్ర జొన్న రైతులకు డబ్బులు ఇవ్వాలి” అని నినాదాలు చేస్తూ సభకు తీవ్ర అంతరాయం కలిగించసాగారు)

(ఈ సందర్భంలో గౌరవ సభ్యురాలు శ్రీమతి ఎ.అన్నపూర్ణ గారు స్పీకర్ పోడియం వద్దకు వచ్చి బైఠాటాయించారు. అనంతరం విపక్షాలకు చెందిన మరి కొందరు గౌరవ సభ్యులు శ్రీమతి ఎలిమినేటి ఉమామాధవరెడ్డి, శ్రీమతి తానేటి వనిత, శ్రీమతి హెచ్.హేమలత, శ్రీమతి డి.అనసూయ, శ్రీ ఇ.అనీల్ కుమార్ గార్లు స్పీకర్ పోడియం వద్దకు రాసాగారు)

MR.SPEAKER: Question Hour is over. The House is adjourned for Tea break for 15 minutes.

(The House then adjourned at 10.52 am for Tea break for 15 minutes)

(తేనీటి విరామానంతరం సభ తిరిగి 11.42 నిమిషములకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీమతి ఎ. అన్నపూర్ణ, హెచ్. హేమలత, టి. వనిత, డి. అనసూయ మరియు పి.ఆర్.పి.కి చెందిన శ్రీ ఇ. అనిల్ కుమార్‌లు స్పీకర్ పోడియంవద్ద బైఠాయించి ఉన్నారు.)

MR. SPEAKER: Please resume your seats. Please go back to your seats. Once you go back to your seats I will ask the Minister to give his reply.

శ్రీ పి. శ్రీనివాసులురెడ్డి: గవర్నమెంట్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోమనండి. జి.ఓ. ఇంప్లిమెంట్ చేయమని చెప్పండి.

MR. SPEAKER: Please go back to your seats. The House is not in order. I will not ask the Minister to answer unless you go back to your seats.

(ఈ సందర్భంగా స్పీకర్ పోడియంవద్ద బైఠాయించిన తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీమతి ఎ. అన్నపూర్ణ , హెచ్. హేమలత, టి. వనిత, డి. అనసూయ మరియు పి.ఆర్.పి.కి చెందిన శ్రీ ఇ. అనిల్ కుమార్‌లు పోడియంను వదలి తమకు కేటాయించిన సీట్లలో ఆశీనులయ్యారు.)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: తమ ఆదేశాల ప్రకారం సంబంధిత ఏరియాలో ఉన్న శాసనసభ్యులతో, జిల్లా మంత్రి సుదర్శన్‌రెడ్డిగారు, ఇన్‌ఛార్జ్ మంత్రి శ్రీధర్‌బాబుగారు మరియు మా ఆఫీసర్స్, లోకల్ ఆఫీసర్స్ అందరినీ కూర్చోపెట్టి వారి ఒపీనియన్ తీసుకుంటాము. ఈ రోజు ఈ క్వశ్చన్ రాకపోయినప్పటికీ ఈ విషయమై I want to call for a meeting. We will see that it will be resolved soon.

మిస్టర్ స్పీకర్: ఎప్పుడు మీటింగ్ పెడతారు?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: వచ్చే వారం మీటింగ్ పెడతాను.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు: స్పెసిఫిక్‌గా చెప్పమనండి.

MR. SPEAKER: Before Wednesday, he will conduct the meeting. Now Condolence Motion.

## సంతాప తీర్మానములు

This House places on record its deep sense of sorrow on the demise of Sri Katta Ram Reddy, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

1. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ కట్టా రామ్ రెడ్డి గారి మృతి పట్ల

Sri Katta Ram Reddy, represented to the Legislative Assembly from Nalgonda Constituency during 1952-57 as first Legislative Member. He strived hard for the development of his Constituency. He was 94 years. He passed away on 26th July, 2009.

This House places on record its deep sense of sorrow on the demise of Sri Ankem Prabakar Rao, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

**2.** ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ అంకం ప్రభాకర్ రావు గారి మృతి పట్ల

Sri Ankem Prabhakar Rao represented to the Legislative Assembly from Krishna district, Malleswaram Constituency during 1983. He served as Minister for Labour and Employment in the Cabinet of Sri N.T. Rama Rao. He strived hard for the development of his Constituency. He was 76 years. He passed away on 31st July, 2009.

Let us observe two minutes silence, as mark of respect to the departed soul.

(The House then observed silence nem con for two minutes)

(అంతరాయం)

MR.SPEAKER : No Zero Hour today. We are running short of time. Tomorrow we will have it.

శ్రీ పి. రాములు: మహబూబ్‌నగర్ పరిస్థితి ఒక్కసారి ఆలోచించండి. మహబూబ్‌నగర్ జిల్లాలో పశుగ్రాసంలేక పశువులు చనిపోతున్నాయి.

(ఈ సందర్భంగా ఎండిపోయినటువంటి గడ్డిని గౌరవసభ్యులు శ్రీ పి. రాములు తనకు కేటాయించిన సీటువద్ద నిలబడి సభలో ప్రదర్శించారు.)

MR. SPEAKER: Ramulu garu, You are a senior Member. You also worked as a Minister.

డా. ఎన్. జనార్దనరెడ్డి: పశుగ్రాసం లేదు, పశుగ్రాసం సప్లై చేయమనండి.

MR. SPEAKER: Please take your seat. It is not proper to get all these things in the House. This time is going into your party's account. You will be losing your time.

(అంతరాయం)

డా. ఎన్. జనార్థనరెడ్డి: అధ్యక్షా,..................(అంతరాయం)

MR. SPEAKER: Please sit down. Please take your seat. The earmarked time for your party is 3 hours 15 minutes. Already your party has exhausted 3 hours 11 minutes. Left over time is 4 minutes. Now, discussion on Budget, Chandrasekhara Reddy garu.... please start your speech.

(ఈ సందర్భంగా శ్రీ పి. రాములు మరియు ఇతర తెలుగుదేశంపార్టీకి చెందిన శాసనసభ్యులు తమకు కేటాయించిన సీట్లలో ఆశీనులయ్యారు.)

## 2009-2010 సంవత్సరానికి ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు)

### 2009-2010 సంవత్సరానికి ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) పై ఎనిమిదవరోజు

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి(వనపర్తి): అధ్యక్షా, నాకు మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. నేను వైండప్‌లో ఉన్నాను. నాపట్ల సానుభూతితో ఉంటారని అనుకుంటున్నాను. ఈనాడు రక్షాబంధన్ సందర్భంగా హౌస్‌లో ఉన్న సోదరీమణులకు, హౌస్ బయట ఉన్న సోదరీమణులకు నా తరపున, మా పార్టీ నాయకుని తరపున రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. నిన్న నేను మాట్లాడేప్పుడు ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీస్‌గురించి మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేశాను. హాస్పటల్స్‌లో కాన్పులు అయితే మనం ప్రోత్సాహకాలు ఇస్తాము. ఇదివరకే ఇవి చాలా పెండింగ్‌లో ఉన్నాయి. అవి క్లియర్ చేయలేదు. ఆ డబ్బులు ఇవ్వాలి. కుటుంబ నియంత్రణ ఆపరేషన్స్ చేయించుకుంటే ఇన్‌సెంటివ్స్ ఇస్తారు. అవి కూడా చాలా పెండింగ్‌లో ఉన్నాయి. వాటన్నింటినీ నేను ఇక్కడ క్వోట్‌చేస్తే టైమ్ సరిపోదు. 2005లో ఇవ్వవలసినవి 2007లో ఇచ్చారు. 2007లో ఇవ్వవలసినవి ఇంకా ఇవ్వటంలేదు. దయతో వాటిగురించి ఆలోచన చేయండి.

మ. 11.50

ఉపాధి హామీ పథకానికి సంబంధించి నేను 31వ తేదీన డౌన్‌లోడ్ చేసుకున్న సమాచారం ప్రకారం రాష్ట్రంలో ఇప్పటికే రూ.6,833 కోట్లు ఖర్చు పెట్టినట్లుగా వుంది. ఈ సందర్భంగా జనరేట్ అయిన పనిదినాలను చూస్తే యావరేజ్‌గా 2009-2010 సంవత్సరానికి సంబంధించి వంద రోజులకు గాను 38 రోజులుగా వున్నది. దీని మీద దృష్టి సారించాల్సిన అవసరమున్నది. దీని గురించి నేనెందుకు చెబుతున్నానంటే ఇది మ్యాసివ్ ప్రోగ్రాం. ఈ చట్టాన్ని పార్లమెంట్‌లో పాస్ చేసినప్పుడు కూడా పార్లమెంటు సభ్యునిగా నేను మాట్లాడాను. ఇంత మ్యాసివ్ ప్రోగ్రాంకు సంబంధించి మనం సరైన నెట్ వర్క్ పెట్టుకోలేక పోయాం. వాళ్లకు సరైన మెన్ గాని మెటీరియల్ గాని, స్కిల్డ్ ఆఫీసర్స్ గాని లేరు. దీనికి సంబంధించి రూ.6,800 కోట్లు మనం ఖర్చు పెడుతున్నప్పుడు ఈ పథకం ఎవరి చేతుల్లో వుందని మనం ఒకసారి ఆలోచన చేయాలి. గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా పని చేసే వారికి నెలకు రూ.2,500/- 3,000/- ఇస్తున్నారు. ప్రతి మండలానికి ముగ్గురు టెక్నికల్ అసిస్టెంట్లు, ఒక అడిషనల్ పి.ఓ, ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్లు వీళ్లు ఎవ్వరు కూడా పర్మినెంట్ ఉద్యోగులు కారు, కేవలం వీరిని అవుట్ సోర్సింగ్ ద్వారా తీసుకున్నారు. ఇంత పెద్ద మ్యాసివ్ ప్రోగ్రాంను ఎవరి చేతుల్లో పెట్టామన్నది ఒకసారి ఆలోచన చేయాల్సిన అవసరమున్నది. దీనికి అకౌంటబిలిటీ సౌకర్యం లేదు. ఇందులో అవకతవకలు జరిగినప్పుడు ఎక్కువలో ఎక్కువ ఏం చేస్తున్నారంటే వారిని రిమూవ్ చేస్తున్నారు. రిమూవ్ చేసినా వారికి వచ్చే నష్టం వుండదు ఎందుకంటే అప్పటికే లక్షలు గల్లంతైన సందర్భాలు వున్నాయి.

లైన్ డిపార్టుమెంట్లు అయిన పంచాయతీరాజ్ గాని ఇరిగేషన్ గాని తీసుకుంటే రూ.5,000 కోట్లు వుంటే ఇందులో ఎంతో మంది సి.ఇలు, ఎస్.ఇలు, ఇ.ఇలు, డి.ఇలు, ఏ.ఇలు రక రకాల సిబ్బంది వుంటారు. ఇంత పెద్ద ప్రోగ్రాంకు నెట్‌వర్క్ సదుపాయం పెట్టుకోలేక పోయం. NREG Act, Sec.17 చూసినట్లైతే సోషల్ ఆడిట్ మ్యాండేటరీ అది కూడా పబ్లిష్ చేయాలి. Under Section 18 it is the responsibility of the State Government to provide the necessary official machinery అని వున్నది. దీని మీద మంత్రిగారు కూడా దృష్టి పెడతారనుకుంటున్నాను. సెక్షన్ 17, 18 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికే బాధ్యత వున్నది. ఇది కేంద్ర ప్రభుత్వం ఇచ్చే డిమాండ్ డ్రివెన్ ప్రోగ్రాం. ఈ ప్రోగ్రాం క్రింద ఎంత డబ్బు ఖర్చు చేస్తే అంత డబ్బు తిరిగి వచ్చే అవకాశముంది. మూడు సంవత్సరాలలో నలభై రోజుల సగటుకు బదులు కరెక్ట్‌గా ఖర్చు పెట్టి వంద రోజులు గనుక జనరేట్ చేసి వుంటే దాదాపు పద్దెనిమిది వేల కోట్లు ఈ ఒక్క పథకం ద్వారానే మన రాష్ట్రానికి వచ్చి వుండేవి. అందువల్ల దీని గురించి ఆలోచన చేయమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా ఇది డిమాండ్ డ్రివెన్ ప్రోగ్రాం. ఎవ్వరు పని అడిగితే వారికి జాబ్ కార్డు ఇవ్వాలి. జాబ్ కార్డు ఉన్న వాళ్లందరికి పని ఇవ్వాలి. మొన్న గవర్నర్ గారి ప్రసంగంలో ఎక్కువగా కూలీలు వలసలు వెళ్లారని లోగడ పేరు గాంచిన జిల్లాలు ఇప్పుడు ఇతర రాష్ట్రాల నుంచి కూలీలను అద్దెకు తెచ్చుకుంటున్న స్థితికి వచ్చాయన్నారు. వీటికి సంబంధించి నా దగ్గర అనేకమైన క్లిప్పింగ్స్ వున్నాయి. నేను దీని గురించి కాంట్రవర్సీ చేయడం కాదు కాని పర రాష్ట్రాల వారే కాదు పర లోకం వారు కూడా ఇక్కడకు వచ్చి పని చేసుకుపోతున్నట్లుగా రికార్డులలో వస్తున్నది, ఇది నిజం, చదవమంటే నేను చదివి వినిపిస్తాను. చనిపోయిన వారి పేరు మీద బిల్లులు తీసుకుంటున్న సంధర్భాలు అనేకం వచ్చాయి.

అదే విధంగా రేషన్ కార్డులకు సంబంధించి మంత్రిగారు సచిన్ టెండూల్కర్‌కు కూడా కార్డు వున్నదని చెబుతున్నారు, అవి మన అఫీషియల్ మిషినరీ ఇచ్చిన కార్డులే కదా. మన పర్యవేక్షణలో నెలకు, మూడు నెలలకు ఒకసారి రక రకాల పరిశీలనలు, సమీక్షలు జరుగుతున్నాయి. మరి ఇవన్నీ ఏమయ్యాయి? అందువల్ల నేను విజ్ఞప్తి చేసేదేమిటంటే ఇంత పెద్ద మ్యాసివ్ ప్రోగ్రాంలో హ్యూజ్ అమౌంట్ ఇన్‌వాల్వ్ అయినప్పుడు ఎవరో బాధ్యత లేని వ్యక్తుల చేతులలో ఈ ప్రోగ్రాం వున్నది. దీనికి సరైన నెట్‌వర్క్ పెట్టాలి. కనీసం విలేజ్‌కు ఒకరినైనా బాధ్యత కల్గిన అధికారిని పెట్టండి, దీనికి అకౌంటబిలిటీ పెట్టండి, ట్రాన్స్‌పరెన్సీ వుండేటట్లు చూడండి.

అంతే కాకుండా ఆంధ్రప్రదేశ్ ఒక రోల్ మోడల్ అని చెబుతున్నారు, దేనికి రోల్ మోడల్ అండీ? ఇంత వరకు ఒక్క అస్సెట్ కూడా క్రియేట్ కాలేదు. అనంతపూర్ జిల్లాలో ప్రధాన మంత్రి గారు స్వయంగా బండమీదిపల్లి అనే గ్రామంలో ఈ ప్రోగ్రాంను ప్రారంభం చేశారు. ఆ గ్రామంలో కూడా సోషల్ ఆడిట్‌కు వెళ్లిన టీమ్‌ను ఆడిట్ చేయనివ్వమని స్కూల్ గదిలో వేసి మూసివేశారు.

అంటే స్కీమ్ ఎటు పోతుందనే విషయాన్ని కూడా ఒకసారి మీరు ఆలోచన చేయాలి. అంతకు ముందు కేంద్ర ప్రభుత్వంలో వున్న అనేక స్కీమ్‌లు RLEGP(Rural Landless Employment Guarantee Programme), NREP(National Rural Employment Programme) ఇన్ని రకాల కార్యక్రమాలన్ని మెర్జ్ చేసి చివరకు ఇప్పుడు National Rural Employment Guarantee Act క్రింద చేశారు.

నేను ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసేదేమిటంటే బాధ్యత గల వ్యక్తుల చేతుల్లో ఈ కార్యక్రమాన్ని పెట్టాల్సిన అవసరముంది. ఎందుకు మేం దీని గురించి ఇన్‌సిస్ట్ చేస్తున్నామంటే ఇటీవల డి.ఆర్.సిలో డా. నాగం జనార్దన్ రెడ్డి గారు ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజక వర్గంలో మూడు సంఘటనలు జరిగాయి. దీనికి సంబంధించి నేను ఒక ఊరి పేరు, జరిగిన సంఘటన గురించి చెబుతాను. పెద్దపల్లి గ్రామం, తెలికపల్లి మండలంలో రూ.69,89,830 కి పనులు జరిగినట్లుగా రికార్డులలో చూపెట్టారు. వాస్తవంగా అక్కడికి వెళితే కలెక్టర్ గారు ఇచ్చిన రిపోర్టు ప్రకారమే నామినల్‌గా పరిశీలించినపుడు తేలిందేమంటే ఒక పనికి రూ.9,45,459/-లు మంజూరు చేసినా అందులో లక్ష రూపాయలకు కూడా పనులు జరగకుండా డబ్బులు డ్రా చేసినట్లుగా కలెక్టర్ గారి నివేదికలో ఉంది. నేను మంత్రి గారికి సంబంధిత పేపర్లను పంపిస్తాను.

అదే విధంగా తాళ్లపల్లి గ్రామంలో పి.డి. డ్వామా గారు ఒక నోటీసు ఇచ్చారు. దీనికి సంబంధించి వెంటనే కేసులు పెట్టమని MPDO గార్కి నోటీసు ఇస్తే, సంవత్సరం క్రితం జరిగినా దానికి ఇప్పటి వరకు రికవరీ లేకపోగా, అందుకు కారకులపై కేసులు పెట్టకపోగా అదేమని మా శాసన సభ్యుడైన నాగం జనార్దన్ రెడ్డిగారు అడిగితే వారి మీద కేసు పెట్టడం జరిగింది. తప్పులు చేశారని అడిగితే అడిగిన వారి మీద కేసులు పెడుతున్నారు, తప్పు చేసిన వారినేమో వదిలేస్తున్నారు. ఈ స్కీమ్ గురించి మీరు ఒకసారి అధ్యయనం చేయండి. అదే తెల్కపల్లి మండలంలో నడిగడ్డ అనే గ్రామంలో EGS లో హార్టికల్చర్ పేరు మీద కూడా R.R.Act క్రింద రికవరీ చేయమని ఆర్డర్స్ వున్నాయి. ఒక్క పైసా రికవర్ చేయరు. దీని వల్ల మన వ్యవస్థ మీద మన ప్రజలకు నమ్మకం పోకుండా వుండాల్సిన అవసరం వున్నది.

ఉపాధి హామీ పథకం గురించి ఆ మధ్య ఒక మంత్రిగారు చెప్పిందేమంటే ATM card ద్వారా కూలీలకు ఎప్పుడంటే అప్పుడు డబ్బులు వస్తాయని. మనకు ఎవరికన్నా డబ్బులు అవసరం పడితే ఆ కార్డు పట్టుకుని వెళ్లి డబ్బులు తీసుకునే పరిస్థితి వచ్చింది. స్కీమ్ చాలా దుర్వినియోగమవుతున్నది. తప్పనిసరిగా బాధ్యత కల్గిన వ్యక్తిని ఎవరినైనా గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో పర్యవేక్షణకు పెట్టాలి, పారదర్శకంగా వుండాలన్నది నా డిమాండ్.

దయచేసి మంత్రి గారు వినాలి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఇచ్చే ఇన్‌స్ట్రక్షన్‌లు గాని, గృహ నిర్మాణంలో మీరు పంపించే ఇన్‌స్ట్రక్షన్‌లు గాని ఇంగ్లీష్‌లో వస్తున్నాయి. అందరికీ భాషాపరమైన ఇబ్బంది వుంది. అనవసరమైన ఇబ్బందులు వస్తున్నాయి. మనం తెలుగు భాషను పెద్ద ఎత్తున ప్రాపగేట్ చేస్తున్నాం. మనందరం కలిసి రక రకాలుగా పోరాడితే ఇటీవలనే తెలుగు భాషకు ప్రాచీన హోదా వచ్చింది. దీని గురించి మనం ఆలోచించాల్సిన అవసరం వున్నది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలోగాని గృహ నిర్మాణంలోగాని మీరు ఇచ్చే ఆర్డర్లన్నీ మాట్లాడితే కంప్యూటర్ ఆన్‌లైన్ అంటున్నారు, మేం డ్రా చేయడానికి వెళితే ఇంగ్లీష్ భాషలో వుంటున్నాయి. అవి క్రిందకు తీసుకెళితే ఎవ్వరికీ అర్థం కాని పరిస్థితి వుంటున్నది. దీని గురించి మీరు దృష్టిలో పెట్టుకోమని నేను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- చంద్రశేఖర్ రెడ్డి గారూ, తొందరగా ముగించండి.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి:- అధ్యక్షా, ఇంటరప్షన్‌లు లేకపోతే అయిదు, పది నిమిషాలలో పూర్తి చేస్తాను. ఇరిగేషన్‌కు సంబంధించి లక్ష అరవై వేల కోట్ల ప్రాజెక్టులను మనం కాంటెంప్లేట్ చేశాం. ఈ సంవత్సరం ఇచ్చింది 17,800 కోట్లు. ఇప్పటి వరకు కడుతున్నవెన్ని, కడుతుంటే కూలిపోతున్నవెన్ని అనేది కూడా మనం ఒకసారి ఆలోచన చేయాల్సిన అవసరం వుంది. EPC లో కాంట్రాక్టులు ఇచ్చేటప్పుడు ఇంతకు ముందు ఏం పద్ధతి వుండేదంటే టోటల్‌గా సర్వే గాని, ఇన్వెస్టిగేషన్ గాని, ఎస్టిమేషన్ గాని, డి.పి.ఆర్ గాని వాళ్లే తయారు చేసుకొని సి.ఇల కమిటీ కూర్చుని సమగ్రంగా చర్చించి పనులు అప్పగించేవారు. ఇప్పుడు పద్ధతి మారిపోయింది. ఇప్పుడు ఇ.పి.సి అనే కొత్త పద్ధతి ప్రకారం ఇంజనీర్లు, పొలిటీషియన్లు, కాంట్రాక్టర్లు అందరు కలిసి ముందు పని తీసుకుంటున్నారు. పని తీసుకున్న తర్వాత ఆ పనిని చేయడానికి ఇంకొక సబ్-కాంట్రాక్టర్‌కు, ఆ సబ్- కాంట్రాక్టర్ ఇంకొక సబ్-కాంట్రాక్టర్‌కు ఇస్తుంటే, చివరగా అసలు ఈ పని ఎవరి దగ్గర వుందో కూడా తెలియని పరిస్థితి. ఈ మధ్యన మేం ఒక వర్క్ సైట్‌కు వెళ్లినప్పుడు దీనికి ఎవరు ఒరిజినల్ కాంట్రాక్టర్ అంటే ఫలానాయన, ఆయన ఎవరికి ఇచ్చారంటే ఫలానాయనకిచ్చారని చెబుతున్నారు. ఇలా రక రకాలుగా చేతులు మారడం వల్ల నాణ్యత లోపిస్తున్నది. EPC system ను కూడా ఒకసారి తప్పనిసరిగా రెవ్యూ చేయాల్సిన అవసరమున్నది. ప్రాజెక్టులకు సంబంధించిన నాణ్యత గాని అకౌంటబిలిటీ గాని, వాటికి సంబంధించిన పేమెంట్లు గాని, వాటిలో వున్న లోపాల గురించి గాని మాట్లాడాలంటే మీరు ఎలాగైనా డిమాండ్లలో చర్చిద్దామంటారు.

మిస్టర్ స్పీకర్:- నేను అలా అనలేదండి.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః- నార్మల్‌గా నిన్న, మొన్న మీరు అన్నవి విన్నాను, అందుకనే అన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి మనం ఇచ్చే డబ్బు, మనం కాంటెంప్లేట్ చేసిన ప్రాజెక్టులు ఎన్ని సంవత్సరాలకు పూర్తి అవుతాయి? ఈ ప్రోగ్రాంల గురించి ఇంతకు ముందు విన్నది రెండు సంవత్సరాలలో ఎనిమిది ప్రాజెక్టులు, అయిదు సంవత్సరాలలో పద్దెనిమిది ప్రాజెక్టులు, మూడు సంవత్సరాలలో కొన్ని ప్రాజెక్టులు పూర్తి అయ్యాయా అన్నది మీరు ఒకసారి ఆలోచన చేయండి.

(అధికార పక్ష సభ్యులు పూర్తి అయ్యాయని అన్నారు)

అటు వైపు నుంచి అయ్యాయి. నాకు అభ్యంతరం లేదు కాని ఫీల్డ్ మీద అవ్వాలన్నదే నా డిమాండ్. కృష్ణా, గోదావరి అనే రెండు పెద్ద నదులు మనకున్నాయి. ఈ రెండు నదుల ద్వారా మనకు రావలసిన నీటిని నిరోధిస్తూ ఎగువ రాష్ట్రాలు అక్రమంగా ప్రాజెక్టులు కడుతున్నారు. గోదావరి నదిపై ఎగువనున్న మహారాష్ట్ర అక్రమంగా నిర్మిస్తున్న ప్రాజెక్టులకు వ్యతిరేకంగా మా సహచర సభ్యుడు, మిత్రుడు దయాకర్ మరియు ఇతర శాసన సభ్యులు పెద్ద ఎత్తున ఉద్యమం చేసి మా పార్టీ నాయకుని ఆధ్వర్యంలో ఢిల్లీ దాకా రైళ్లలో వెళ్లారు. మా వేదనంతా అరణ్య రోదన క్రింద మారింది. ఇవ్వాళ బాబ్లీ గాని ఇంకా మిగిలిన పదకొండు ప్రాజెక్టులు పూర్తి అయితే మన ప్రభుత్వంలోని నాయకులనే ప్రారంభోత్సవానికి ఆహ్వానించే పరిస్థితి వచ్చింది. మీరు దీని మీద దృష్టి పెట్టండి. SRSP ఎండిపోయే పరిస్థితి వచ్చి, దీని వల్ల అయిదు జిల్లాలు ఎడారిగా మారే పరిస్థితి వున్నది. దీని మీద ప్రభుత్వం తప్పనిసరిగా దృష్టి పెట్టాల్సిన అవసరం వున్న ది. తెలుగు దేశం ప్రభుత్వంలోనే వీటికి సంబంధించి జి.ఓలు వచ్చాయని నిందించడం కాదు, రాష్ట్రానికి సంబంధించిన హక్కులను ఎగువ రాష్ట్రాలు హరిస్తున్నాయి. మనం దిగువన వున్నాం. పైనున్న రాష్ట్రాలు నీటిని ఇంపౌండ్ చేస్తున్నారు. ఈ రకమైన అనర్థాలను నిరోధించకపోతే మనల్ని రాబోయే తరాలు క్షమించవు. మహారాష్ట్రలో అక్రమంగా ప్రాజెక్టులను కడుతున్నారు. మహారాష్ట్రలో, ఢిల్లీలో ప్రభుత్వం ఎవరిదుందో తెలుసు. మీరు దీని మీద ఒకసారి మనసు పెడితే ఈ పనులు ఆగిపోవా? మీరు ఖచ్చితంగా ప్రాజెక్టులను నిలబెట్టాల్సిన అవసరం ఉన్నదని నేను అందుకే అడుగుతున్నాను.

మ. 12.00

అదే విధంగా కృష్ణా నది మీద జనార్ధనరెడ్డిగారి నాయకత్వంలో ఒక టీమ్‌గా వెళ్లి చూసి వచ్చాము. 55 లింక్ కమ్ బ్యారేజిల పేరు మీద నిర్మించారు. మనం దగ్గరకు వెళ్లి చూసే వరకు మనకు అర్థం కాదు. మామూలు బ్రిడ్జి మాదిరి వుంది వెహికల్సు పాస్ అవుతావుంటాయి దగ్గరకు పోయి చూస్తే అన్ని షట్టర్సు పెట్టి వున్నారు. అసలు క్రిందకు నీరు వచ్చే పరిస్థితి లేదు. దాని మీద పవర్ ప్రాజెక్టులు మన నాయకులే తీసుకుంటే మేము ఎవరికి చెప్పుకోవాలి? నేను ఖచ్చితంగా డిమాండ్ చేస్తున్నాను ఇట్లాంటి ఇల్లీగల్ ప్రాజెక్టులను మనం చూస్తూ చూడనట్లు వదిలివేస్తే క్రిందకు రావలసిన నీళ్లు రావు. మీరు కాంటింప్లేటు చేసిన ప్రాజెక్టులు అన్ని

కూడా చివరకు చిన్నచిన్న వర్షాలు వస్తే స్విమింగ్ పూలుగా మిగిలిపోతాయి కాని వ్యవసాయనికి పనికిరావు అని ఈ సందర్భంగా నేను మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. సంవత్సరం, సంవత్సరం ఎట్లా ఆదాయాన్ని పెంచుకోవాలో ఎక్స్‌సైజ్ పాలసీ మీరు ఇచ్చారు. వాటర్ పాలసీ ఇవ్వరా? వాటర్ పాలసీ గురించి మీరు ఆలోచన చేయరా? జిల్లా వాళ్లు మీరు కొట్టుకోండి, నియోజకవర్గంలో మీరు కొట్టుకోండి, ఆ ప్రాంతం వాళ్లు కొట్టుకోండి ఇది ఏమి అప్రోచ్. ఈ వాటర్ మీద హోలిస్టిక్ అప్రోచ్ ఒకటి ఉండాలి. ప్రభుత్వాన్ని నేను అడుగుతున్నాను. మనం ఇవాళ కేంద్ర ట్రిబ్యునల్ దగ్గరకు పోతున్నాము. what is the policy? కనీసం ఒకసారి ప్రతిపక్షాలతో షేరు చేసుకోరా? గతంలో మేము అధికారంలో వున్నప్పుడు బాధ్యతగా పనిచేశాము. మా నాయకుడు ప్రతి సందర్భంలో బాధ్యతగా పనిచేశారు. ఒకసారి హోలిస్టిక్ అప్రోచ్ కోసం ఎందుకు ఆలోచన చేయరు? వాటరు మీద విధానం లేకపోవడమే మన విధానం అనుకోవడం అన్యాయం . ఎన్.టి.ఆర్. ముఖ్యమంత్రిగా వుంటే సెక్రటేరియట్‌కు పోకుండా రోడ్డు మీద ఆయనను ఆపినాము. అస్యూర్డు వాటర్, ఎన్.టి.ఆర్., వాటర్ ఈజ్ అస్యూర్డు అన్నారు. మీరు అస్యూర్డు వాటర్ అన్నారు. ఇవాళ ఏమైనది అని మేము అడుగుతున్నాము హోలిస్టిక్ అప్రోచ్ ఉండాలి What is the water policy as far as Krishna and Godavari rivers is concerned?

పాలార్ ప్రాజెక్టు ఉదంతం మనం చూస్తున్నాము. ఈ రోజు తమిళనాడు వాళ్లు మన మీద ఒక ఇస్యూ చేస్తున్నారు. తమిళనాడు అసెంబ్లీలో పార్టీ రహితంగా అందరు చర్చిస్తున్నారు. పాలార్ ప్రాజెక్టు మీద మనం ఎందుకు సరైన నిర్ణయం తీసుకోలేకపోతున్నాము? ఇవాళ మనకు న్యాయంగా రావలసింది ఎర్స్ట్‌వైల్ మనం కలసి వున్నప్పుడు మనకు వాటర్ రైట్సు వున్నాయి. అది కుప్పం ఇతర ప్రాంతాలకు వచ్చే ముఖ్యమైన ప్రాజెక్టు. దానిని పూర్తి చేయించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. అదే విధంగా వంశధార మన పొరుగు రాష్ట్రాలతో ఎందుకు ఇన్ని సమస్యలు వస్తున్నాయి ఒకసారి ఆలోచన చేయవలసిన అవసరం వుంది. మనకు కావలసిన విషయాల మీద పొరుగు రాష్ట్రాలలో పవర్ అనుమతులు వస్తున్నాయి. కాని రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో మాత్రం తాత్సారం జరుగుతుంది. అన్యాయం జరుగుతుంది అది మన వైఫల్యం క్రింద నేను భావిస్తున్నాను.

(అంతరాయం)

పవర్ విషయం ఎవర్ని అన్నా ఒకర్ని బాధ్యతగల మంత్రిగారిని పెట్టి పవర్ గురించి ప్రత్యేకంగా దృష్టి పెట్టుకోవచ్చు. మనకు ఇదివరకు హైడల్ పవర్ వుండేది, థర్మల్ పవర్, నాన్ కన్వెన్షనల్ అనేది ఆ రేషియో ఉంటుండేది. ఇవాళ ఎట్లా పడిపోయింది. మనకు హైడల్ జనరేషన్ ఏమిటి? జనరేషన్ కాస్టు ఏమిటి? థర్మల్ పవర్ కోసం పోతున్నాము, ఓపెన్ కాస్టు మైన్సు అంటున్నాము అవి అన్నీ అనర్థాలు వస్తున్నాయి , ఒకసారి ఆలోచన చేయండి. ఇవాళ మనకు వున్న పవర్ ఎంత? మనం కాంటింప్లేట్ చేసిన ప్రాజెక్టులలో, ఈ లిఫ్టు ఇరిగేషన్, మీరు పెట్టపోయే తుంపర్ల బిందు సేద్యం ప్రాజెక్టుల పేరు మీద మీరు చెబుతున్నారు. వాటికి ఎంత పవర్ కావాలి? ఏదన్నా ఆలోచన వుందా? దానికి సంబంధించిన కార్యక్రమాలు అందుతున్నాయా? మొన్న రేవంతరెడ్డి చెప్పారు వాస్తవం . పైన ప్రాజెక్టులు కడుతున్నారు, మనం క్రింద కాలువలు త్రవ్వుతున్నాము. నీళ్లు వస్తాయా? వస్తే ఈ లిఫ్టులు పనిచేస్తాయా? పనిచేస్తే పవర్ ఎంత కావాలి? దానికి కావలసిన అప్రోచ్ ఎట్లా వుంది? కోఆర్డినేషన్ వుందా అని నేను అడుగుతున్నాను. ఇవాళ వేలాది ట్రాన్సుఫారాలు గ్రామీణ ప్రాంతాలలో ఎన్నికల సందర్భంగా మీరు పంపిణీ చేశారు. బొమ్మల మాదిరిగా అరుగుల మీద వుంటున్నాయి. వాటి మీద గ్రామాల్లో రకరకాలుగా పిల్లలు ఆడుకొనే పరిస్థితి ఉన్నది. ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాలోనే 860 ట్రాన్సుఫారాలు చార్జీ కాకుండా ఇళ్ల ముందర ఉండిపోయాయి. దీనికి మెటీరియల్ కావాలి, మా జిల్లా మంత్రులు మొన్న అస్యూరెన్సు

కూడా ఇచ్చారు. ఇట్లాంటివి రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో వున్నాయి. ట్రాన్సుఫార్మర్సులో కొత్త సిస్టమ్ వచ్చింది ఎవరికి అర్థం కాలేదు. ట్రాన్సుఫారాలు డ్రా చేసేది కూడా కాంట్రాక్టరుకు ఇచ్చారు. ఇదివరకు ఎప్పుడు లేదు. డ్రా చేయడానికి ఒక కాంట్రాక్టరు ఆయన 5 శాతం డిపాజిట్ చేయాలి. 6 నెలలు తరువాత ఎరక్టు చేసి తీసుకోవాలి. ఆయన ఎవరి చేత చేయిస్తున్నాడు, రైతులతోనే చేయిస్తున్నాడు. ట్రాన్సుఫారాలను తీసుకొని పోయి ఊర్లల్లో పెడుతున్నారు. మెటీరియల్ వచ్చేవరకు 6 నెలలు తరువాత ఆయన ఇఎండి పేరు మీద డ్రా చేసుకుంటున్నాడు. కొంచెము దృష్టి పెట్టమంటున్నాను.

వ్యవసాయనికి 2008-09 సంవత్సరంలో 4,093కోట్ల 71 లక్షల రూపాయలు ఇచ్చారు, ఈ సంవత్సరం 2,612 కోట్ల రూపాయలు ఇచ్చారు. వ్యవసాయనికి ప్రాధాన్యత పెరిగినట్లా? రఘువీరారెడ్డిగారు మేము ఎక్కడన్నా బయట అంటే విపరీతంగా మమ్మలను తిట్టడానికి ఉపయోగిస్తున్నారు. కొంచెము శాఖ మీద దృష్టి పెట్టమని చెప్పి ఆయనకు విజ్ఞప్తి చేస్తున్నాము. ఆ బడ్జెటులోనే అన్ని వున్నాయి హార్టీకల్చర్, సెరీకల్చర్, ఫ్లోరికల్చర్, రకరకాల కల్చర్సు వచ్చాయి ఎక్స్పెప్టు అగ్రికల్చర్, ఈ రాష్ట్రంలో అన్ని జరుగుతున్నాయి.

మే, 14, 2004 సంవత్సరం మీకు గుర్తు వుంటుంది రాజశేఖరరెడ్డిగారు లాల్‌బహుదూర్ స్టేడియంలో ప్రమాణ స్వీకారంచేసిన రోజున చేసిన ఉపన్యాసంలో రేపటి నుంచి రైతుల ఆత్మహత్యలు వుండవు అన్నారు. మేము బహుశ ఆపివేస్తారని అనుకున్నాము. ఇప్పటికే 5,800 మంది చనిపోయారు నిన్న మొన్న 5 మంది చనిపోయారు. ఆదే విధంగా ఒక సిస్టమ్ పెట్టాము, అగ్రికల్చర్ ఆఫీసర్సును తీసివేశారు, ఏక్స్‌టెన్షన్ ఆఫీసర్సు లేరు. ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లలో ఆదర్శ రైతులు వచ్చారు. మీరు ఆదర్శ రైతుల కోసం ఎకనమిక్ సర్వే పేజి 26లో , 49,068 మందిని పెట్టారు. ఒక్కొకరికి నెలకు వెయ్యి రూపాయలు ఇస్తున్నారు. అది ప్రతి నెల 3వ సోమవారం, ఇప్పుడు రెండు వేల రూపాయలు చేశారని అంటున్నారు, వాళ్ల చేతుల్లో వుంది, వాళ్ల పార్టీ కార్యకర్తలకు ఇచ్చుకుంటున్నారు. అయితే రైతుకు ఏమైనా ప్రయోజనం జరగాలి కదా? ఆదర్శరైతులు అనే వాళ్లు నిజంగా రచ్చబండ మీద నిలబడి, వీళ్లు చెప్పే ఆదర్శరైతులను చూస్తే గుండెపగిలి చస్తారు.

నా రిక్వెస్టు ల్యాబ్‌లోని పరిశోధనలు అన్ని కూడా ల్యాండ్‌కు చేరాలి, ల్యాబ్‌కు పరిమితి కాకూడదు ల్యాండ్‌కు చేరాలి. మీ జిల్లాలో చిత్తూరు, మదనపల్లిలో టమాటాలు రోడ్డు మీద పోసి ట్రాక్టర్లతో తొక్కివేస్తున్నారు. బత్తాయిలు ఒక దగ్గర రేటు రాలేదని తొక్కివేస్తున్నారు, కొబ్బరికి ధర రాలేదని అంటున్నారు. అసలు డిమాండ్‌కు సప్లయికి మధ్య అంతరం వుంది అన్నది వాస్తవం . దయచేసి దీని మీద దృష్టి పెట్టండి. Otherwise, I am doing injustice to my party and to the people. దీని మీద తప్పనిసరిగా దృష్టి పెట్టాలి.

ముఖ్యమంత్రిగారు ఒక సందర్భంలో మా నాయకుడ్ని అన్నారు, నాకు పాఠాలు చెబుతావా అని. దీని సందర్భంగా ఇటీవలనే నేను చదివాను '' సాధారణ గురువు బోధిస్తాడు, మంచి గురువు వివరిస్తాడు, శ్రేష్టమైన గురువు నిరూపిస్తాడు, గొప్ప గురువు అందరిలో కూర్చొని వుంటాడు '' ఈ రకమైన స్ఫూర్తి కావాలంటే మాకు అభ్యంతరం లేదు.

యువజన సంక్షేమానికి 2008-09 సంవత్సరంలో 89 కోట్ల 14 లక్షల రూపాయలు ఇచ్చారు. ఈ సంవత్సరం 19 కోట్ల 24 లక్షల రూపాయలు ఇచ్చారు, ఇంత డ్రాస్టిక్‌గా తగ్గితే యువజన సంక్షేమం ఎట్లా వస్తుంది?

శాంతిభద్రతలు రాష్ట్రంలో చాలా దారుణంగా వున్నాయి. ఇతర దేశాల వాళ్లు కూడా రాష్ట్రానికి పోవాలా లేదా అని ఆలోచన చేసే స్థితిలో వున్నారు.

అదే విధంగా హాస్టల్సు విషయానికి వస్తే రాష్ట్రంలో 2,358 హస్టల్సు వుంటే 1760 బిల్డింగ్స్ లేకుండా వున్నాయి.
మ.12.10

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః అధ్యక్షా, అంగన్‌వాడీల గురించి, మొత్తం 73,994 అంగన్‌వాడీలు వున్నాయి. వీటిలో 14,200 వున్నాయి. ఎప్పుడు పూర్తి చేస్తారు? మా మహబూబ్ నగర్ జిల్లాలో ఎంత దారుణమైన పరిస్థితి వుందంటే గడ్డిని ఆయన రెండు రోజులుగా తీసుకొని వస్తున్నారు. కారణమేమిటంటే మా జిల్లాలో పంటలు అని ఎండిపోతున్నాయి. ఒకసారి దృష్టిపెట్టమని విజ్ఞప్తి చేస్తున్నాను. చివరిగా అలెగ్జాండర్ గారు మనకు ఒకటి చెప్పారు. అలెగ్జాండర్ గారు ఈ ప్రపంచానికి ఇచ్చిన సందేశమేమి టంటే మనం ఎంత సంపాదించినా ఏమి చేసినా వెంబడి రాదు. అలెగ్జాండర్ గారు చనిపోయేటప్పుడు సైనికులకు ఒకటి చెప్పారు '' నన్ను శవపేటికలో పెడితే చేతులు బయటికి ఓపెన్‌గా పెట్టమని" ఎందుకు కారణమేమిటంటే '' ప్రపంచ విజేత అలెగ్జాండర్ గారు ఉత్తి చేతులతో పైకి పోయాడు" అని ప్రపంచానికి చాటి చెప్పడానికి. ఎందుకు సార్ సంపాదన మీద దృష్టి కొంచెం ప్రజల మీద దృష్టి పెట్టమని చెబుతున్నాను.

## 2009-2010 సంవత్సరానికి ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) చర్చ పై ఆర్థిక శాఖా మంత్రిగారి జవాబు

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, 2009-10వ సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత మాట్లాడినటువంటి గౌరవ పెద్దలు ఈ రోజు వరకు చంద్రశేఖర్ రెడ్డితో సహ కలిపి మొత్తం 17 మంది మాట్లాడారు. గౌరవనీయులు శ్రీ ముద్దుకృష్ణమనాయుడు గారు, శ్రీ శైలజానాథ్ గారు, శ్రీ కన్నాబాబు గారు, శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, శ్రీ టి. హరీష్ రావు గారు, శ్రీ అక్బరుద్దీన్ ఓవైసి గారు, శ్రీ ఎ.రేవంత్ రెడ్డి గారు, శ్రీ ఆనం వివేకనంద రెడ్డి గారు, శ్రీ కె. సాంబశివ రావు గారు, శ్రీ జి. కిషన్ రెడ్డి గారు, శ్రీ జూలకంటి రంగారెడ్డి గారు, శ్రీ డి. నర్సింహం గారు, శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గారు, శ్రీ కె. చిరంజీవి గారు, శ్రీ జె. రమేష్ గారు, శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి గారు, శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి గారు మొత్తం కలిపి 17 మంది మాట్లాడారు. వారందరికి కూడా కృతజ్ఞతా భినందనాలు తెలియజేస్తున్నాను. వారిలో కొంతమంది బడ్జెట్ గురించి ప్రస్తావన చేశారు. కొంతమంది బడ్జెట్‌తో సంబంధం లేనటువంటి ఏవేవో వారికి తోచినటువంటివి మట్లాడినారు. ఏవి మాట్లాడినా కూడా బడ్జెట్ మీద కొంచెం ప్రభావం వుంటుంది. కాబట్టే వారికి ఇచ్చినటువంటి టైమ్‌లో వారు మాట్లాడినారు. విమర్శించిన వారు ఎవరైనా వుంటే స్పెసిఫిక్‌గా ఆ విమర్శలను తీసుకొని కొంచెం ఆలోచించుదామనే భావనతో నేను వున్నాను. ఈ ప్రభుత్వం విమర్శలను సద్విమర్శలు

అయితే స్వీకరించి ఆలోచనలు చేసే దానికి సర్వ విధాల సిద్ధంగా మేము వుంటాము. గౌరవనీయులు చంద్రబాబు నాయుడు గారు మాట్లాడినా లేదా ఏదైనా సలహా చెప్పినా, అశోక్ గజపతిరాజు గారు చెప్పినా, జనార్ధన్ రెడ్డి గారు చెప్పినా ఎవరూ చెప్పినా కూడా సలహాలు అన్నీ మంచివి అయితే, అవి నిర్మాణాత్మమైనటువంటి ఆలోచనలు అయితే అవి తీసుకొనే ఆలోచన చేసే దానికి మా ఫంక్షన్‌ను పదును చేసుకునే దానికి ఆలోచన చేసే ప్రయత్నం చేస్తాము. సరే, ప్రతిపక్షంలో వున్నారు కాబట్టి అయిన దానికి కాని దానికి, మంచి అయినా కూడా కాదనే సందర్భాలు వుంటాయి. వాటిని వేరుగా ట్రీట్ చేయవల్సిన అవసరం వుంటుంది. అసలు ఈ బడ్జెటు ప్రవేశపెట్టినటువంటి తరుణం ఒకసారి ఆలోచించమని తమ ద్వారా సభ్యులను కూడా కోరుతున్నాను. ఏ ఒకరూ కూడా కాదనడానికి వీలు లేదనే నగ్న సత్యాన్ని మరిచిపోతున్నాము. ప్రపంచ వ్యాప్తంగా వచ్చినటువంటి ఆర్థిక సంక్షోభం ప్రభావం మన దేశముపైన, రాష్ట్రముపైన పడినటువంటి నగ్న సత్యాన్ని మనం గుర్తుపెట్టుకోవాలి. అయితే ఆ ప్రభావం పడినప్పటికి కూడా కొంత కఠినమైన ఎక్సర్‌సైజ్ చేసి ప్రజా సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలకు ఎక్కడెక్కడ కూడా కోత పెట్టకుండా అంతకు ముందు తీసుకున్న కరెక్ట్ అంచనాలను, కరెక్ట్‌గా చేసుకున్న అంచనాలను పెట్టుకొని అభివృద్ధికి దోహదపడే ప్రాజెక్టులు నీటిపారుదల ప్రాజెక్టులు కానివ్వండి, పరిశ్రమలు కానివ్వండి, మౌలికసదుపాయాలు కానివ్వండి ఇలాగా అనేకరకాలైన కార్యక్రమాలు చేయడం కోసం ఒక బ్యాలెన్స్ ఎఫర్ట్ చేశాము. మొదట ఆదాయాన్ని అంచనా వేసుకుంటాము. మన దగ్గర రు.1,03,000 కోట్ల వ్యయంతో ఈ బడ్జెట్ ప్రవేశపడుతున్నామనంటే బహుశ ఏ ఒకరూ అనుకోరనే అనుకుంటున్నాను. రు.1,03,000 కోట్లు మా ఇనుప పెట్టెలో వున్నట్లు, వాటిని తీసి నేను డిపార్టుమెంట్‌లకు పంచుతున్నట్లు, పంచడంలో తక్కువ పంచుతున్నట్లు ఎవరూ అనుకోరని నేను అనుకుంటున్నాను. బడ్జెట్‌లో ఆదాయాన్ని అంచనా వేస్తాం, అదేవిధంగా ఖర్చులను కూడా, మనకు ఇంత ఆదాయం వస్తే, ఇంత ఖర్చు పెడుదామనే ప్లానింగ్ వీటిలో కొద్దిగా ఎక్కడైన వ్యత్యాసాలు వుంటాయి. బడ్జెట్‌లో మీరు ప్రొవిజన్ పెట్టుకున్న కార్యక్రమాలు కాకుండా, సంవత్సరం మధ్యలో ఆ బడ్జెట్‌లో ప్రొవిజన్ పెట్టుకున్న హెచ్చు తగ్గులైన కొన్ని కొత్త కార్యక్రమాలకు ఏమైనా ప్రొవిజన్ పెట్టినా, సప్లిమెంటరీ డిమాండ్స్ అందుకే ఆ ప్రొవిజన్‌లో పెట్టారు. అయితే ఈ బడ్జెట్‌ను మన రాష్ట్రమే కాదు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ చూసిన తర్వాత మన రాష్ట్రంలో బడ్జెట్‌ను తయారు చేసుకున్నాము. కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు రియలైజ్ అయి వచ్చిన డబ్బు లేదా కేంద్ర ప్రభుత్వ ఇతరత్రా పథకాలు గత సంవత్సరంలో ఏ మోతాదులో పెట్టారు, ఈ సంవత్సరం ఏ మోతాదులో పెట్టారు, మన రాష్ట్రానికి ఎక్కువగా రియలైజ్ చేసుకోవడానికి ఎక్కువగా అవకాశం వుందా, లేదా అని కూడా చాలా జాగ్రత్తగా అంచనా వేసి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రజెంటేషన్ తర్వాత అందిన సమాచారాన్ని కూడా సేకరించుకొని మన బడ్జెట్‌ను రూపొందించడం జరిగిందనే మాట నేను మనవి చేస్తున్నాను. జనరల్‌గా ప్రపంచ వ్యాప్తంగా వచ్చినటువంటి మెల్ట్‌డౌన్‌లో మన దేశంలో పడిందనే మాట నేను మరొకసారి గుర్తుచేస్తున్నాను. కొంతమంది ఆ వాస్తవాన్ని గుర్తించకుండా అది ఏమి లేదలే అనే వారు వుంటే నేను వారికి ఏమి సమాధానం చెప్పలేను. కాని, సత్యాన్ని అంగీకరిస్తే మన దగ్గర కూడా వున్నది ఆ ప్రభావం. ఉదహరణకు తీసుకుంటే ఇండస్ట్రీస్ సెక్టార్స్, ఎక్స్‌పోర్ట్స్ ఓరియంటెడ్ ఇండస్ట్రీస్ కొన్ని వున్నాయి. ప్రత్యేకంగా ఇక్కడ ఉత్పత్తి అయ్యే వస్తువులను ఇతర దేశాలలో విక్రయించడం తప్ప, వాటిని దేశంలో ఎక్కడా విక్రయించడానికి ఆస్కారం వుండదు. అలాంటి ఎక్స్‌పోర్ట్స్ ఓరియంటెడ్ యూనిట్స్ ఈ రోజు టోటల్‌గా ఫంక్షనింగ్ లేకుండా ఆగిపోయిన మాట దయచేసి గుర్తుపెట్టుకోవాల్సిందిగా కోరుతున్నాను. కారణం ఏమిటంటే విదేశాలలో ఈ ప్రభావం భారీగా పడి వారు బుక్ చేసినటువంటి ఆర్డర్స్‌ను అన్నింటిని కూడా రిజెక్ట్ చేసి, మేము ఈ పరిస్థితులలో డెలివరీ చేసుకోలేమని అంటు వుంటే అవి అన్ని ఆగిపోయి, అక్కడ ఒకరకంగా నిరుద్యోగ సమస్య వస్తున్నది. వారికి వ్యాపారం లేకుండా పోతున్నది. దాని ప్రభావం వల్ల సెంట్రల్‌కు అయితే

ఎక్స్‌సైజ్ డ్యూటీ, మనకు అయితే స్టేట్ ట్యాక్సెస్ రావాలి. వడ్డీలలో కోత పడుతుంది. అలాగే, ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్టుమెంట్స్ వున్నాయి. వడ్డీలు గతంలో వచ్చినట్లు కూడా లేదు ఈ వేళ, కొంత ప్రభావం తక్కువ వుంది. ఫారిన్ ఇన్వెస్టుమెంట్స్ వస్తాయి. వాటిలో కూడా కొంత మాంద్యం కనబడుతున్నది. కొందరైతే ఇక్కడ పెట్టినటువంటి ఇన్సూరెన్స్ ఇన్వెస్టుమెంట్స్‌ను మేము వెనుకకు తీసుకుంటాం, మాకు అవసరం వుందనే మాట కూడా అంటున్నారు. అందువల్ల ఓవరాల్‌గా మ్యాన్యుఫ్యాక్చరింగ్ సెక్టార్ మీద ఈ ప్రభావం స్పష్టంగా కనబడుతున్నది. ఆ ప్రభావం వల్ల మనకు వచ్చినటువంటి ఆదాయం గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి వచ్చే ఆదాయం ఈ రోజు తగ్గింది. మనకు పంపిణీ చేసే దాంట్లో రు.500 కోట్లు తగ్గింది. మన రాష్ట్రానికి మనం అంచనా వేసుకున్న ఆదాయంలో కొంత తగ్గే ఆస్కారం వున్నది. కాబట్టే ఓట్ ఆన్ అకౌంట్‌లో రు. 1,05,000 కోట్లు పెట్టి, ఈ సారి రు. 1,03,000 కోట్లకే తగ్గించడం జరిగింది. అందువల్ల పెద్దలు చిరంజీవి గారు ఒక మాట అన్నారు. మీరు ఇంకా రియలిస్టిక్‌గా వుండి సరైనటువంటి అంచనాలు వేసుకొని రఫ్‌గా రు. 90,000 కోట్లకు పెట్టి వుంటే బాగుండేదని, వారి సలహా కూడా మేము కాదని అనడం లేదు. మామూలుగా మనం టేకప్ చేసినటువంటి ప్రోగ్రామ్స్ ఎఫెక్ట్ కాకుండా వుండాలి. మనం అంచనా వేసుకోనేటప్పుడు కొంచెం కష్ట పడి పని చేసి, యంత్రాంగాన్ని పటిష్టపరిచి ఎక్కడ లీకేజెస్ లేకుండా చేసి రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకునే ప్రయత్నం చేద్దామనే పట్టుదలతో మేము ఆమేరకు అంచనా వేసుకున్నాము. గత అయిదు సంవత్సరాలుగా ఆర్థిక వనరుల నిర్వహణలో మనకు మనమే సెల్ఫ్ రెగ్యులైజేషన్స్‌ను పెట్టుకొని ఎఫ్ఆర్‌పిఎమ్ యాక్ట్‌ను ఖచ్చితంగా అమలు చేసినటువంటి రాష్ట్రాలలో మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని గౌర్వపడుతున్నాను.
మ.12.20

సార్, 2005కు ముందు అంటే ఎఫ్ఆర్‌బిఎం చట్టం రాకముందు రాష్ట్రానికి కావలసిన మేరకు ఆనాడు ప్రభుత్వంలో ఎవరున్నా కూడా, కావలసిన మేర బజార్లో డబ్బు ఎవైలబిలిటీ వుంటే మనం డబ్బు తెచ్చుకోడానికి వీలుంటుంది. కాని ఎఫ్ఆర్‌బిఎం చట్టం వచ్చేక అప్పు తెచ్చుకోడానికి కూడా స్పష్టమైన నిబంధన ఉంది. మన జిఎస్‌డిపి మీద 3 శాతం కంటే ఎక్కువ అప్పు తెచ్చుకోకూడదు. అప్పు తెచ్చుకోకపోవడమే కాదు, ఎవరికైనా రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ ఇస్తే గ్యారంటీ ఇచ్చిన మొత్తం కూడా అప్పు తెచ్చుకున్న మొత్తంలో కలిసిపోతుంది. వారు 3 శాతం అంటే 3 శాతమే. గత సంవత్సరం ప్రపంచ ఆర్థిక మాంద్య కారణంగా కొన్ని రాష్ట్రాలు 6 శాతం కావాలని కోరాయి. కాని మనం కాస్త లిబరల్‌గా ఆలోచించమని కోరాము. 4 శాతం దేశం మొత్తం మీద రాష్ట్రాలకు జిఎస్‌డిపి మీద రుణం తెచ్చుకోవచ్చునని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వారికి కావలసిన ఋణం 6 శాతం వరకు వెళ్లి తెచ్చుకోడానికి వెసులుబాటు కల్పించుకున్నారు. కేంద్ర ప్రభుత్వం వేరు. రాష్ట్రాలకు సంబంధించి 4 శాతం ఇస్తే, 4 శాతం తెస్తూ వున్నాము. మనం మామూలుగా రెవిన్యూ లోటును 2009 మార్చి 31కి జీరోకి తీసుకురావాలి. కాని అంతకు ముందే 2006-07 లోనే రెవిన్యూ లోటును పూడ్చి, మిగులు సాధించాము. ద్రవ్యలోటును 3 శాతం తెచ్చుకోవచ్చునన్నారు. 2006-07 నాటికి 2.10 శాతం పరిమితం చేసుకోవడంతో బాటు ఇదే విధానాన్ని తర్వాతి సంవత్సరాలలో కూడా ఇప్పటి వరకూ సక్సెస్‌ఫుల్‌గా ఇంప్లిమెంటు చేస్తున్నాము.

మన రాష్ట్రానికి వచ్చే ఆదాయ మార్గాలు స్థూలంగా అందరికీ తెలిసినవే. పన్నుల రూపంలో వచ్చేవి. పన్నేతర ఆదాయం. మూడవది కేంద్ర ప్రభుత్వం ఇచ్చే గ్రాంట్సు అనండి, పంపిణీలో వచ్చే వాటా అనండి. నాల్గవది, పరిమితికి లోబడి మనం అప్పు తెచ్చుకునేది. ఈ నాలుగూ ఆదాయ మార్గాలు. అధ్యక్షా, ఇప్పుడే నేను మనవి చేశాను, ఎఫ్ఆర్‌బిఎం చట్టం వచ్చేక ఈ సంవత్సరమే కాదు, గత సంవత్సరం వరకూ, మీరు రూ.8

వేల కోట్లు అప్పు తెచ్చుకోవచ్చునని, ఎఫ్ఆర్బిఎం చట్టం ప్రకారం అవకాశం ఉన్నప్పటికీ, సాధ్యమైనంత వరకూ ఎకానమీ మెజర్సు ఇంప్లిమెంటు చేసి, రూ.6 వేల కోట్లకు తగ్గించి ఆ నిబంధనను అంగీకరిస్తూ వచ్చాము. రిజర్వు బ్యాంకు అంగీకరిస్తూవున్నా తగ్గించి తెచ్చాము. అలా 3 సంవత్సరాలూ కూడా తగ్గించి రుణాలు తెచ్చిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. మొన్న ఈ రెసిషన్ వచ్చాక కేంద్ర ప్రభుత్వాన్ని మనం అడిగింది ఒక్కటే. పోయిన ఫిబ్రవరిలో ఒక మాట అడిగేము. జిఎస్డిపి మీద 3 శాతానికి లోపల తక్కువ తెచ్చిన ఆ ఫిగర్ ఈ 3 సంవత్సరాలలో ఏదైతే ఉందో ఆ ఎక్యూమ్లేటెడ్ ఫిగర్నైనా మాకు అవకాశం ఇవ్వండి అని అడిగితే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా లెవెల్లో అది సాధ్యం కాదు, ఫైనాన్షియల్ ఇయర్ ఏ ఇయర్కి ఆ ఇయరే పరిమితం, పాతది తెచ్చుకోవడానికి అవకాశం లేదు అన్నారు. అంటూ 3.5 శాతం వరకూ ఇచ్చారు గత సంవత్సరం. ఈ సంవత్సరం 4 శాతం వరకూ ఇచ్చారు.

డా.ఎన్. జనార్ధనరెడ్డి :(ట్రెజరీ బెంచీల నుద్దేశించి) కొట్టండి చప్పట్లు.

శ్రీ కె. రోశయ్య : జనార్ధనరెడ్డి గారూ, నా రిక్వెస్టు ఒకటే. కొంచెం నేను ఎక్స్ప్లనేషన్ చేసేంతవరకూ ఓపిక పట్టు. విను. మీరేం చేయాలో మీరు చెయ్యండి. వీళ్లు ఏం చెయ్యాలో, కొట్టాలో అక్కర్లేదో, ఎవరిని కొట్టాలో మీరు చెబుతారెందుకు? ఆ ఇబ్బంది మీకెందుకు? మీ నాయకుణ్ణి అడగండి చేయమంటారేమో ఆ పని?

అధ్యక్షా, 2008-09లో మేము భూములు అమ్మకం ద్వారా రూ.12 వేల కోట్లు వస్తుందని ఒక అంచనా వేసి, బడ్జెటులో చూపించిన విషయం అధ్యక్షా ఇది. మేము బడ్జెటులో పెట్టకుండా, ఎవరికీ చెప్పకుండా, బ్యాక్డోర్ వ్యాపారం కాదిది.

డా. ఎన్. జనార్ధనరెడ్డి : అవి కూడా చాలా చేశారు.

MR.SPEAKER; Please resume your seat. Please don't disturb while Finance Minister is speaking on budget. It is an important discussion.

శ్రీ కె. రోశయ్య : చంద్రబాబు నాయుడు గారూ, ప్రతిపక్ష నాయకులుగా మిమ్మల్ని ప్రార్థిస్తున్నాను. వారిని కంట్రోలన్నా చెయ్యండి. లేకపోతే కాస్త బయటకు వెళ్లి విశ్రాంతి తీసుకుని రమ్మనైనా చెప్పండి. నేను వివరణ ఇస్తున్నాను. విన్నాక, చివరి చాప్టర్లో అప్పుడు మీరు ఉత్సాహంగా వద్దురు లోపలకు. అప్పుడు ఏం మాట్లాడాలంటే అది మాట్లాడుదురు గాని. నేను చెప్పినట్లు వినొద్దు పోనీ. స్పీకరు గారు చెప్పినట్లు వినండి, లేదా ప్రతిపక్ష నాయకులుగా మేము గౌరవించే చంద్రబాబు నాయుడు గారు చెప్పినట్లు వినండి.

అధ్యక్షా, రూ.12 వేల కోట్లతో అంచనా వేసుకున్నాం. కాని అవకాశం లేకపోయింది. దీనికి భూములు అమ్మేరు, ఖజానాలో పెట్టారు అంటూ రకరకాలుగా వచ్చాయి. అధ్యక్షా, నేను సాక్ష్యాధారాలతో చెబుతున్నాను. మొట్టమొదటి జీవో భూములు ప్రభుత్వానికి కాదు, అక్కడక్కడ చెదురుమదురుగా వున్నాయి, వీటిని కాపాడటం కష్టంగా వుంది, కనుక వీటిని ..

డా. ఎన్. జనార్ధనరెడ్డి : ఘోరం సార్ ఇది. సార్. పాయింటాఫ్ ఆర్డర్.

( ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

MR. SPEAKER: Please sit down. You will have clarification. You can talk in that. Please note down all your points. You will have clarifications. You can talk in that.

శ్రీ కె. రోశయ్య : ఒక్క మాట. దయచేసి, జనార్ధనరెడ్డి గారు గాని, రమణ గారు గాని, అందరు మిత్రుల్ని ప్రార్థిస్తున్నాను. నేను అమ్ముకోవడం సబబు, అమ్ముకోవడమే పని, మీరు అమ్మేరు కాబట్టి మేము అమ్ముతున్నామని చెప్పడం లేదు. అసలు భూముల అమ్మకం ఎట్లా వచ్చింది, దాని పుట్టుపూర్వోత్తరాలు చెబుతున్నాను. 1995లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక జీవో జారీ చేసింది. ఆ జీవోలో ప్రభుత్వ భూములు అక్కడక్కడ ఉన్నాయి. అవి అన్యాక్రాంతం అవుతున్నాయి. వీటిని రక్షించుకోవడం కష్టంగా వుంది. కనుక వీటిని అమ్మి ఆ ధనాన్ని ట్రెజరీలోకి తీసుకుందామని 1995లో అనుకున్నాం సార్.

రెండవది, దాని కంటిన్యుయేషన్‌లో 2002లో మరొక జీవో ఇచ్చారు. ఆ రెండు జీవోల టైములో కూడా రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి కాలేదు. ప్రతిపక్ష నాయకులుగా వున్నారు.

( డా.ఎన్. జనార్ధనరెడ్డి నుంచి అంతరాయం)

నాకు జవాబు చెప్పడానికి అనుమతిచ్చారు. నా టైములో డిస్టర్బు చేయకండి. నేను 2 జీవోల గురించి చెప్పాను. ఆ రెండు జీవోలూ లేవని ప్రూవ్ చేస్తే, నాకు ఏ శిక్ష అయినా ఈ సభ విధించండి. నాకు అభ్యంతరం లేదు.

అధ్యక్షా, ఇటీవలి కాలంలో కూడా మీరు చూస్తున్నారు. 5 సంవత్సరాల కాలంలో ఈ ప్రభుత్వం పని చేసిన కాలంలో ఒక్క పన్ను కూడా వేయకుండా ఒకటి. ఆర్టీసీ ఛార్జీలు ఈ 5 సంవత్సరాలలో ఒక్కసారి కూడా పెంచకుండా రెండు. ఎలక్ట్రిసిటీ టారిఫ్ ఒక్క పైసా కూడా పెంచకుండా మూడు.

మ. 12.30

ఇవి గాక సార్, గవర్నమెంట్ లోకి వచ్చిన మొదటిరోజునే రైతులు కరెంటు బిల్లులు రూ. 1287 కోట్లు చెల్లించాల్సి వుంటే వాటిని రద్దు చేసినటువంటి ప్రభుత్వం , కేంద్ర ప్రభుత్వ పథకం కింద ......

శ్రీ డి. నరేంద్ర కుమార్ : అధ్యక్షా,

( అంతరాయం )

శ్రీ కె. రోశయ్య: నరేంద్ర గారూ , కొంచెం ఓపిక పట్టండి. తర్వాత మాట్లాడుదురు గాని. మీరు మాట్లాడవద్దు అనడం లేదు. మీకు సమయం వచ్చినప్పుడు మాట్లాడతారు. తర్వాత సమయం తీసుకుని మాట్లాడతారు. నేను చెప్పే మాటలు వినడానికి కొంచెం తయారు కండి.

ఇప్పుడే, వినడానికే నీరసపడితే కష్టం .   కూర్చోండి. అవి పెట్టుకోవడం వరకూ బాగానే వుంది దీనికి పని పెట్టకుండా వుండండి.   టాక్సెస్ వేయకుండా , సార్ ...

( తెలుగు దేశం పక్షం నుండి అంతరాయం)

MR.DEPUTY SPEAKER: You will have your time for clarifications. Please sit down. దయచేసి కూర్చోండి మీరు. ముద్దు కృష్ణమ నాయుడు గారూ మీరు తర్వాత అడగండి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, వారు మాట్లాడినంత సేపూ క్వైట్‌గా కూర్చున్నాను.

శ్రీ ఇ. దయాకర రావు : అధ్యక్షా, అధ్యక్షా, వారు .....

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : దయాకర్ గారూ ప్లీజ్ సిడౌన్.

శ్రీ కె. రోశయ్య : నరేంద్ర గారూ మొదటిలోనే రెచ్చగొట్టి మళ్లా నేను ఒక పరుషమైన మాట అని .....

( అంతరాయం)

కొంచెం ఆగండి. మిమ్మల్ని జనం అక్కడ కూర్చోమని పంపిస్తే , మీరు నేను మాట్లాడ తాను మైకు యివ్వండి మంత్రి గారితో అంటే నీకు ఎలా యిస్తారయ్యా? జనం నిన్ను అక్కడ కూర్చోమంటే, నాకు మైకు యివ్వండి , నాకు బెంచీ యివ్వండి, ఆ కుర్చీ యివ్వండి అంటే ఎవరు చెబుతారు?

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు : అధ్యక్షా,

SRI D. NARENDRA KUMAR: Sir,

MR.DEPUTY SPEAKER: Narendra Kumar Garu, I am naming you. Let us not intervene like this. Please sit down. Do not disturb the proceedings. Please sit down.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య : నాయుడు గారూ, యిప్పుడు ఎందుకు చివరకు మాట్లాడు కుందాము. చాలా వున్నాయి. మాట్లాడదాము. ఓపిక పట్టండి. కాస్త ఓపిక పట్టండి. ఇప్పుడే సహ నాన్ని కోల్పోకండి. నిస్సత్తువ రావద్దు. కొంచెం వినండి. మీ స్ట్రెంగ్త్ అంతా కూడా ప్రిజర్వు చేసు కుని మాట్లాడటానికి అవకాశం , సమయం వచ్చినప్పుడు మాట్లాడుదురుగాని.

(అంతరాయం )

MR.DEPUTY SPEAKER: Where are we going? I am advising the Members to please maintain restraint. మీరు వినండి. నోట్ చేసుకోండి. క్లారిఫికేషన్సు అప్పుడు అడగండి. మధ్యలో ఇలా ఇంటర్వీన్ చేయడం మంచిది కాదు. ప్లీజ్ సిట్ డౌన్. దయచేసి కూర్చోండి. జనార్ద నరెడ్డి గారూ కూర్చోండి. I will not allow.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, యాక్ట్యువల్‌గా మేము అదే లైనులో పన్నులు వేయకుండా డైరె క్టుగా ప్రజల మీద భారం పడుతుంది. వారికిప్పటికే మోయలేనంత భారం వుంది. ఇంకా వేసి, వోవర్ బర్డెన్ చేయడం మంచిది కాదనే ఉద్దేశ్యంతో టాక్సెస్ పెంచడం లేకుండా, ప్రజల తాలూకు ....

( అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : చంద్రబాబు నాయుడు గారూ, please advise your Members to maintain some restraint. Let us not have running commentary. I advise both sides. You advise your Members. What is this? I request all the Members to maintain restraint.

శ్రీ కె. రోశయ్య : నా ప్రసంగం కొనసాగాలంటే తమ నుంచి సహకారం రావాలి. ఎవరైతే తరచు లేచి అడ్డగిస్తున్నారో ముందు వాళ్లను ఏం చేస్తారో, కాస్త బైటకు వెళ్లి విశ్రాంతి తీసుకోమ నండి. (శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు నుద్దేశించి) మీరు మాట్లాడుతున్నపుడు నేను వింటూ కూర్చున్నాను. ఖచ్చితంగా.. మీ ఇష్టం అనుకుంటున్నారా? అధ్యక్షా.

MR.DEPUTY SPEAKER: Is that what you want? It is very very important part of the proceedings. Please sit down. ఓపికతో వినండి దయచేసి. వినండి మీరు. కూర్చోండి. Please sit down. I perfectly understand your feelings. మీరు కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ప్రజల మీద డైరెక్టుగా భారం వేయకుండా, ప్రజల తాలూకువే దురాక్రమణకు గురవుతున్న వాటిని కలెక్టర్సు మీటింగులో మూడు సంవత్సరాల నాడే ఒక ఆదేశం ఇవ్వడం జరిగింది. గవర్నమెంట్ ల్యాండ్సు ఎక్కడైతే ఉన్నాయో వాటిని ఎన్‌క్రోచ్ చేస్తున్నారు, కొన్ని చోట్ల అనెలిజిబుల్ పర్సన్సు కూడా ఎన్‌క్రోచ్ చేస్తున్నారు. పెద్ద పెద్ద వాళ్లు కూడా చేస్తున్నారు. వాటిని ప్రొటెక్టు చేసేదానికి ఫెన్సింగ్ గాని, కాంపౌండు వాల్సు గాని కట్టండని చెప్పాము. అలా చేయించాం కూడా. కొన్ని వున్నాయి. వాటిని దురాక్రమణకు గురి కాకుండా సేవ్ చేసి, వాటిని అమ్మితే అది కూడా ఓపెన్ బిడ్సు ద్వారా బాగా రేటు వస్తుందనుకున్న రోజులలో, భూమి వున్న రోజు లలో అన్నీ పబ్లిక్ ఆక్షను ద్వారా కొంత డబ్బు సేకరించవచ్చునని తలపెట్టడం జరిగింది. కాని ఆ బూమ్ తగ్గిపోయిన తర్వాత ఆర్థిక మాంద్యం వచ్చేక, మేము ఆశించిన విధంగా అ వైపు ఆదాయం రాలేదు. అయినా కూడా, ఆదాయం రాకపోయినా, ప్రజల మీద నేరుగా భారం వేద్దామనే సాహసం

మాత్రం మేమెప్పుడూ చేయలేదు. చేయకుండానే ఎఫ్ఆర్బిఎం కండిషన్సుని అన్నీ కూడా చేస్తూ, ఒకటి అధ్యక్షా, మేము ప్రధానంగా మంత్రివర్గంలో కూర్చున్నపుడు ముఖ్యమంత్రి గారు ఇచ్చిన సూచన ఏమిటంటే, మన దగ్గర ఆర్థిక స్తోమతు తగ్గినపుడు, ఆదాయం తగ్గినపుడు ....

(ప్రతిపక్షాల నుంచి అంతరాయం)

MR.DEPUTY SPEAKER: You are unnecessarily leading to a situation where it will be highly irresponsible and disrespectful. అలా చేయవద్దు మీరు. కొంచెం రిస్ట్రెయిన్ అబ్జర్వు చేయమని పదే పదే చెబుతున్నారు కదా. ఓపిక పట్టండి మీరు.

శ్రీ రోశయ్య : అధ్యక్షా ..

(అంతరాయం)

MR.DEPUTY SPEAKER: I am really surprised that you are continuing this. It is not going to help us also. దయచేసి కోఆపరేట్ చేయండి ఛైర్‌తో.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి నెంబరాఫ్ స్కీమ్సున్నాయి. జెఎన్ఎంయుఆర్ఎం కాని, ఎఐపిపి కాని, బిజెఆర్ఎఫ్ కాని, ఆర్కెవివై కాని, ఐఎవై కాని, ఆర్ఎవై కాని ఇట్టి పధకాల కింద మనం ఇదివరలోనే బాగానే వాడుకుంటున్నాం. బాగానే లివరైజ్ చేసుకోగలుగుతున్నాం. ఈ సంవత్సరం మన ఆదాయం తగ్గింది కాబట్టి, మరి కొంత ఎఫర్టు పెట్టి, కేంద్ర ప్రభుత్వం నుంచి స్పాన్సర్ అయిన స్కీమ్సు తాలూకు ప్రయోజనాన్ని మన రాష్ట్ర ప్రజలకు ..

మ.12.40

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

మిస్టర్ డిప్యూటి స్పీకర్: మినిస్టర్ గారు, ఇగ్నోర్ చేయండి.

శ్రీ కె.రోశయ్య: సార్, ఇది సంస్కారవంతమైనటువంటి పద్ధతా!

(ప్రతిపక్షపార్టీ సభ్యుడైన శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు గారిచే సభకు అంతరాయం)

MR.DEPUTY SPEAKER: I can perfectly understand. ఇప్పుడు, a very serious part of the proceedings, you are taking it up in a lighter manner. ఈ విధంగా అయితే హౌస్ సజావుగా నడవదండి.

శ్రీ కె. రోశయ్య: నాయుడు గారు, మీరు ఇద్దరు నవ్వుకోండి, ఇద్దరు కౌగిలించుకొండి, నాకేమి అభ్యంతరం లేదు. మాట్లాడకుండా కూర్చుంటే చాలు. మీరు ఇంత సీనియర్ సభ్యుడవై వుండి, నేను మాట్లాడుతున్నప్పుడు మధ్యలో మీ మాటలేంటండి?

మిస్టర్ డిప్యూటి స్పీకర్: సిరియస్ సబ్జెక్టును మీరంత ఈజీగా, చులకనగా తీసుకుంటే ఎట్లా?

శ్రీ కె. రోశయ్య: మీకు అంత ప్రేమ వుంటే పోయి కౌగలించుకొండి. ఎవడు వద్దన్నాడు?

మిస్టర్ డిప్యూటి స్పీకర్: ప్లీజ్ కూర్చొండి. సభకు ఆటంకం కల్గించడం ఏమి పద్ధతండి?

SRI AKBARUDDIN OWAISI: Sir, the Hon'ble Minister can ignore and continue.

SRI K. ROSAIAH: Akbar, my incapacity is while all our friends are on the heels, I can't speak. That's my weakness. Please understand.

(అంతరాయం)

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయడు: సార్, మేము మాట్లాడేటప్పుడు, మీరు మమ్మల్ని అడ్డగించి, మమ్మల్ని శాపనార్థాలు పెట్టిన సందర్భాలు వున్నాయి కదా!

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య: ఇప్పుడు కాదు కదా! మీరు పాతవి ఇప్పుడు ఎందుకు ప్రస్తావిస్తారు?

మిస్టర్ డిప్యూటి స్పీకర్: ముద్దుకృష్ణమ నాయుడు గారు, Is that what you want to do now? మీరు కూడా అదే చేయాలనుకుంటున్నారా ఇప్పుడు. Do not go in those lines. మినిస్టర్ గారు మాట్లా డండి.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఈ స్కీమ్స్ క్రింద లివరేజ్ ఎక్కువ చేసుకోవాలనే ఉద్దేశంతో మేము ఆలోచన చేసి, ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ తీసుకుని జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం (జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ పట్టణ నవీక రణ మిషన్) క్రింద గత సంవత్సరం అంటే 2008-09వ సంవత్సరంలో మనం సాధించినటువంటి మొత్తం ఎంత? ఇంకా కొంత అదనంగా అంటే ఒక 50 పర్సంటా, 30 పర్సంటా, ఎలా తీసుకురాగలుతాం. అలాగే, ఎ.ఐ.బి.పి. క్రింద గత సంవత్సరం వచ్చిన తోడ్పాటు కంటే, ఈ సంవత్సరం నంబర్ ఆఫ్ ప్రాజెక్ట్సు వున్నాయి. ఎ.ఐ.బి.పి.క్రింద ప్రతి ప్రాజెక్టు మేము మొదలుపెట్టేవి ఇవ్వమంటే, ఇవ్వరు అధ్యక్షా. వారికి వున్నటువంటి గైడ్ లైన్స్ ప్రకారంగా కొంచెం అడ్వాన్స్‌డ్ స్టేజిలో వుంటే, దానికి అర్హత కల్గితే మనకు సహాయం వస్తుంది. అలాంటి అర్హతలు కల్గించడానికి స్పెషల్ ఎఫర్ట్స్ పెట్టమని, అలాగే, మిత్రులు చెప్పినట్టుగా, ఎన్.ఆర్.ఐ.జి. పి. క్రింద చంద్ర శేఖరరెడ్డి గారు చెప్పినట్టుగా, బాగానే వాడుకున్నాం. కానీ, వాటిల్లో కొన్ని పొరపాట్లు జరిగినాయని వారన్నారు. అలా పొరపాట్లు ఏవైనా ప్రభుత్వం దృష్టికి వస్తే, వాటిని సరిదిద్దడానికి ప్రయత్నం చేస్తుంది. అలాగే, నిన్న వారు ఆరోగ్య శ్రీ పథకానికి సంబంధించి కూడా నాలుగైదు ఇన్‌స్టెన్సెస్ తెలిపారు. ప్రతి ఇన్‌స్టెన్స్‌కు కూడా నేను, ఏమి జరిగింది, ఏమిటని జవాబు చెబుతాను. అలాగే, వీటిల్లో కూడా అధికారులు ఏమైన అక్రమాలు చేసి వుంటే, చర్య తీసుకోవడానికి ప్రభుత్వం వెనుక, ముందు ఏమి ఆలోచించనక్కర్లేదు. విచారణ చేసి తప్పు చేసిన వాళ్లను శిక్షిద్దాం.

అధ్యక్షా, మనకున్నటువంటి నిధులతోటే, రాష్ట్ర సొంత వనరులతో అన్నింటిని చేయలేం కాబట్టి ఈ రకంగా లివరైజ్ చేసుకుందామని అనుకున్నాం. బడ్జెట్‌లో అందుచేతనే మాచింగ్ షేర్ క్రింద రూ. 1189.00 కోట్లు పెట్టాం. దీని వలన కేంద్రం నుండి రాష్ట్రానికి రూ. 3536.00 కోట్లు నిధులు లభిస్తాయని మా అంచనా. ఇవి కాక దాదాపు రూ.8800.00 కోట్ల నిధులు నేరుగా వివిధ శాఖలకు అంటే, ఇందిరా ఆవాస్ యోజన, ఉపాధి

హామికి 2009-10వ సంవత్సరం ప్రణాళిక క్రింద సుమారు రూ.49000.00 కోట్లు రాష్ట్ర ప్రజల ప్రయోజనం కోసం ఖర్చు చేయడం జరుగుతుంది.

సార్, ఇప్పుడు, చాలా మంది గౌరవ సభ్యులు మాట్లాడుతూ, రాష్ట్రం అప్పులమయం అయిపో యిందనే మాటను.......

(ప్రతిపక్షపార్టీ సభ్యుల వైపు నుండి ''యస్'' అనగా, సభకు అంతరాయం)

మిస్టర్ డిప్యూటి స్పీకర్: మినిస్టర్ గారు,

శ్రీ కె.రోశయ్య: నేనేమి చెబుతున్నానండి, మీరు మాట్లాడారని చెబుతున్నాను. నేనేమి తప్పు చెప్పలేదే? కాదు యస్ అనక, మీరు మాట్లాడినటువంటి మాటను చెబుతుంటే, మీరేదో భుజాన వేసుకుని........

MR.DEPUTY SPEAKER: Minister Garu, try to ignore them.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నేను వాళ్లంత అనుభవం లేకపోయినా నేను శాసనసభ్యుడిగా సభలో వున్నాను. కానీ, ఈరకమైనటువంటి బిహేవియర్ నేను నేర్చుకోలేదు. ఎవరైనా మాట్లాడుతూ వుంటే, వాళ్లలాగ, ''యస్, నో'' అని నేను ఇటువంటి క్వశ్చన్ మార్కులు ఎప్పుడు పెట్టలేదు. ఏదైనా వుంటే, నేను స్పీకర్ గారి దగ్గర టైమ్ తీసుకుని, కఠినంగా మాట్లాడినటువంటి సందర్భాలున్నాయి, గట్టిగా మాట్లాడినటువంటి సంద ర్భాలు కూడా వున్నాయి, లేవని నేను చెప్పడం లేదు. కానీ, ఈ రన్నింగ్ కామెంట్రీ మాత్రం దయచేసి వద్దనే నా ప్రార్థన. రన్నింగ్ కామెంట్రీ మంచిది కాదు.

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER: O.K. We will leave it there.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులమయం చేసేసింది. వెనుకటి రోజుల్లో అలాంటి అప్పులేమి వుండేటటువంటిది కాదు. చాలా ప్రగతి పథంలో వుండేదనేటటువంటి మాట మిత్రులు కొంత మంది మాట్లాడడం జరిగింది. స్టాటిస్టికల్‌గా నేను చెబుతున్నాను. 1994-95వ సంవత్సరంలో జి.యస్.డి.పి.లో 18.46 శాతం వున్న అప్పును 2003-04వ సంవత్సరానికి అంటే మేము, డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసేనాటికి రాష్ట్ర అప్పు జి.యస్.డి.పి.లో 30.93 శాతానికి పెరిగింది. వారు బాధ్యతలు తీసుకున్నప్పటికి 18.46 శాతం వున్న అప్పు, వారు పదవి నుంచి వైదొలగి, రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేనాటికి జి.యస్.డి.పి.లో పర్సంటేజి వైజ్‌గా 30.93 శాతం పెరిగింది. దాన్ని మేం తిరిగి తగ్గించే ప్రయత్నం చేస్తున్నాం. 2008-09వ సంవత్సరంలో సవరించిన అంచనాల ప్రకారం జి.యస్.డి.పి.లో మొత్తం అప్పు 24.91 శాతం మాత్రమే.

(అధికార పార్టీ వైపు నుంచి సభలో చప్పట్లు)

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు: అధ్యక్షా, మంత్రి గారిని పర్సంటేజిలో కాకుండా అంకెలను ఫిగర్స్‌లో సభకు తెలియజేయమని చెప్పండి.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటి స్పీకర్: మీరు రిప్లైలో చెప్పండి ముద్దుకృష్ణమ నాయుడు గారు, మీ క్లారిఫికేషన్‌లో మళ్లీ మీరు మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, ఆదాయం పెరిగిందంటే, ఆదాయం పెరగకుంటే, ఖర్చు ఎట్లా పెరుగుతుందండి? ఆదాయం పెరిగింది, ఆదాయం పెరిగినా కూడా .........

(ప్రతిపక్ష పార్టీకి చెందిన సభ్యుడు, శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు గారిచే సభకు అంతరాయం)

మిస్టర్ డిప్యూటి స్పీకర్: మినిస్టర్ గారు,

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, పెద్దలు, గౌరవనీయులైన నాయుడు గారిని మీరు కంట్రోలైనా చేయాలి. లేకపోతే ఇంకోరకంగా ఏదైనా వారిపై చర్యనైనా తీసుకోవాలి. ప్రతి క్షణం ఇలాగే సభలో నిలబడి అంతరాయం కల్గిస్తే ఎట్లా? వారు చాలా అనుభవం కల్గినవారు. నేనేమి వారి అనుభవాన్ని తక్కువగా అంచనా వేస్తానా? వారు మామూలుగా లెక్చరర్‌గా పనిచేసారు, చదువుకున్నటువంటి వారు, చాలా పాపులర్ మ్యాన్. మొన్నటి వరకు మాతో వున్నాడు. ఇప్పుడు అక్కడ వున్నాడు. కాదు, సార్, రాజకీయాల్లో మార్పులనేవి వారికి ఒక్కరికే పరిమితం కాదు. చాలా మందిమి మారాం. ఇదేమి గొప్ప విశేషం కాదు. కానీ, మారిన తరువాత కొంచెం అణుకువగా నాలుగు రోజులు వుంటారు. మీరు అసలు మొదటి రోజే పెద్ద పంగనామాలు పెట్టుకుని మొదలు పెడితే ఎట్లా?

**(సభలో ప్రతిపక్షపార్టీకి చెందినటువంటి సభ్యులైన సర్వశ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు, దూళిపాళ నరేంద్ర కుమార్, మోత్కుపల్లి నరసింహులు తదితరులచే అంతరాయం)**

సార్, నేను నరేంద్ర పేరు ప్రస్తావించలేదు, నరేంద్ర గారి గురించి మాట్లాడలేదు. మీరు మీ ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడితే, ఇదేమి పొన్నూరు నియోజకవర్గం కాదు. ఇది శాసన సభ.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటి స్పీకర్: మినిస్టర్ గారు,

(అంతరాయం)

శ్రీ కె.రోశయ్య: నీవు మాట్లాడినప్పుడు ఏమి మాట్లాడినావయ్యా, నీవు మాట్లాడినప్పుడు ఎందుకు మాట్లాడలేకపోయావు. అధ్యక్షా, You have to control him.

మిస్టర్ డిప్యూటి స్పీకర్: యస్, మినిస్టర్ గారు మీరు అడ్రస్ చేయండి.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, .........

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER: Do not stretch it beyond a limit. నరేంద్ర గారు కూర్చోండి మీరు. మీరేంటండి? కూర్చోండి. You please sit down. I can hear as to what he is talking. You, please sit down.

(అంతరాయం)

కూర్చోండి మీరు. What is this? Are you talking to the Chair? Yes, Minister garu move the motion.

(INTERRUPTIONS)

దయచేసి కూర్చోండి. మినిస్టర్ గారు, ఒక్క నిమిషం, Let us not proceed further. హరీష్ గారు కూర్చోండి. నేను మాట్లాడతాను కదా! దయచేసి కూర్చోండి. In the interest of the House, I can advise the Members, to please observe restraint and this is my final advice. We have to be cooperative. We cannot go on like this. దయచేసి మీరు కొంచెం, observe some restraint. I will not make this observation again. I am advising the Members to maintain restraint.

(INTERRUPTIONS)

దయచేసి మినిస్టర్ గారు మాట్లాడుతున్నప్పుడు, మీరు వినండి. దాని తరువాత క్లారిఫికేషన్‌లో తప్పుకుండా మీరు అడగండి. యస్, మినిస్టర్ ఫర్ ఫైనాన్స్,

(అధికార పార్టీకి చెందిన సభ్యుడు మరియు గౌరవ మంత్రిగారైన శ్రీ ఎన్. రఘువీరారెడ్డి గారు మాట్లాడటానికి ప్రయత్నించారు)

మిస్టర్ డిప్యూటి స్పీకర్: వద్దులేండి రఘువీరారెడ్డి గారు, Let us not go into the subject. వద్దు లేండి.

(అంతరాయం)

No, I have made my observation. దయచేసి కూర్చోండి. యస్, మినిస్టర్ గారు మాట్లాడండి.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా,........

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER: That won't work. Leave it at that Muddu Krishnama Naidu Garu.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, నేను 1994-95వ సంవత్సరం........

**మ. 12.50**

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, నేను 1994-95 నుంచి అప్డేట్‌గా ఈ తారీఖు వరకు వుండే డెట్స్, జిఎస్‌డిపి పర్సెంటేజ్‌వైజ్ అన్నీ కూడా పక్కాగా గవర్నమెంటు కాగితాలు మీ దగ్గర ఉన్నాయి. అందరికీ కూడా వాటిని డిస్ట్రిబ్యూట్ చేయటం జరిగింది. నేనేదో కొత్తగా రాసుకొచ్చి తయారు చేసింది కాదు.

అధ్యక్షా, 1994-95లో 12,721 కోట్ల డెట్స్ వుంటే అనాడు జిఎస్‌డిపి 18.46 శాతం వుంది. 2003-04లో అంటే వారి పరిపాలనలో చివరి సంవత్సరం డెట్స్ రు. 58,770 కోట్లు అయితే రాష్ట్ర ఆదాయం రు. 1,90,017 కోట్లు కాగా పర్సెంటేజ్ 30.93 శాతం . అలాగే వరుస క్రమంగా చూసుకుంటే మేమొచ్చిన తరువాత 2004-05లో వారు కూడా కొంతకాలం పరిపాలన చేశారు. మేం కూడా చేశాం కాబట్టి అది ఇద్దరం పంచుకోవాల్సిన సంవత్సరం. ఆ సంవత్సరంలో 31.35 శాతం ఉంది. మేం పాలనలోకి వచ్చిన వెంటనే 2005-06 వచ్చేసరికి అది 29.38 శాతానికి తగ్గింది. 2006-07లో 27.02కి తగ్గింది. 2007-08కి 25.01కి తగ్గింది. 2008-09 రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో 24.91. 2009-10 బడ్జెట్ ఎస్టిమేట్స్‌లో డెట్స్ రు. 1,10,093కోట్లు కాగా ఆదాయం రు. 4,08,352 కోట్లు.......

(తెలుగుదేశం పక్ష సభ్యులచే అంతరాయం )

అధ్యక్షా, యాక్చ్యువల్‌గా మా వైపు చాలామంది కొత్త మిత్రులొచ్చారు. మా వారి కన్‌జంప్షన్ కోసం చెబుతున్నాను.(తెలుగుదేశం పక్షాన్నుద్దేశించి) వారు తెలిసిన వారు కాబట్టి వారి కోసం చెప్పటం లేదు. సార్, యాక్చ్యువల్‌గా.......

(తెలుగుదేశం పక్ష సభ్యులచే తిరిగి అంతరాయం)

అధ్యక్షా, ప్రపంచ వ్యాప్తంగా అంగీకరించిన సూత్రమేమంటే జిఎస్‌డిపితో డెట్ లింకయ్యి ఉంటుంది. జిఎస్‌డిపి ఎంత పెరిగితే.....

(జిఎస్‌డిపి అంటే ఏమిటి సార్ అని కొంత మంది అధికార పక్ష సభ్యులు ఈ సందర్భంగా ప్రశ్నించారు)

జిఎస్‌డిపి అంటే గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్ట్ అనగా రాష్ట్ర స్థూల ఆదాయం అని అర్థం. రాష్ట్రానికి వచ్చే పన్నులు, పన్నేతర ఆదాయం ఏవైతే ఉన్నాయో.......

(ఆర్థిక మంత్రి మరియు ముఖ్యమంత్రి నవ్వడం చూసి, శ్రీ జి.ముద్దుకృష్ణమ నాయుడు గారు బాగా నవ్వుకోండి అన్నారు)

MR.DEPUTY SPEAKER: You have to take it in a lighter vein Muddukrishnama Naidu garu.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : ముద్దుకృష్ణమ నాయుడు గారూ, I can understand your frustration. ఫ్రస్టేషన్ కాకపోతే ఎందుకంత..... ? ఓకె. ఫ్రస్టేషన్ లేదు ఆక్రోశం ఉందా?

శ్రీ జి.ముద్దుకృష్ణమ నాయుడు (మైక్ లేకుండా) : నాకేమీ ఇబ్బంది లేదు, ఫ్రస్టేషన్ లేదు.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : ఎట్లా సార్ ఇది? జనమంతా చూస్తున్నారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ ఎం.నరసింహులు, శ్రీ నాగం జనార్ధన్‌రెడ్డిలచే అంతరాయం)

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : అది కాదు నాయుడు గారూ, మీరేమో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని, అక్కడ ఉంటే మంత్రి పదవి వస్తుందని ఆ పార్టీలోకి పోయారేమో! నాకేమీ అభ్యంతరం లేదు. మొత్తం మీద తెలుగుదేశం పార్టీ కానీ, మీరు కానీ అధికారంలోకి రాలేక పోయారు. పదవి వస్తుందని ఆ పార్టీలోకి పోతే అది రాకపోయేసరికి మీరు ఎందుకంత ఫ్రస్ట్రేషన్ అవుతారు? అంత ఎమినెంట్‌గా కనపడేట్లు ఎందుకు బిహేవ్ చేస్తారు?

శ్రీ జి.ముద్దుకృష్ణమ నాయుడు : మైక్ ఇవ్వండి సార్, ముఖ్యమంత్రి గారు నా పేరు ప్రస్తావించారు కాబట్టి నేను రియాక్ట్ కావాలి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

సార్, ముఖ్యమంత్రి గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నేను మంత్రిగా పని చేశాను. అది వారికి కూడా తెలుసు. ఎన్‌టి రామారావు గారి ధర్మం వల్ల రాష్ట్రంలో ఆరేళ్లు మంత్రి పదవి చేశాను. నాకేమీ తక్కువ చేయలేదు. క్వశ్చన్ పేపర్ల లీకేజీ కారణంగా మంత్రి పదవిని తృణప్రాయంగా త్యజించిన వాణ్ణి. మంత్రి పదవే కాదు, వారు డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్ పదవి ఇచ్చినా తీసుకోని వాణ్ణి. ఎన్నికలకు ఏడు నెలల ముందు ఎంఎల్‌ఏ పదవికి కూడా రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరిన వాణ్ణి. ఒకవేళ నేను మంత్రినయి ఉంటే మూడవ లైన్‌లో కూర్చోబెట్టేవారు. కానీ ఇవాళ నేను మొట్టమొదటి లైనులోనే ఉన్నాను. నాకేమీ బాధ లేదు. ప్రతిపక్ష నాయకుడుగా నాకు మంచి పేరు తెచ్చుకోవాలనే తపన తప్ప రూలింగ్ పార్టీలో ఉండి పైరవీలు చేసుకోవాలని ఎప్పుడూ ప్రయత్నం చేయలేదు. అది ముఖ్యమంత్రి గారికి తెలుసు, వారి ఆత్మకు తెలుసు. నేను ఏదన్నా తప్పుడు పని చేసి ఉంటే నిలదీయండి. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో నాలుగున్నర సంవత్సరాలు ఎంఎల్‌ఏగా పని చేశాను. ఏదైనా ఫేవర్ కోసం గానీ పైరవీ కోసం గానీ ఆయన దగ్గరకు వెళ్లి తప్పుడు పని చేశానేమో ఆయన్ని మనస్ఫూర్తిగా చెప్పమనండి. I am ready for it. మంత్రి పదవి లేనంత మాత్రాన నాకేమీ బాధ లేదు. దేవుడి దయ వల్ల నేను ఆరు పర్యాయాలు శాసన సభ్యునిగా ఎన్నికైనాను. ఇప్పుడు చంద్రబాబు నాయుడు గారు డిప్యూటీ లీడర్ పదవి ఇచ్చారు. I am very very happy with this. I came to a front row. That is enough for me.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : ముద్దుకృష్ణమ నాయుడు గారు చెప్పిన దాంట్లో నాకేమీ పెద్దగా అభ్యంతరం లేదు. ఆయన గురించి ఏమీ భేదాభిప్రాయం లేదు. పాపం ఆయన చాలా పెద్ద మనిషి. ఆయన సీనియారిటీకి ఆయన లెవల్‌కి, ఆయన పద్ధతికి, ఆయన చరిత్రకి సరిపోవడం లేదు. కొంచెమైనా సరిపోయేటట్లు చేసుకోండి. నేను చెప్పేది అంతే. ఇట్లా మాట్లాడితే జనం మీరు ఫ్రస్ట్రేట్ అయ్యి మాట్లాడుతున్నారనుకుంటారు. అట్లా అనుకునే దానికి అవకాశం ఎందుకిస్తారు? మీకున్న సీనియారిటీకి, ఇంత గొ ప్పోళ్లకి, పదవులంటే లెక్క చేయని వారికి ఈ పద్ధతి బాగుండదు. మీరు ఇవాళ అన్నింట్లో గొప్పోళ్లే. నేనేమీ కాదనడం లేదు. ఇంత గొప్ప వారు ఈ విధంగా మాట్లాడరు. పార్లమెంటరీ సంప్రదాయం ఏమిటంటే ఎవరైనా మాట్లాడుతున్నప్పుడు వారికి మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలి కదా ! అలా కాకుండా ఈ రన్నింగ్ కామెంటరీ ఏమీ బాగా లేదు. మీకున్న పార్లమెంటరీ సీనియారిటీకి ఇది అస్సలు కుదరదండి. కొంచెం లెవల్ పెంచుకొని కనపడండి బాగా. I am not trying to criticize you.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, అప్పు తేవడం పర్సెంటేజీ వారీగా కాకుండా తెచ్చిన అప్పును దేనికి వాడుతున్నామో, రెవిన్యూ ఖర్చులకు వాడుతున్నామా, లేక స్థిరాస్తుల ఏర్పాటుకు వాడుతున్నామా అనేది చాలా ప్రధానమైన లక్షణం. మన రాష్ట్రం కాదు, మన దేశం కాదు, ఏ దేశమైనా చూడండి. లేదా టాటాలు కానీ బిర్లాలు కానీ దాల్మియాలు కానీ రిలయన్స్ వాళ్లు కానీ పెట్టే కంపెనీలకు వారికి వందల కోట్లు ఉన్నా అప్పులు కూడా తెస్తారు. కానీ తెచ్చిన అప్పుల్ని పెళ్లిళ్లకో, సరదాలకో లేక మరోదానికో ఖర్చు పెట్టరు.

మ.1.00

Expansion of industriesకో లేకపోతే వాళ్ల యాక్టివిటీస్‌ను పెంచుకోవడానికో, పెంచుకుని తద్వారా ఆదాయం పెంచుకోవడానికి ప్రయత్నం చేస్తారు. అలాగే రాష్ట్రప్రభుత్వాలు కూడా అప్పులు తేవడం తప్పు కాదు. నేను ఈరోజు మంత్రిగా వుండి కాదు, ప్రతిపక్షంలో వున్నపుడు కూడా – గౌరవ చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా పరిపాలన చేస్తున్న రోజుల్లో కూడా ఇదే మాట చెప్పాను. అప్పులు తేవడంలో తప్పు లేదు. అయితే తెచ్చిన అప్పులను ఎలా ఖర్చు పెడుతున్నారన్నదే ముఖ్యం . Assets and Liabilities ratio alter అవుతూనే వుంటుంది.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ప్రతి గవర్నమెంటు అప్పులు తెస్తుంటుంది. కంపేరిజన్ 1994 నుంచి చేశారు, సంతోషం . తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి నేను ముఖ్యమంత్రి అయిన తర్వాత చోటుచేసుకున్నది కంపేర్ చేయాలన్నది మీప్రయత్నమని నాకు అర్థమయింది. రెండు ఇష్యూస్ నేను మిమ్ములను ఇప్పుడు అడుగుతున్నాను. 1994 లో ధరలు ఎలా వున్నాయి, ఈరోజు ధరలు ఎలా వున్నాయి, దానికి కూడా మీరే రెస్పాన్సిబుల్. అది కూడా కంపేర్ చేయండి. కందిపప్పు ఆనాడు కిలో రూ. 20 లుంటే ఈరోజు రూ. 105లు ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మొత్తం సబ్జెక్టులోకి వెళితే ఎలా? క్లారిఫికేషన్స్‌లో మిగతా విషయాలన్నీ అడగవచ్చు . దయచేసి కూర్చోండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : సార్, ఇదే హౌస్‌లో ముద్దు కృష్ణమనాయుడు మాట్లాడినపుడు వాళ్లు ఐదు సార్లు లేచారు. సార్, మీరు కూడా గుర్తుపెట్టుకోవాలి. అలాగే రావుల చంద్రశేఖర్ రెడ్డిగారు మాట్లాడుతున్నపుడు మీ మినిస్టర్స్ అందరూ ఇన్వాల్వ్ అయ్యారు. ఇంటర్‌వీన్ కావడం, తర్వాత రికార్డును స్ట్రెయిట్ చేయడం తప్పులేదు, అప్పుడే లైవ్లీగా వుంటుంది. ఫ్రస్ట్రేషన్ గురించి ముఖ్యమంత్రిగారు చెప్పారు, ఎవరికి ఫ్రస్ట్రేషన్ వుందో వారే చూస్తున్నారు. ఏదైనా ఫ్రస్ట్రేషన్ వుంటే అది వారికే వుండాలి, మాకేమీ లేదు. అపోజిషన్‌లో వుండి సమర్థంగా పని చేస్తాం . ప్రజలు మాకిచ్చిన బాధ్యతను నిర్వహిస్తాం . ఇప్పటికీ మాకు బాధగా వుంది, ఎందుకంటే 50శాతం వర్షం తగ్గిపోయింది. కేవలం 47శాతం వరకే పంటలు వేశారు. ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. పరిస్థితి ఈవిధంగా వున్నా, ప్రతిపక్షంగా మేము ఎంత restraint గా వున్నామో చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాం . పశుగ్రాసం లేదు, కరెంటు లేదు, పంటలు ఎండిపోతున్నాయి . అయినా ఇక్కడ హౌస్‌లో కోఆపరేట్ చేయాలనే ఉద్దేశంతో కోఆపరేట్ చేస్తున్నాం . ఈరోజు రేపు అవన్నీ మాట్లాడుకుందాం . మీరు కంపేర్ చేసేటపుడు ఇవన్నీ కూడా గుర్తుపెట్టుకోవాలి. అప్పులు, ఆదాయం కంపేర్ చేశారు, రెయిన్‌ఫాల్ కంపేర్

చేశారు . వరుణ దేవుడు మీదగ్గరే వున్నాడని చెప్పారు. నిన్న కూడా చెప్పారు ఇంకా వరుణ దేవుడు మాపార్టీలోనే వున్నారని. ఇవన్నీ చెప్పారు కాబట్టి అదే సమయంలో ధరలను కూడా కంపేర్ చేయండి. ఈరోజు ధరలు ఎలా వున్నాయి, ఆరోజు ధరలు ఎలా వున్నాయో కంపేర్ చేయండి. ఎందుకు మీరు ధరలను నియంత్రించలేకపోయారు? ఒక పద్ధతి ప్రకారం డబ్బులు బ్రహ్మాండంగా ఖర్చు పెడుతున్నామని మాట్లాడుతున్నారు. మీరు క్రియేట్ చేసిన performing assets ఏమిటి? ఒక ఉదాహరణ చూస్తే – ఫ్లడ్‌ఫ్లో కెనాల్ పైన మన నీళ్లను కాపాడలేకపోతున్నారు. అక్కడ ఇల్లీగల్‌గా ఆనకట్టలు కడుతుంటే గమ్మున వున్నారు. ఇక్కడ మాత్రం కాల్వలు తవ్వుతున్నారు. కాలువలు తవ్వడానికి ఇచ్చిన ప్రాధాన్యత నీళ్లను ప్రొటెక్ట్ చేయడంలో వుంటే కరెక్టుగా వుంటుంది. ప్రయారిటైజేషన్‌లో మీరు ఫెయిల్ అయ్యారు. అది కూడా మీరు చెప్పవలసిన అవసరం వుంది. మీరు ఖర్చు పెట్టే డబ్బుల్లో ప్రయారిటైజేషన్ లేదు. ఇది మేము నిరూపించగలం . అది కూడా మీరు చెబితే మేము సంతోషిస్తాం .

శ్రీ కె. రోశయ్య ః సార్, వారు గౌరవ ప్రతిపక్షనాయకులు . లేచి మాట్లాడుతానంటే నేను వారికి అవకాశం ఇచ్చాను.

(ఈ సందర్భంగా – మీరు కాదు అవకాశం ఇచ్చింది, స్పీకర్ గారు – అని వెనక బెంచీలలో కూర్చున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు అన్నారు. )

శ్రీ కె. రోశయ్య ః సార్, దురదృష్టమేమంటే, రకరకాల ఎలిమెంట్స్ వచ్చాయి. ఇప్పుడు నేను అప్పుల గురించి చెప్పింది ఎందుకంటే – వారి పీరియడ్‌లో అంటే 1994–95 లో అంటే స్ట్రెయిట్‌గా మీరు కాదు, యన్.టి. రామారావుగారు కూడా కొంత కాలం పరిపాలన చేశారు, తర్వాత మీరు వచ్చారు, కాబట్టి మీకు మాత్రమే పరిమితం కాదు. 2004–05 నుంచి ఫైనాన్షియల్ ఇయర్ 2008–09 వరకు రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వంలో రూ. 33717కోట్ల అప్పు తెచ్చాం . దయచేసి నోట్ చేసుకోండి. అదే పీరియడ్‌కు మూలధన వ్యయం అంటే కేపిటల్ ఎక్స్‌పెండిచర్ క్రింద రూ. 49451 కోట్ల ఆస్తులను సృష్టించాం .

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః ఆ ఆస్తుల వల్ల ఏమైనా ఆదాయం వచ్చిందేమో చెప్పండి.

శ్రీ కె. రోశయ్య ః ఆనాడు రాష్ట్ర ప్రభుత్వం 2000 –2004 వరకు అంటే ఐదు సంవత్సరాల కాలంలో రూ. 34865 కోట్ల అప్పు తెచ్చింది. దాంట్లో కేపిటల్ ఎక్స్‌పెండిచర్ కేవలం రూ. 15853 కోట్లు మాత్రమే .

(...ఈ దశలో అధికార పార్టీ సభ్యులు .. షేమ్ షేమ్ అని గట్టిగా నినాదాలు చేశారు. )

డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి ః (మైకు లేదు.) పదికోట్లు ఖర్చు పెట్టి పది లక్షల ఎకరాలకు నీరిచ్చాం సార్.

శ్రీ కె. రోశయ్య : సార్, లోపల వున్నా బయట వున్నా మా కాంగ్రెస్ పార్టీ విధానం ఒకటే. అప్పులు తేవడానికి మేము ఏనాడు వ్యతిరేకం కాదు. తెచ్చిన అప్పులను ఆస్తులు ఏర్పాటు చేసుకోవడం కోసం ఖర్చు పెడితే తప్పు లేదు. ఈ దేశంలో వున్న ఏ ఆర్థిక శాస్త్రవేత్తనైనా అడగండి. రంగరాజన్ గారినైనా, మన్మోహన్ సింగ్‌గారినైనా, అహ్లూవాలియాగారిని గానీ, మీకు ఇష్టం వచ్చిన వారిని అడగండి. లేదు మీకు తెలిసిన ఆర్థిక శాస్త్రవేత్త ఎవరైనా వుంటే అడగండి. అప్పు తెచ్చి కేపిటల్ ఎక్స్‌పెండిచర్ కోసం వెచ్చిస్తే తప్పులేదు. మేము తెచ్చిన అప్పును ఎక్కువగా కేపిటల్ ఎక్స్‌పెండిచర్‌కే చేశాం . పర్సేంటేజ్‌వైజ్‌గా చూస్తే 158 శాతం వరకు ఖర్చు పెట్టిన సందర్భాలున్నాయి.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : మీరు సంపాదించిన ఆస్తుల వివరాలు చెప్పండి.

డాక్టర్ యన్. జనార్ధన్ రెడ్డి : ఆ ఆస్తుల అవినీతి ఎంతో కూడా చెప్పండి. మీ ఆస్తులు పెరిగిపోయాయి .

MR. DEPUTY SPEAKER : Please, don't lose your respect and sanctity. I think you have to maintain some restraint. ఎన్నిసార్లు చెప్పించుకుంటారు? దయచేసి కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య : మా ఆస్తుల వివరాలు స్పీకర్‌గారికి ఇచ్చాం, ఆ వివరాలు వారి దగ్గర వున్నాయి, కావాలంటే మీరు చూసుకోండి. ఎవరెంత దాచిపెట్టారో, ఎంత బహిరంగంగా చూపించారో స్క్రుటినీ చేసుకోండి. అంతేగానీ ఈ శాసనసభలో మీ ఆస్తుల వివరాలు చెప్పండంటే ఎలా? నా ఆస్తులు, మీ ఆస్తులు కాదు.....

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ ఇ. దయాకర్‌రావు మైకు లేకుండా ఏదో మాట్లాడారు.)

శ్రీ కె. రోశయ్య : సార్, ఇంతకు ముందునుంచీ దయాకర్‌రావుగారు హౌస్‌లో లేనట్లుంది. ఇప్పుడు ఆయన ముందుకు వచ్చారు. 1994-95 లో net borrowings రూ. 1940.60 కోట్లుంటే కేపిటల్ ఎక్స్‌పెండిచర్ రూ. 1921.61 కోట్లు. అంటే బారోయింగ్స్‌లో కేపిటల్ ఎక్స్‌పెండిచర్ 99.02 శాతం వుంది. ఆరోజున రెవెన్యూ డెఫిసిట్ రూ. 727.73 కోట్లుంది. ప్రభుత్వంలో ఎవరున్నా కూడా, గవర్నమెంటు అన్నది కంటిన్యుయస్‌గా వుంటుంది కాబట్టి ఆనాడు ఇంట్రెస్ట్ పేమెంట్సు రూ. 1256.38 కోట్లు . 1995-96 లో నెట్ బారోయింగ్స్ రూ. 2159.54 కోట్లు, కేపిటల్ ఎక్స్‌పెండిచర్ రూ. 2422.20 కోట్లు కాగా బారోయింగ్స్‌లో కేపిటల్ ఎక్స్‌పెండిచర్ 112.16 శాతం . రెవెన్యూ డెఫిసిట్ రూ. 738.80 కోట్లు, ఇంట్రెస్ట్ పేమెంట్స్ రూ. 1529.09 కోట్లు . 1996-97 లో నెట్ బారోయింగ్స్ రూ. 2055.52 కోట్లు కాగా, కేపిటల్ ఎక్స్‌పెండిచర్ కేవలం రూ. 131.38 కోట్లు మాత్రమే, నెట్ బారోయింగ్స్‌లో పర్సంటేజీ చూస్తే అది 6.39 శాతం . రెవెన్యూ డెఫిసిట్ రూ. 3199.40 కోట్లు, ఇంట్రెస్ట్ పేమెంట్స్ రూ. 1838.84 కోట్లు . 1998-99 లో నెట్ బారోయింగ్స్ 3935.77 కోట్లు కాగా, సార్ తమరు కూడా ఒకసారి నోట్‌చేసుకోవాలి, కేపిటల్ ఎక్స్‌పెండిచర్ రూ. 1385.24 కోట్లు, పర్సంటేజీవైజ్‌గా చూస్తే అది 35.20 శాతం రెవెన్యూ డెఫిసిట్ రూ. 2684.05 కోట్లు, ఇంట్రెస్ట్ పేమెంట్స్ రూ. 2643.81 కోట్లు . 1999-2000 లో నెట్ బారోయింగ్స్ రూ. 5209.02 కోట్లయితే దీంట్లో కేపిటల్ ఎక్స్‌పెండిచర్ రూ. 1992.22 కోట్లు . నెట్ బారోయింగ్స్‌లో కేపిటల్ ఎక్స్‌పెండిచర్ పర్సంటేజీ

38.25 శాతం, రెవెన్యూ డెఫిసిట్ రూ. 1233.25 కోట్లుంది. మ.1.10

ఇంట్రస్ట్ పేమెంట్స్ రు.3,101.05కోట్లు, 2000-01వ సంవత్సరంలో నెట్ బారోయింగ్స్ రు.6536.92 కోట్లు, క్యాపిటల్ ఎక్స్పెండిచర్ రు.2723.53 కోట్లు, క్యాపిటల్ ఎక్స్పెండిచర్ పర్సెంటేజ్ వైజ్ 41.66 శాతం రెవిన్యూ డెఫిసిట్ రు.3595.12కోట్లు , ఇంట్రస్ట్ పేమెంట్ రు.4354.06 కోట్లు .

2001-02వ సంవత్సరంలో నెట్ బారోయింగ్స్ రు.6841.26 కోట్లు, క్యాపిటల్ ఎక్స్పెండిచర్ రు.3090.06 కోట్లు, క్యాపిటల్ ఎక్స్పెండిచర్ పర్సెంటేజ్ వైజ్ 45.18 శాతం రెవిన్యూ డెఫిసిట్ రు. 2881.28కోట్లు , ఇంట్రస్ట్ పేమెంట్ రు.5158.37 కోట్లు.

2002-03వ సంవత్సరంలో నెట్ బారోయింగ్స్ రు.7590.98 కోట్లు, క్యాపిటల్ ఎక్స్పెండిచర్ రు.3796.07 కోట్లు, క్యాపిటల్ ఎక్స్పెండిచర్ పర్సెంటేజ్ వైజ్ 50.01 శాతం రెవిన్యూ డెఫిసిట్ రు. 3053.97కోట్లు , ఇంట్రస్ట్ పేమెంట్ రు.6130.71 కోట్లు

2003-04వ సంవత్సరంలో నెట్ బారోయింగ్స్ రు.8686.93కోట్లు, క్యాపిటల్ ఎక్స్పెండిచర్ రు.4250.87 కోట్లు, క్యాపిటల్ ఎక్స్పెండిచర్ పర్సెంటేజ్ వైజ్ 48.93 శాతం రెవిన్యూ డెఫిసిట్ రు. 2961.64 కోట్లు, ఇంట్రస్ట్ పేమెంట్ రు.6855.93 కోట్లు

2004-05వ సంవత్సరంలో నెట్ బారోయింగ్స్ రు.7622.93 కోట్లు, క్యాపిటల్ ఎక్స్పెండిచర్ రు.5414.23 కోట్లు, క్యాపిటల్ ఎక్స్పెండిచర్ పర్సెంటేజ్ వైజ్ 71.03 శాతం, రెవిన్యూ డెఫిసిట్ రు. 2557.84కోట్లు , ఇంట్రస్ట్ పేమెంట్ రు.7091.41 కోట్లు.

2004-05 అంటే అంతకుముందు చేపట్టిన ప్రణాళికలను దృష్టిలో పెట్టుకొని వాటికి కంటిన్యూషన్ కాబట్టి ఆ సంవత్సరం చేయలేకపోయాము. 2005-06 వచ్చేసరికి నెట్ బారోయింగ్స్ ఇంతకుముందు చెప్పిన పర్మిటెడ్ లెవెల్ వరకు తీసుకురాకుండానే వ్యవహారం నడిపించగలిగాము.

2005-06వ సంవత్సరంలో నెట్ బారోయింగ్స్ రు.4014.34 కోట్లు, క్యాపిటల్ ఎక్స్పెండిచర్ రు.7661.68 కోట్లు, క్యాపిటల్ ఎక్స్పెండిచర్ పర్సెంటేజ్ వైజ్ 190.86 శాతం, రెవిన్యూ డెఫిసిట్ రు. 64.11కోట్లు ఇంట్రస్ట్ పేమెంట్ రు.7008.10 కోట్లు .

2006-07వ సంవత్సరంలో నెట్ బారోయింగ్స్ రు.5013.88 కోట్లు, క్యాపిటల్ ఎక్స్పెండిచర్ రు.9904 కోట్లు, క్యాపిటల్ ఎక్స్పెండిచర్ పర్సెంటేజ్ వైజ్ 197.53శాతం, రెవిన్యూసర్ప్లస్ రు.2807.07కోట్లు ఇంట్రస్ట్ పేమెంట్ రు.7280.29 కోట్లు.

2007-08వ సంవత్సరంలో నెట్ బారోయింగ్స్ రు.7079.38 కోట్లు, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ రు.12773.94 కోట్లు, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ పర్సెంటేజ్ వైజ్ 180.44 శాతం రెవిన్యూ సర్‌ప్లస్ రు. 158.97 కోట్లు , ఇంట్రస్ట్ పేమెంట్ రు.7588.72 కోట్లు.

2008-09వ సంవత్సరంలో రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో నెట్ బారోయింగ్స్ రు.9986.35 కోట్లు, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ రు.13697.3 కోట్లు, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ పర్సెంటేజ్ వైజ్ 137.16 శాతం రెవిన్యూ సర్‌ప్లస్ రు. 2066.91కోట్లు, ఇంట్రస్ట్ పేమెంట్ రు.8334.97 కోట్లు.

2009-10వ సంవత్సరంలోబడ్జెట్ ఎస్టిమేట్స్ ప్రకారం నెట్ బారోయింగ్స్ రు.16290.57 కోట్లు, ప్రపోజ్డ్ క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ రు.17977.33 కోట్లు, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ పర్సెంటేజ్ వైజ్ 110.35 శాతం రెవిన్యూ సర్‌ప్లస్ రు.2406.53కోట్లు , ఇంట్రస్ట్ పేమెంట్ రు.9103.56 కోట్లు.

సర్, నేను ఇవన్నీ కూడా వివరించడంలో సమయాన్ని వృధా చేయడానికి కాదు, ఆ కాలంలో ట్రెండ్ ఎలా ఉంది, పర్సెంటేజ్ ఎంత పెట్టారు, గ్రాడ్యుయల్‌గా మేము వచ్చిన తరువాత రెవిన్యూ సర్‌ప్లస్ ఎలా సాధించామంటే సర్ ఇది ఆర్థికరంగంలో మేము చేపట్టిన క్రమశిక్షణవిధానం తప్ప ఏమి అద్భుతం సృష్టించలేదు.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః భూములు అమ్మింది చెప్పలేదు.

డా.ఎన్.జనార్థన్ రెడ్డిః అధ్యక్షా, దేశం అంతా వచ్చింది మాకు వచ్చింది..............

(అంతరాయం)

డా.కె. రోశయ్యః బహుశా జనార్థన్ రెడ్డిగారికి అవగాహన ఉండి మాట్లాడుతున్నారో లేదో తెలియదు. దేశం అంతా వచ్చింది మాకూ వచ్చిందంటున్నారు. సంతోషం కాని రాష్ట్రంలో రెవిన్యూ సర్‌ప్లస్ బాగా ఉన్న రోజులలో తమరు ఇక్కడుండి పరిపాలన చేసిన కాలంలో వర్షాభావ పరిస్థితులు, రెవిన్యూ డెఫిసిట్స్ ఉన్నాయి. ప్రక్కనున్న కర్నాటకలో రెవిన్యూసర్‌ప్లస్ ఉండేది. కాని మనం ఇవ్వలేకపోయాము. పోయి తెలుసుకోండి. అక్కడికి పోతే వాళ్లు కూడా ఇబ్బంది పడతారు. ఇక్కడుండి తెలుసుకోండి.

(అంతరాయం)

శ్రీ మోత్కుపల్లి నర్సింహులుః అప్పుడు మేము మేఘమధనం చేయలేదు.

డా.కె.రోశయ్యః నర్సింహులూ అప్పుడు మేఘమధనం సమయంలో నువ్వు మాతోనే ఉన్నావనుకుంటా.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులుః లేదు.

డా.కె.రోశయ్యః లేదా. 1994-95 నుండి ప్రతి సంవత్సరం కూడా బడ్జెట్ కంటే అప్పులు ఎక్కువ ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో బడ్జెట్ మీద అప్పు సగటున 17.25 శాతం అధికంగా ఉండేది. దానిని

మా ప్రభుత్వం వచ్చిన తరువాత 11.65 శాతానికి తగ్గించాము. 2003-04లో అప్పులు బడ్జెట్‌కంటే 35 శాతం ఎక్కువగా ఉన్నాయి. 2009-10లో అప్పులు బడ్జెట్ కంటే 6.38 శాతం మాత్రమే ఎక్కువగా ఉన్నాయి. అధ్యక్షా, ఇయర్‌వైజ్ కంపారిజన్ ఆఫ్ బడ్జెట్ అండ్ డెట్. మరల ఇవి కూడా 15 సంవత్సరాల ఫిగర్సు. ఓపిక ఉంటే చదివి వినిపిస్తాను.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డిః 1952 నుండి చెప్పండి.

డా.కె.రోశయ్యః 1952లో మేము ఇక్కడ లేమనుకుంటా. 1994-95వ సంవత్సరంలో బడ్జెట్ రు.10965 కోట్లు, డెట్ రు.12721 కోట్లు, 1995-96వ సంవత్సరంలో బడ్జెట్ రు.14097 కోట్లు, డెట్ రు.14791 కోట్లు, 1996-97వ సంవత్సరంలో బడ్జెట్ రు.15329 కోట్లు, డెట్ రు.16371 కోట్లు సర్ ఇలా చదువుకుంటూ పోతే ఆ పీరియడ్ అంతా కూడా బడ్జెట్ ఫిగర్ కంటే మంచి డెట్ ఉంది. అది వారి కాలంలో ఉన్న పరిపాలన.

సర్ మేము 2004-05వ సంవత్సరంలో బడ్జెట్ రు.51142 కోట్లు, డెట్ రు.66393 కోట్లు, 2005-06వ సంవత్సరంలో బడ్జెట్ రు.55331 కోట్లు, డెట్ రు.70407 కోట్లు, 2006-07వ సంవత్సరంలో బడ్జెట్ రు.63528 కోట్లు, డెట్ రు.75421 కోట్లు, 2007-08వ సంవత్సరంలో బడ్జెట్ రు.80997 కోట్లు, డెట్ రు.82479 కోట్లు, 2008-09వ సంవత్సరంలో బడ్జెట్ రు.90891 కోట్లు, డెట్ రు.92465 కోట్లు, కనుక ఈ సంవత్సరం కూడా2009-10వ సంవత్సరంలో బడ్జెట్ రు.103485 కోట్లు, డెట్ రు.110092 కోట్లు . అంటే బడ్జెట్ కంటే గతంలో డెట్ ఎక్కువ ఉండేది. దానిని తగ్గించగలిగాము.

గతంతో పోలిస్తే మేము తెచ్చిన అప్పు ఏ సమయమైనా సరే ఆదాయాల కంటే అప్పు తక్కువ. 2003-04వ సంవత్సరంలో 21 శాతం నిధులు అప్పులపై ఆధారపడి ఖర్చు పెట్టారు. 2007-08లో మా ప్రభుత్వం కేవలం 9 శాతం నిధులు మాత్రమే అప్పు ద్వారా ఖర్చు చేశాము. ఎక్కడ 21 శాతం? ఎక్కడ 9 శాతం? మ 1.20

2009-10వ సంవత్సరానికి మేము పెట్టినటువంటి బడ్జెట్‌లో అంచనాల ప్రకారంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం 78,964 కోట్ల రూపాయలు. ఇందులో కేంద్ర పన్నుల వాటా 12,109 కోట్లు, కేంద్రం గ్రాంట్‌లు 13,244 కోట్ల రూపాయలు మొత్తం రాష్ట్ర పన్నుల ఆదాయం 40,664 కోట్ల రూపాయలు.

( భూములు అమ్మింది ఎంత అని డా యన్. జనార్ధన రెడ్డి సభకు అంతరాయం కలుగజేయసాగారు )
ఏమీ అమ్మకం పోలేదని చెప్పాను కదండీ, నువ్వు వినలేదేమో.

MR. DY. SPEAKER : The Statement of Accounts was already placed on the Table of the House. You can peruse them.

శ్రీ కె. రోశయ్య : మొత్తం రాష్ట్ర పన్నుల ఆదాయం 40,664 కోట్ల రూపాయలకు గాను అమ్మకం పన్ను ద్వారా వచ్చింది 27,685 కోట్ల రూపాయలు. అబ్కారీ ఆదాయం 6,265 కోట్ల రూపాయలు, మోటారు

వాహనాల పన్ను 2,315 కోట్లు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్‌లో 3,224 కోట్ల రూపాయలు రాష్ట్ర పన్నేతర ఆదాయం, ట్యాక్స్ కాకుండా నాన్–ట్యాక్స్ .........

( ఎక్సైజ్, సేల్స్ ట్యాక్స్ పాతవి కూడా చదవండి అంటూ డా. యన్. జనార్ధన రెడ్డి సభకు అంతరాయం కలుగజేయసాగారు )

నేను తమ ద్వారా జనార్ధన రెడ్డి గారికి మనవి చేస్తున్నాను. ఈ సమావేశాలు సుమారుగా 25 నుండి 26 రోజులు జరుగుతాయి. మీరు ప్రశ్న రూపంలో అడిగితే మీకు కావలసింది ఇస్తాను. నేను వచ్చేటప్పుడు నాకు కావలసిన సమాచారం తీసుకువస్తాను కానీ జనార్ధన రెడ్డి గారికి ఏం కావాలని ఊహించి సమాచారం తీసుకువస్తానా? చెప్పండి, ఇదెక్కడన్నా?

MR. DY. SPEAKER : I have already told you, the Statement of Accounts was placed on the Table of the House.

శ్రీ కె. రోశయ్య : 1 లక్షా 3 వేల 485.33 లక్షల రూపాయల బడ్జెట్‌లో ప్లాన్ మీద 40 వేల 184 కోట్ల 11 లక్షలు. సార్ ఒక్కటి. కొందరి మేధావుల అభిప్రాయం ఏమంటే ప్రణాళికా వ్యయం పెరగాలని అభిప్రాయం, నేను వారి అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాను. కానీ నాన్–ప్లాన్ క్రింద ఏదైతే వుందో అది అనివార్యమైనటువంటి ఖర్చులు. ఉదాహరణకు ఉద్యోగుల జీతభత్యాలు కానివ్వండి లేకపోతే సంక్షేమ కార్యక్రమాలు కానివ్వండి ఎన్ని ఇబ్బందులు అయినా పడి ప్రజల సంక్షేమం పట్ల చిన్నచూపు వుండకూడదు అనే భావనతో ఈ ప్రభుత్వం వ్యవహరించింది కాబట్టి నాన్–ప్లాన్ ఎక్స్‌పెండీచర్ 63,301 కోట్ల రూపాయలకు పెరిగింది. అంతేకాకుండా ఇతర రంగాలు ఉదాహరణకు ఈ నాన్–ప్లాన్ ఎక్స్‌పెండీచర్ గురించి చెప్పాను. శాలరీస్ 17,924 కోట్ల రూపాయలు, పెన్షన్స్ 6,843 కోట్ల రూపాయలు, సబ్సిడీలు 11,904 కోట్ల రూపాయలు. దీనిలో బియ్యం సబ్సిడీ 3,500 కోట్లు, విద్యుత్ 6,040 కోట్లు, వడ్డీ చెల్లింపులు 9,103 కోట్లు, రుణాల చెల్లింపులు 8,084 కోట్ల రూపాయలు. గ్రామీణాభివృద్ధికి వ్యవసాయం, అనుబంధ రంగాలలో ప్రణాళిక క్రింద 1546 కోట్లు, నాన్ ప్లాన్ క్రింద 1066 కోట్లు మొత్తం 2,612 కోట్ల రూపాయలు. నీటిపారుదల రంగానికి ప్లాన్ క్రింద 17,811 కోట్లు, నాన్ ప్లాన్ క్రింద 4,607 కోట్లు మొత్తం కలిపితే 22,418 కోట్ల రూపాయలు. గ్రామీణాభివృద్ధి, నీటి సరఫరా ప్లాన్ క్రింద 2 వేల కోట్లు, నాన్ ప్లాన్ క్రింద 1929 కోట్లు, మొత్తం కలిపితే 3,929 కోట్ల రూపాయలు. విద్యుత్ సబ్సిడీ నాన్ ప్లాన్ కాబట్టి 6,040 కోట్ల రూపాయలు. అలాగే సంక్షేమ రంగం. మొత్తం కలిపితే సంక్షేమ రంగంలో ప్లాన్ క్రింద 5,718 కోట్లు, నాన్ ప్లాన్ క్రింద 1856 కోట్లు, మొత్తం కలిపితే 7,574 కోట్ల రూపాయలు.

( అంతరాయం )

డా యన్. జనార్ధన రెడ్డి : మేము ఇంతమందిమి అడిగిన దానికి, బడ్జెట్ రిప్లయ్ మీద ఇంత మంది సభ్యులు లేవనెత్తిన దానికి చెప్పరు.

MR. DY. SPEAKER : I have heard your point. We will hear from the Minister.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను ముగించానని వారేదో అనుకుంటున్నారు, అసలు I am in the beginning, ఫస్ట్. కాబట్టి అప్పుడే ముగించి వెళ్లిపోవడంలా. లేదు, లేదు ఇది మొదటి ఛాప్టర్. అసలు ఛాప్టర్‌లు తరువాత వస్తాయి. మానవ వనరుల అభివృద్ధికి ప్రణాళిక క్రింద 4432 కోట్లు, ప్రణాళికేతర వ్యయం 14,040 కోట్లు మొత్తం 18,472 కోట్ల రూపాయలు. వైద్యం కోసం 2,696 కోట్లు, నాన్ ప్లాన్ 8,455 కోట్లు, మొత్తం కలిపితే 11,151 కోట్ల రూపాయలు. వైద్యం, ఆరోగ్యం ప్లాన్ క్రింద 1736 కోట్ల రూపాయలు, నాన్ ప్లాన్ క్రింద 2085 కోట్లు, మొత్తం కలిపితే 3821 కోట్ల రూపాయలు. పౌష్టికాహారం క్రింద నాన్ ప్లాన్ ఎక్స్‌పెండీచర్ 3500 కోట్ల రూపాయలు. పారిశ్రామిక, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్లాన్ క్రింద 3,158 కోట్లు, నాన్ ప్లాన్ క్రింద 1336 కోట్ల రూపాయలు, మొత్తం కలిపితే 4,444 కోట్ల రూపాయలు. ఇవి మాత్రమే కాకుండా, కేటాయింపులు మాత్రమే కాకుండా.....

( అంతరాయం )

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : వినండి, వినండి. యస్, మినిష్టరు గారూ.

శ్రీ కె. రోశయ్య : సార్, కావాలంటే ఒకటిన్నరకు నాకు ఏమీ అభ్యంతరము లేదు. నేను మాట్లాడవలసింది ఇంకా 7 ఛాప్టర్‌లు వున్నాయి. నాకు టైం కావాలి, ఈరోజు కాదంటే రేపటికి వాయిదా వేయండి, రేపు మాట్లాడతాను.

( అంతరాయం )

శ్రీయన్. చంద్రబాబు నాయుడు : సార్, వాయిదా వేయవద్దు, ఇంకా చాలా వున్నాయి. ఎంత టైం తీసుకొని అయినా కంప్లీట్ చెయ్యండి.

MR. DY. SPEAKER : It is not the quality but the quantity that should matter.

డా వై.యస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, రోశయ్య గారికి మాట్లాడేది ఇంకా చాలా వుంది కాబట్టి 1.30కి మీరు వాయిదా వేయండి, మళ్లీ రేపు కంటిన్యూ చేద్దాము.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : మేము పూర్తిగా మీకు సహకరిస్తున్నాము. ఈ రోజు స్పీకరు గారికి కూడా చాలా వరకు మేము 344 ఇవ్వడం లేదు, కాల్ అటెన్షన్స్ లేవు, రాలేదు. రాష్ట్రంలో చాలా సమస్యలు వున్నాయి, షార్ట్ డిస్కషన్స్ లేవు, ఏ డిస్కషన్స్ లేవు. పైర్లు ఎండిపోతున్నాయి, నారుమళ్లు ఎండిపోతున్నాయి, కరెంటు లేకుండా అవస్థపడుతున్నారు. కరువులో ఆల్టర్‌నేటివ్ ప్లానింగ్ లేదు, ధరలను నియంత్రణ చేయలేకపోతున్నారు, చాలా సమస్యలు వున్నాయి. మేము ఎంత టైం అయినా కూర్చుంటాము. దయచేసి మీరు ఈరోజు కంప్లీట్ చెయ్యండి. రెండవదేమంటే .....

( అంతరాయం )

మొత్తం టైం కూడా మీరు చెప్పారు, కాంగ్రెస్ పార్టీకి ఎంత టైం, టిడిపికి ఎంత టైం, మిగిలిన పార్టీలకు అందరికీ టైం కూడా చెప్పారు. ఆ టైం కూడా రెస్ట్రిక్ట్ చేయవలసిన అవసరం వుంది, లేకపోతే మళ్లీ మీరు మాకు టైం ఇవ్వవలసి వస్తుంది. నెంబరును బట్టి మనం ఇక్కడ పార్లమెంటరీ సాంప్రదాయాల ప్రకారం డిబేట్ చేస్తున్నాము.

( అంతరాయం )

డా వై.యస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, గవర్నమెంటుకు రిప్లయ్ చెప్పడానికి తగు విధమైన సమయం కావాలి. That has been the established practice here in this House. అవునండీ. సో, గవర్నమెంటుకు కావలసినంత సమయం తీసుకోవలసి వస్తుంది. కాబట్టి ఈవేళ మాకు పూర్తికాదు, రేపు మళ్లీ తీసుకుంటాము. నిన్నా అశోక్ గజపతిరాజు గారు either number of hours or number of days పెంచవలసిన అవసరం వుందని అడిగినప్పుడు readily I said we will extend the number of days.

( అంతరాయం )

శ్రీ ఇ. దయాకరరావు : వారు రిప్లయ్ చెబితే ఫరవాలేదు, ఎదురుదాడి చేస్తే ఎలా? తప్పుడు లెక్కలు చెబుతూ మాట్లాడుతున్నారు.

శ్రీ కె. రోశయ్య : దయాకర రావు గారి మీద నేను ఎదురుదాడి చేసే శక్తి కలిగినవాడినా? పొరపాటున కూడా లేదు. ఒకవేళ ఎదురుదాడి చేసినా పక్కకు వెళ్లే స్వభావం నాది, ఎదురుదాడి చెయ్యను. ఇప్పుడు చంద్రశేఖర రావు గారు మధ్యలో ఒక మాట అడిగారు. వారు నాలుగు కేసులు రెయిజ్ చేశారు. ప్రతి కేసు చెప్పి వారికి వివరించవలసిన అవసరం వుంది. ఆ కేసు ఏమిటి, ఎట్లా జరిగింది అనేది వారు చెప్పినటువంటి మాటకు ...

( అంతరాయం )

డా. యన్. జనార్ధన రెడ్డి : వ్రాతపూర్వకంగా పంపించండి.

శ్రీ కె. రోశయ్య : వారు వ్రాత పూర్వకంగా అడగలేదు, ఓరల్‌గా అడిగారు, ఓరల్‌గా చెబుతాను, కావాలంటే వెరిఫై చేసుకోమనండి.

మ. 1.30

MR. DEPUTY SPEAKER: On these four issues. CMRF and Arogya Sri మినిస్టర్ గారు.

శ్రీ కె. రోశయ్య: సార్, పర్‌క్యాపిటా ఇన్‌కమ్ గురించి మనం చాలా తక్కువగా ఉన్నామని గౌరవసభ్యులు ఎవరో మెన్షన్ చేశారు. మనం ఆరవ ర్యాంకులో ఉన్నాము. మనం ఇంకా ఇంప్రూవ్ కావలసిన అవసరం ఉంది. The whole effort is to improve the state further. పర్‌క్యాపిటా ఇన్‌కంని పెంచడం కోసం ప్రయత్నం చేస్తున్నాము. పర్‌క్యాపిటా ఇన్‌కమ్‌కి సంబంధించి అస్సాం పదవ స్థానం, బీహార్ 13వ స్థానం, మధ్యప్రదేశ్‌లో 11వ స్థానాలలో ఉన్నాయి. వాళ్లతో కంపేరిజన్ చేయడం లేదు. నేను డాటా ఊరికే చదివి వినిపిస్తున్నాను. పక్కన స్టేట్స్‌తో కంపేర్ చేసుకొని వారి కంటే కూడా ఇంప్రూవ్ చేసుకునే ప్రయత్నం చేద్దామని చెబుతున్నాను.

MR. DEPUTY SPEAKER: One minute Minister garu. We will just move the demands.

2009-2010 సంవత్సరానికి గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై – (ఒకటవరోజు ఓటింగు)

అభ్యర్థన నెం. XVIII (18) – గృహనిర్మాణం

అభ్యర్థన నెం. XXI (21) – సాంఘిక సంక్షేమం

అభ్యర్థన నెం. XXII (22) – గిరిజన సంక్షేమం

అభ్యర్థన నెం. XXIII (23) – వెనుకబడిన తరగతుల సంక్షేమం

అభ్యర్థన నెం. XXIV (24) – అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం

అభ్యర్థన నెం. XXV (25) – మహిళ, శిశు మరియు వికలాంగుల సంక్షేమం

Now the Minister for Housing will move the Demand.

SRI C.SILPA MOHAN REDDY (MINISTER FOR HOUSING): Sir, with your permission I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 1801,35,94,000/- under Demand No. XVIII (18) - Housing.

SRI P.SUBASH CHANDRA BOSE (MINISTER FOR SOCIAL WELFARE) : Sir, with your permission I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 1580,65,87,000/- under Demand No. XXI (21) - Social Welfare".

SRI P.BALRAJU (MINISTER FOR TRIBAL WELFARE): Sir, with your permission I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 770,99,98,000/- under Demand No. XXII (22) - Tribal WElfare.

SRI MUKHESH GOUD (MINISTER FOR B.C. WELFARE): Sir, with your permission I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 1305,56,31,000/- under Demand No. XXIII (23)- Backward Classes Welfare".

SRI N.RAGHUVEERA REDDY (MINISTER FOR AGRICULTURE) (Deputising Minister for Minority Welfare, Primary Education, SSA and Libraries): Sir, with your permission I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 226,75,35,000/- under Demand No. XXIV (24) - Minority Welfare".

SMT. KONDA SUREKHA (MINISTER FOR WOMEN DEVELOPMENT) : Sir, with your permission I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 1648,24,50,000/- under Demand No. XXV (25) - Women, Child and Disabled Welfare".

Mr. DEPUTY SPEAKER: Demands moved. Cut motions No.1 to 93 moved. Now Budget Reply

## 2009-2010 సంవత్సరానికి ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) చర్చ పై ఆర్థిక శాఖా మంత్రిగారి జవాబు (కొనసాగింపు)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, పర్‌క్యాపిటా ఇన్‌కమ్‌కి సంబంధించి 1999-2000 నుండి 2003-2004 సంవత్సరం వరకూ రాష్ట్రంలో 18,512 కోట్ల రూపాయలు ఉంది. 2004-2005 నుండి 2008-2009 వరకూ ~~ఈ~~ అయిదు సంవత్సరాలలో the per capita income has gone up to 31,297 crores of rupees. గ్రోత్ పర్సెంటేజ్ లెక్క వేస్తే ఇదివరకూ 8.72 percent ఉంటే ~~ఈ~~ అయిదేళ్లలో అది 12.59 శాతంకు చేరింది.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

పర్‌క్యాపిటా ఇన్‌కం పెరగడానికి ధరలు పెరగడానికి సంబంధం లేదు. ఇన్‌కం అండీ ఇది. ఎక్స్‌పెండీచర్ కాదు.

(తెలుగుదేశం పార్టీకి చెందిన డా.ఎన్.జనార్ధన రెడ్డిచే అంతరాయం)

అధ్యక్షా, పాపం జనార్ధన్‌రెడ్డి గారికి పర్‌క్యాపిటా ఇన్‌కమ్‌కి ఎక్స్‌పెండీచర్‌కి తేడా అర్థం కావడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో ఫుడ్‌గ్రెయిన్స్ ప్రొడక్షన్‌ని తీసుకుందాము. గతంలో, ప్రభుత్వం రైతులకు కావలసిన ఉపయుక్తమైన కార్యక్రమాలను చేసింది, చేయాలనే ఆలోచన చేసింది. వారికి ఆలోచన రాలేదని మేము అనము. కాని, రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత వ్యవసాయ రంగానికి తోడ్పాటు, ప్రోత్సాహాన్ని ఇచ్చారు. బహుముఖమైన తోడ్పాటునిచ్చారు. ఇది నేను చెబుతున్నది కాదు. దేశ స్థాయిలో ముఖ్యమంత్రులు సమావేశమైనప్పుడు అదే విధంగా ప్రపంచంలో వ్యవసాయ రంగంలో ప్రాముఖ్యత కలిగిన కొన్ని దేశాలు కలిసినప్పుడు చెప్పారు. రాజశేఖర రెడ్డి గారూ, మీరు రండి, ప్రసంగించాలని అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి గారు రైతాంగానికి బాగా తోడ్పాటు ఇస్తున్నారని అన్నారు. దేశంలోనే కాకుండా ఇతర దేశాలలో కూడా రాజశేఖరరెడ్డి గారికి పేరు వచ్చింది.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

నాది కోపం వచ్చే వయస్సు కాదు.

అధ్యక్షా, కోపం కాదు, నాకు చాలా బాధగా ఉంది. ఎంతసేపూ వీళ్లకు డబ్బులే. ఇఖ రెండో పనే లేదు. ఒక ప్రధానమైన సమస్య మీద రిప్లై ఇస్తుంటే వినకపోతే కూర్చోమనండి. చెవిలో దూది పెట్టుకోమనండి. ఎవరు వద్దన్నారు? బాగా ప్రోత్సాహం ఇస్తున్నామంటే ....డబ్బు అంటున్నారు.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ పి.కేశవ్ చే అంతరాయం)

కేశవ్ గారూ, వినలేని వారిని చెవిలో దూది పెట్టుకోమన్నాను. మిమ్మల్ని కాదు. నేను చెప్పేది కఠోరంగా ఉంటే, అది వినలేని వారిని పెట్టుకోమన్నాము. నువ్వు చాలా ప్లెజెంట్‌గా ఉంటావు. నిన్ను అట్లా అనలేదు. ఎవరైతే వినలేరో, ఎవరికైతే బాధగా ఉంటుందో వారిని పెట్టుకోమన్నాను లేదంటే బయటకి వెళ్లి కూర్చోండి. అంతేకాని ప్రతిదానికి అసందర్భంగా తుయ్, తుయ్ అని ఈ రకమైన సన్నాయిని వాయించడం సబబు కాదు. ఎప్పుడు చూసినా తుయ్, తుయ్ తప్ప వీళ్లకు రెండవది లేదు అధ్యక్షా.

(అంతరాయం)

అధ్యక్షా, ప్రొడక్షన్ అఫ్ ఫుడ్ గ్రెయిన్స్‌కి సంబంధిం1994-95 సంవత్సరం నుండి 2003-04 సంవత్సరం వరకూ తీసుకుంటే 131.77 tonnes ఉంది. ఈ అయిదేళ్లలో 137.82 టన్నులుంది. పెరుగుదల ఎలా ఉంది అని చెప్పడానికి నేను ప్రయత్నం చేసాను. యాక్చువల్‌గా మొత్తం చూస్తే, యావరేజ్‌గా వర్కవుట్ చేస్తే ఈ అయిదేళ్లలో 173.59 టన్నులుంది. అలాగే ఈల్డ్ అఫ్ ప్రొడక్షన్ అఫ్ ఫుడ్‌గ్రెయిన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ .. తీసుకుంటే, ఎకరానికి సంబంధించి ఈల్డ్ ఈ అయిదేళ్లలో గణనీయంగా పెరిగింది. 2000 సంవత్సరం నుండి 2004 సంవత్సరం వరకూ ఈ అయిదేళ్ల కాలంలో హెక్టార్‌కు 1963.23 కేజీల ఈల్డ్ అధ్యక్షా. ఇప్పుడు హెక్టార్‌కి 2432.44 కేజీల ఈల్డ్ ఉత్పత్తి అవుతుంది. వ్యవసాయరంగానికి ఇస్తున్న ప్రోత్సాహాల వల్ల, వారు కష్టపడడం వల్ల ఇరవై శాతం వరకూ ఫుడ్‌ప్రొడక్షన్‌లో గ్రోత్‌ని సాధించగలిగాము. హౌసింగ్‌కి సంబంధించి కూడా మిత్రులు రకరకాలుగా చెప్పారు. పక్కా హౌసింగ్ ప్రోగ్రామ్‌ని ఎన్.టి.రామారావు గారు మొదలుపెట్టారని చెప్పారు. ఎన్.టి.రామారావు గారు కాదు, స్వర్గీయ బ్రహ్మానంద రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉండగా ఎల్.ఐ.సి దగ్గర నుండి 12 కోట్ల రూపాయలను రుణంగా తీసుకొచ్చి పక్కా హౌసింగ్ ప్రోగ్రామ్ మొదలుపెట్టారు. రామారావు గారు రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారు. మేము కాదనడం లేదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

నర్సింహులూ, నీకు తెలియదు. నువ్వు తెలుసుకోవలసింది చాలా ఉంది. కావాలంటే రికార్డ్స్ చూసుకో. 1981-82 వ సంవత్సరం అంటే ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి ముందే పక్కా హౌసెస్ ఎన్ని కట్టారు అన్న దానికి జీవోలతో సహా కొద్దిసేపట్లో మీ ముందు ఉంచుతాను. మీకు స్క్రూటినీ కోసం ఇస్తాను. రామారావు గారికి ఏదైనా మంచి పేరు వస్తే దానికి నేను అడ్డుకోవలసిన పని లేదు.

మ.1.40

మంచి పేరు ఉండాల్సిందే. కానీ, ఆ మంచి పేరు పెంచడంగానీ, ఇంకొక రకంగా చేయడం గానీ మీరు చేస్తున్నారు కానీ మేం కాదు. గృహనిర్మాణం కింద వారి ప్రభుత్వ హయాంలో 1994-95లో 2,64,000, 1995-96లో 3,35,000, 1996-97లో 3,54,000, 1997-98లో 3,64,000, 1998-99లో 3,75,000, 1999-2000లో కొంచెం తగ్గి 2,61,000 మాత్రమే. 2000-01లో 1,43,000, 2001-02లో 2,12,000, 2002-03లో 3,31,000, 2003-04లో 3,75,000 మొత్తం కలిపి 30,14,000 ఇండ్లు మాత్రమే

నిర్మించారు. ఈ సంఖ్య పదేళ్లకు సంబంధించిన చరిత్ర. మా పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరాలలో చూస్తే 2004-05 లో 5,28,000, 2005-06లో 6,83,000, 2006-07లో 5,74,000, 2007-08లో 8,81,000, 2008-09లో 13,67,000. మొత్తం కలిపితే 40,33,000 గృహాలు నిర్మించాం . వారు అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో 30,14,000 గృహాలు నిర్మిస్తే, మేం అధికారంలోకి వచ్చిన అయిదు సంవత్సరాల కాలంలో 40,33,000 గృహాలు నిర్మాణం చేపట్టాం .

(అంతరాయం)

MR.DEPUTY SPEAKER : Rosaiah garu, We will continue tomorrow.

The House is adjourned to meet again at 8-30AM tomorrow.

(The House then adjourned at 1-43PM to meet again on Thursday at 8-30AM., i.e.,on 06th August, 2009)

* * *